మానవసేవా సమితి
మహేంద్ర హీల్స్
ప్రెసిడెంట్ జి.అవతార్ సింగ్ సెల్ : 9848538389
జనరల్ సెక్రటరీ డా.బీ.బీ. రెడ్డి ఎండీ.జనరల్ ఉస్మానియా సెల్ : 9989927278
ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.కుటుంబ రావు సెల్ : 9440944565

సమాజ హితం - మా అభిమతం
www.arunaprabha.com
# అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
RNI NO. TEL/2023/89778

అరుణ ప్రభ
రిపోర్టర్లు కావలెను...
25 సంవత్సరాల అనుభవంతో పత్రికారంగంలో రాణిస్తున్న యాజమాన్యం సారథ్యంలో 'అరుణ ప్రభ' తెలుగు దినపత్రికను తెలుగు రెండు రాష్ట్రాల్లో వెలువడుతుందని చెప్పుటకు సంతోషిస్తున్నాము. నిజాయితీ, నిర్భయంగా, అక్రమాలు వెలికి తీస్తూ అనునిత్యం ప్రజల పక్షాన అలుపెరుగని పోరాటం చేసే 'అరుణ ప్రభ' దినపత్రికలో పని చేయుటకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లాల, నియోజకవర్గాల, మండలాల, డివిజన్ల వారిగా రిపోర్టర్లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, సర్కులేషన్ ఇన్‌చార్జిలు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన, తెలుగు భాషపై ప్రావీణ్యం, జిల్లాలో ఇన్‌చార్జిగా అనుభవం, ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
9700127889, 7673917559

రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 02 సంచిక : 307 , పేజీలు : 12, వెల రూ. 5/ సోమవారం - 13 - జనవరి - 2025
PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD
CHITTOR, VISHAKAPATANAM, SRIKAKULAM, ELLURU, ONGOL, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHM, GUNTUR, KURNOOL, KADAPA

## వారానికి 90 గంటల పని వివాదంపై ఆనంద్ మహీంద్ర ఏమన్నారంటే..



ఎన్ని గంటలు పని చేశామని కాదు ఎంత సమర్థవంతంగా చేశామనేదే ముఖ్యమని వ్యాఖ్య

నా భార్య ఓ అద్భుతం.. ఆమెను చూస్తూ ఉండిపోవడం నాకెంతో ఇష్టమన్న మహీంద్రా గ్రూప్ చైర్మన్

## ట్రంప్ ప్రమాణానికి ఆయనను పంపించనున్న మోదీ



న్యూఢిల్లీ: ఇంకొద్ది రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు డొనాల్డ్ ట్రంప్. గత ఏడాది నవంబర్ 5వ తేదీన జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ రికార్డు స్థాయి మెజారిటీతో ఘన విజయం సాధించారు. తన ప్రత్యర్థి, డెమొక్రటిక్ అభ్యర్థి కమలా హ్యారిస్‌ను చిత్తు చేశారు. ఈ నెల 20వ తేదీన అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

## కొత్త కెప్టెన్‌ను అన్వేషించుకోండి... బీసీసీఐ పెద్దలకు తేల్చిచెప్పేసిన రోహిత్ శర్మ!



కొన్ని నెలలపాటు కెప్టెన్‌గా కొనసాగుతానంటూ స్పష్టత ఇచ్చిన హిట్‌మ్యాన్

తన వారసుడిగా స్టార్ పేసర్ బుమ్రా పేరుని సూచించిన రోహిత్ శర్మ

## హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్లు... తొలి ప్రాధాన్యం ఎవరికో చెప్పిన మంత్రి పొన్నం



ప్రతి నిరుపేదకూ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి

స్థలం ఉన్నవారిని తొలుత ఎంపిక చేస్తామని వివరణ

కొత్త రేషన్ కార్డుల జారీకి క్షేత్ర స్థాయిలో పరిశీలన

# పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

- అవసరం ఉన్న చోట విపక్ష నేతల అనుభవాన్ని ఉపయోగించుకుంటాం
- మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం
- హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- తాను ఎవరి సలహాలైనా స్వీకరిస్తానన్న సీఎం
- తనకు ఎలాంటి భేషజాలు లేవని స్పష్టీకరణ



హైదరాబాద్: అధికారం ఉన్నా లేకున్నా చాలా మంది సిద్ధాంతం కోసం పని చేశారని.. అలాంటి రాజకీయాలు తెలంగాణలో మళ్లీ రావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విధానపరమైన లోపాలు ఉంటే ప్రతిపక్షం ఎత్తిచూపాలన్నారు. మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు రచించిన 'ఉనిక' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యాసాగర్‌రావు తెలంగాణ

## ఒకే వేదికపై సీఎం సహా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు!




**హైదరాబాద్, :** రేవంత్ పిలుపు తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకుంది. ఎప్పుడూ రాజకీయంగా విమర్శలు చేసుకునే అధికార, ప్రతిపక్ష నేతలు ఎలాంటి తారతమ్యం లేకుండా ఒకే వేదికపైకి వచ్చారు. అంతేగాక, ఒకరిపై ఒకరు సానుకూలమైన వ్యాఖ్యలు చేసుకుంటూ జరిగిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. అదే బీజేపీ సీనియర్ నేత, మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు రచించిన 'ఉనిక చెన్నమనేని స్వీయ చరిత్ర' అనే పుస్తకావిష్కరణకార్యక్రమం. హైదరాబాద్ నగరంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు గవర్నర్లు బండారు దత్తాత్రేయ, హరిబాబు, కేంద్రమంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపీ లక్ష్మణ్, రచయిత అందెశ్రీ, బీఆర్ఎస్ నేత బోయిన్ పల్లివినోద్ తోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు. సీహెచ్ విద్యాసాగర్ ఆత్మకథ 'ఉనిక' పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. "వారికి రైతు భరోసా ఇవ్వొద్దు: కలెక్టర్లకు తేల్చి చెప్పిన సీఎం రేవంత్ " ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిమాట్లాడుతూ.. మిగతా 2లో..

## ఛార్జీల మోత మోగిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్!



- సంక్రాంతి రద్దీతో టికెట్ ధరలు విపరీతంగా పెంచేసిన ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు
- టికెట్ ధర కంటే మూడు నాలుగింతలకుపైగా వసూలు
- సొంతూళ్లకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**హైదరాబాద్, :** తెలుగు ప్రజల అత్యంత పెద్ద పండుగ సంక్రాంతి. పండుగపూట సొంతూరికి వెళ్లి కుటుంబ సభ్యులు, బంధువులతో నాలుగు

## తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్ .. రైతు భరోసా మార్గదర్శకాలు విడుదల




- జనవరి 26 నుంచి రైతు భరోసా పథకం అమలు
- పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.12 వేలు
- డీబీటీ పద్ధతిలో రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయనున్న ప్రభుత్వం

హైదరాబాద్: సంక్రాంతి పండుగ వేళ తెలంగాణ సర్కార్ రైతులకు తీపి కబురు అందించింది. రైతు భరోసాకు సంబంధించి కీలక అప్డేట్ ఇచ్చింది. ఈ నెల 26 నుంచి రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలు పెంచినట్లు తెలిపింది. ఈ మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. భూభారతిలోనమోదై వ్యవసాయ యోగ్యమైన భూములకే ఈ సాయం మిగతా 2లో..

# సంక్రాంతి ముందే సలసల

- నువ్వులు, శనగపప్పు, బియ్యం పిండి, నూనెల ధరలన్నీ పిరం
- బేగంబజార్ మార్కెట్ మొదలు మాల్స్ వరకు మండుతున్న రేట్లు
- బియ్యం, కందిపప్పు ధరలు మాత్రం తగ్గుదల



## భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు



హైదరాబాద్: సంకాంత్రి పండుగ సామాన్యుడికి భారమైంది. పట్టణం నుంచి పల్లె వరకు ప్రజలంతా నిత్యావసర ధరలను చూసి భయపడిపోతున్నారు. పల్లెల్లోని రైతులకు పిండివంటలకు అవసరమైన బియ్యం సొంత పొలాల నుంచే వచ్చినా.. సకినాలు, గారెలకు కావాల్సిన నువ్వులు, వాము(వంద గ్రాములకు రూ. 40), శనగలు, వేరుశనగ వంటి పప్పు, నూనె ధాన్యాల ధరలు భారీగా ఉన్నాయి. పండుగకు తప్పదనే ధోరణితో ఉన్న దాంట్లోనే పొదుపు పాటిస్తూ నిత్యావసరాలను కొనుగోలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని బేగంబజార్ వంటి ప్రధాన మార్కెట్లలో కొనుగోళ్లు తగ్గాయి. పెరిగిన ధరలతోపాటు నగరవాసులు ఊళ్లకు వెళ్లడం కూడా అందుకు కారణంగా చెబుతున్నారు.

## పందెం కోడి లక్ష... బరిలోకి దిగితే దూకుడే !



**అమరావతి,:** ఇలా కోడి పందేలలో ప్రతీ సందర్భమూ సాహసమే. ప్రతీ పోరాటమూ మృత్యువుతో సావాసమే అని పందెం కోళ్ళను పెంచేవారు చెబుతారు. పందెం కోళ్ళు అంటే అవి గోదావరి జిల్లాలలోనే చూడాలి. వాటిని ఒక యుద్ధ సైనికుడిని పెంచినట్లుగా పెంచుతారు. శిక్షణ కూడా అదే స్థాయిలో ఇస్తారు. పందేనికి సిద్ధం అయ్యేందుకు ఏడాదు పాటు పెట్టే గ్రాసమే లక్షలలో ఉంటుంది. ఇక దానిని కొనుగోలు చేయాలీ అంటే లక్షలు చెల్లించుకోవాల్సిందే. అలా బరిలోకి దిగిన పందెం కోడి చేసే దూకుడు మామూలుగా ఉండదు. కత్తులతో కాదు కంటి చూపుతోనే చంపేసే రేంజిలో పోరాడుతుంది. అవతల ప్రత్యర్థిని చంపడమో తాను చావడమో చేస్తుంది. అంటే విజయమో వీరస్వర్గమో అన్న మాట.






# వారానికి 90 గంటల పని వివాదంపై ఆనంద్ మహీంద్ర ఏమన్నారంటే..

**న్యూఢిల్లీ,:** వారానికి 90 గంటలు పనిచేయాలంటూ ఎల్ అండ్ టి కంపెనీ చీఫ్ ఎస్ఎన్ సుబ్రహ్మణియన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. ఇంట్లో భార్య ముఖం చూస్తూ ఎంతసేపు కూర్చుండిపోతారని ఆయన ప్రశ్నించారు. ఆదివారాలూ ఆఫీసుకు వచ్చి పనిచేయాలని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో దుమారం రేగింది. పలువురు సెలబ్రిటీలు స్పందిస్తూ ట్వీట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్ర తాజాగా ఈ వివాదంపై స్పందిస్తూ.. తన భార్య ఓ అద్భుతమైన వ్యక్తి అని ఆమెను చూస్తూ ఉండిపోవడం తనకెంతో ఇష్టమని చెప్పారు. వారానికి ఎన్ని గంటలు పనిచేస్తున్నామనేది ముఖ్యం కాదని, ఆ పనిని ఎంత సమర్థవంతంగా పూర్తిచేశామనేదే ముఖ్యమని చెప్పారు. క్వాంటిటీ కాదు క్వాలిటీ కావాలని వివరించారు. ఓ పెద్ద కంపెనీకి చైర్మన్ గా నిత్యం బిజీబిజీగా ఉండే తాను ఇలా సోషల్ మీడియాలో చురుగ్గా ఉండడంపై నెటిజన్లు సందేహాలు వ్యక్తం చేస్తుంటారని అన్నారు. తాను సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేస్తున్నానని మరికొందరు కామెంట్లు పెడుతుంటారని చెప్పారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండడం వెనక తన ఉద్దేశం, తన లక్ష్యం వేరని ఆనంద్ మహీంద్ర చెప్పారు. కొత్త స్నేహితులను సంపాదించుకోవడానికి తాను ఇక్కడ (సోషల్ మీడియాలో) లేనని, తన వరకూ సోషల్ మీడియా ఓ గొప్ప బిజినెస్ టూల్ అని వివరించారు. ఒకే వేదికపై కోటి మందికి పైగా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ పొందే అవకాశం తనకు ట్విట్టర్ ద్వారా కలుగుతోందని చెప్పారు. ఆనంద్ మహీంద్రాకు ట్విట్టర్ లో 11 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు.

# ట్రంప్ ప్రమాణానికి ఆయనను పంపించనున్న మోదీ

మొదటి పేజి తరువాయి

తన ప్రత్యర్థి, డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హ్యారిస్‌ను చిత్తు చేశారు. ఈ నెల 20వ తేదీన అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షుడిగా జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. రాజధాని వాషింగ్టన్ డీసీలో ఆ దేశ కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆరంభమౌతుంది. ఈ కార్యక్రమానికి హాజరు కావాలంటూ వివిధ దేశాల అధ్యక్షులు, ప్రధానమంత్రులకు డొనాల్డ్ ట్రంప్-జేడీ వాన్స్ ఇనాగ్యురల్ కమిటీ ఆహ్వాన పత్రికలను పంపించింది. భారత్ సహా జీ20, బ్రిక్స్ ప్లస్.. వంటి అత్యున్నత గ్రూప్‌లల్లో సభ్య దేశాలకూ ఈ ఆహ్వాన పత్రికలు ఇప్పటికే అందాయి. ఈ నేపథ్యంలో భారత్ తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలొచ్చిన విషయం తెలిసిందే. డొనాల్డ్ ట్రంప్‌తో మోదీకి సత్సంబంధాలు ఉన్న విషయం తెలిసిందే. గతంలో డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో టెక్సాస్‌లో హౌడీ మోదీ కార్యక్రమంలో పాల్గొన్నారాయన. అదే థీమ్‌తో 2020 ఫిబ్రవరిలో గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లోనూ నమస్తే ట్రంప్ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. ఈ రెండు భారీ సమావేశాలు కూడా మోదీ- ట్రంప్ మధ్య ఉన్న సత్సంబంధాలకు అద్దం పట్టాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవానికి మోదీ హాజరవుతారని అంచనావేశారు. వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉంది. ఈ కార్యక్రమానికి మోదీ వెళ్లట్లేదు. విదేశాంగ శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ భారత్ తరఫున ఇందులో పాల్గొననున్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటనను విదేశాంగ మంత్రిత్వ శాఖ కొద్దిసేపటి కిందటే విడుదల చేసింది. జైశంకర్ షెడ్యూల్ ఇంకా ఖరారు చేయాల్సి ఉందని తెలిపింది.

# హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్లు... తొలి ప్రాధాన్యం ఎవరికో చెప్పిన మంత్రి పొన్నం

**హైదరాబాద్, :** హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో స్థలం ఉన్నవారికే తొలి ప్రాధాన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికీ ఇల్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను వేగంగా పూర్తిచేసి అర్హులకు అందజేస్తామని చెప్పారు. ఈమేరకు ఆదివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, లోకల్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇందులో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై చర్చించినట్లు సమాచారం. సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 16 నుంచి 20 వరకు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన జరుగుతుందని చెప్పారు. ఈ నెల 21 నుంచి అర్హులైన వారి వివరాలను డేటా ఎంట్రీ చేసి, 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని వివరించారు. జిల్లాల నుంచి హైదరాబాద్ కు వలస వచ్చిన వారికి కూడా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# తెలంగాణ రైతులకు గుడ్ న్యూస్ .. రైతు భరోసా మార్గదర్శకాలు విడుదల

మొదటి పేజి తరువాయి

భూభారతిలో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకే ఈ సాయం దక్కనుంది. వ్యవసాయ యోగ్యం కాని భూములను రైతు భరోసా నుంచి తొలగించాలని స్పష్టం చేశారు. అటవీ హక్కుల చట్టం ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులు కూడా రైతు భరోసాకు అర్హులని ప్రభుత్వం తెలిపింది. డీబీటీ పద్ధతిలో రైతు భరోసా సాయాన్ని రైతుల ఖాతాలో జమ చేయనున్నారు. రైతు భరోసా పథకాన్ని వ్యవసాయ శాఖ సంచాలకులు అమలు చేస్తారని, ఐటీ భాగస్వామిగా నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ వ్యవహరిస్తుందని ఉత్తర్వులో ప్రభుత్వం పేర్కొంది. జిల్లాల్లో రైతు భరోసా పథకం అమలు, ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లు బాధ్యులుగా ఉంటారని ఉత్తర్వుల్లో తెలిపింది.

# చార్జీల మోత మోగిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్!

**హైదరాబాద్, :** తెలుగు ప్రజల అత్యంత పెద్ద పండుగ సంక్రాంతి. పండుగపూట సొంతూరికి వెళ్లి కుటుంబ సభ్యులు, బంధువులతో నాలుగు రోజుల పాటు ఆనందంగా గడపాలని భావిస్తున్న వారికి ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. హైదరాబాద్ నగరం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు సొంతూళ్లకు క్యూకడుతుండటంతో బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. ప్రత్యేక బస్సులు, ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నా అవి కూడా నిమిషాల వ్యవధిలో నిండిపోతున్నాయి. దీంతో ప్రయాణీకులు ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారు. ప్రయాణీకుల రద్దీ, డిమాండ్ నేపథ్యంలో ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు ఇబ్బడి ముబ్బడిగా టికెట్ ధరలను పెంచేసి ప్రయాణీకులను దోపిడీ చేస్తున్నారు. ప్రైవేటు బస్సుల టికెట్ ధరలు చూస్తే విమానం మోత మోగుతోంది. సాధారణ టికెట్ ధర కంటే మూడింతలు, నాలుగింతలు వసూలు చేస్తున్నారు. సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుంచి విశాఖపట్టణానికి వెళ్లే ఏసీ స్లీపర్ బస్సుల్లో టికెట్ ధర రూ.4వేలు ఉండేది. అయితే ఇప్పుడు రూ.6 వేలకుపైగానే ప్రైవేటు ట్రావెల్స్ వాళ్లు వసూలు చేస్తున్నారు. అలాగే సాధారణ రోజుల్లో ఏసీ సీటర్ బస్సులో గరిష్టంగా రూ.1,849 వసూలు చేసేవారు. కానీ ఇప్పుడు రూ.5,500 లకుపైగా వసూలు చేస్తున్నారు. అదే వోల్వో బస్సు అయితే ఏకంగా రూ.7 వేలు చెల్లించాల్సి వస్తుంది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వోల్వో బస్సు ప్రయాణానికి రూ.4 వేలు చెల్లించాల్సి వస్తుందని ప్రయాణీకులు వాపోతున్నారు. ఈ ట్రావెల్ ఏజన్సీల దందా చాటుమాటుగా ఏమీ జరగడం లేదు. మొబైల్ యాప్స్, వెబ్‌సైట్లలో టికెట్ ధరలను స్పష్టంగా ప్రదర్శిస్తున్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు టికెట్ ధరలను భారీగా పెంచేసి ప్రయాణీకులను దోపిడీ చేస్తున్నా అధికారులు తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు అంటున్నారు. పండుగ దగ్గర పడటంతో గత్యంతరం లేక ప్రయాణీకులు ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల్లో అత్యధిక ధరలను చెల్లించి సొంతూళ్లకు పయనమవుతున్నారు.

# పందెం కోడి లక్ష..బరిలోకి దిగితే దూకుడే !

మొదటి పేజి తరువాయి



అవతల ప్రత్యర్థిని చంపడమో తాను చావడమో చేస్తుంది. అంటే విజయమో వీరస్వర్గమో అన్న మాట. ఈ విధంగా చూస్తే సంక్రాంతి పండుగ అంటే పందెం కోళ్ళకు యమ డిమాండ్ ఉంటుంది. వాటిని కొని బరులు గీసి పందేలు కాసే వారు హెచ్చు సంఖ్యలో ఉంటారు. దాంతో దాదాపుగా ఇది ఒక అతి పెద్ద వ్యాపారంగా కూడా ఇక్కడ సాగుతుంది అని అంటున్నారు. కోడి కత్తి అని ఆ మధ్య బాగా పాపులర్ అయింది. ఆ కొత్తిని పందెం కోడిని కాలికి తగిలిస్తారు. అది కాస్తా రంగంలోకి దిగి అవతల శత్రువు మీద కాలు దువ్వింది అంటే దానికి మూడినట్లే మరి. ఈ కోడి కత్తిని కాలికి అమర్చడంలో ఏదైనా పొరపాటు జరిగితే ఆ వ్యక్తి కూడా స్పాట్ లోనే చనిపోతాడు. ఏకంగా సున్నితమైన నరాలను కట్ చేసి క్షణాలలో ప్రాణాపాయం తెస్తుంది కోడి కత్తి. ఇలా కోడి పందేలలో ప్రతీ సందర్భమూ సాహసమే. ప్రతీ పోరాటమూ మృత్యువుతో సావాసమే అని పందెం కోళ్ళను పెంచేవారు చెబుతారు. ఇక ఏ కోడి పందెంలో గెలుస్తుంది అనడానికి కూడా శాస్త్రాలు ఉన్నాయట. ఇది వినడానికి ఆశ్చర్యంగా ఉంది నిజం అంటున్నారు. మనకు కూడా తరచుగా గ్రామాలలో వినిపించే మాట ఒకటి ఉంది అదే కుక్కుట శాస్త్రం అని. కుక్కుటం అంటే కోడి దానికి సంబంధించినదే శాస్త్రం అన్న మాట. ఈ శాస్త్రంలో పందెంలో గెలిచే కోడి రంగు దాని జాతి గురించి పూర్తిగా ఉంటుంది. అలాంటి జాతి కోడినే పందెంలోకి దించాలి. అపుడే విజయం దక్కుతుంది అని అంటారు. అంతే కాదు కోడి పుట్టిన తిధిని ఆసరాగా చేసుకుని జన్మ నక్షత్రాన్ని కూడా సిద్ధం చేస్తారు. ఆ విధంగా ఏ తేదీలో అయితే ఆ కోడికి ఆ జన్మ నక్షత్రం కలసి వస్తుందో చూసి మరీ ఆ రోజునే బరిలోకి దించుతారు అన్న మాట. కోడి రకాలు కుక్కుట శాస్త్రంలో పూర్తిగా వివరించారు. అవేంటి అంటే నల్ల కక్కెర, రసంగి, తెల్ల నెమలి, కోడి నెమలి, కాకి డేగ, నెమలి కక్కెర గౌడ నెమలి, గాజు కుక్కురాయి, వంటి అనేక రకాలైన జాతులు ఉంటాయని కూడా చెబుతారు. ఇది చాలా ఆసక్తికరమైన విషయంగానే చూడాల్సి ఉంటుంది. మొత్తానికి చూస్తే కోడి పందెం అన్నది ఎంతో విలక్షణమైనది. ఆషామాషీగా తీసుకోవాల్సినది కానే కాదు యుద్ధానికి వెళ్ళే సైనికుడు ఎంతటి శిక్షణ పొందుతాడో అంతకు మించి అన్నట్లుగా కోడి పందేలలో కోడి పుంజులకు శిక్షణ ఇస్తారు. వాటిని బరిలోకి దింపితే విజయం తథ్యమని అటూ ఇటూ భావిస్తారు. ఆ మీదట జరిగే కోడి పుంజుల యుద్ధం భీకరంగా ఉంటుంది. ఇదే గోదావరి జిల్లాలో అతి పెద్ద ఉత్సవంగా ఉత్సాహన్ని తెస్తుంది.

# కొత్త కెప్టెన్‌ను అన్వేషించుకోండి... బీసీసీఐ పెద్దలకు తేల్చిచెప్పేసిన రోహిత్ శర్మ!

మొదటి పేజి తరువాయి

**న్యూఢిల్లీ,:** రోహిత్ శర్మ టెస్ట్ కెరీర్, కెప్టెన్సీపై జోరుగా ఊహాగానాలు వెలువడుతున్న వేళ ఆసక్తికరమైన పరిణామం చోటుచేసుకుంది. టెస్ట్ ఫార్మాట్ జట్టుకు మరికొన్ని నెలలపాటు కెప్టెన్‌గా కొనసాగాలని భావిస్తున్నానని, ఈ సమయంలో కొత్త సారథిని అన్వేషిస్తూ ఉండాలంటూ బీసీసీఐ పెద్దలకు హిట్‌మ్యాన్ తేల్చిచెప్పాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఘోర వైఫల్యంపై శనివారం నిర్వహించిన సమీక్షలో ఈ మేరకు హిట్‌మ్యాన్ తన అభిప్రాయాలను వెలిబుచ్చినట్టుగా బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో 1-3 తేడాతో ఓటమి, అంతకుముందు స్వదేశంలో న్యూజిలాండ్ చేతిలో అవమానకర రీతిలో వైట్‌వాష్‌కు గురైన నేపథ్యంలో బీసీసీఐ ఈ సమీక్షను నిర్వహించింది. వరుస వైఫల్యాలపై జట్టు మేనేజ్‌మెంట్ వివరణ ఇవ్వాలని కోరడంతో



కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కూడా హాజరయ్యారు. బీసీసీఐ ఉన్నతాధికారుల ముందు రోహిత్ శర్మ సుదీర్ఘంగా మాట్లాడినట్టు తెలుస్తోంది. మరికొన్ని నెలల పాటు జట్టు కెప్టెన్‌గా కొనసాగాలనే తన ఉద్దేశాన్ని స్పష్టంగా చెప్పాడని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి.

బుమ్రా పేరు సూచించిన రోహిత్

టీమిండియా టెస్ట్ ఫార్మాట్ తదుపరి కెప్టెన్‌గా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా పేరుని రోహిత్ శర్మ ప్రతిపాదించాడంటూ 'దైనిక్ జాగరణ్' కథనం పేర్కొంది. అయితే, బుమ్రా విషయంలో కొందరు బీసీసీఐ పెద్దలు సందేహాలు వ్యక్తం చేశారని, ఐదు మ్యాచ్‌ల సుదీర్ఘ సిరీస్‌లో జట్టును నడిపించగల ఫిట్‌నెస్ సామర్థ్యంపై అనుమానాలు వ్యక్తం చేశారని తెలిపింది. వరుస గాయాలు, ఫిట్‌నెస్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ వ్యాఖ్యలు చేసినట్టుగా తెలుస్తోంది. ఆస్ట్రేలియా పర్యటనలో బుమ్రా రెండు మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. సిడ్నీ వేదికగా జరిగిన చివరి మ్యాచ్‌లో సారథిగా జట్టుని నడిపించినప్పటికీ వెన్నునొప్పి కారణంగా మధ్యలోనే మైదానాన్ని వీడాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక కెప్టెన్సీపై బీసీసీఐ పెద్దలు ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# పార్టీ ఫిరాయింపులపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యాసాగర్‌రావు తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టారన్నారు. సుదీర్ఘకాలం విద్యాసాగర్‌రావు ప్రజా జీవితంలో ఉన్నారు ఆయన సమర్థతను ప్రధాని గుర్తించారన్నారు. విద్యార్థి రాజకీయాలలో పనిచేస్తే సిద్ధాంతం కోసం కట్టుబడి ఉంటారు. విద్యార్థి రాజకీయాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి. పాలకపక్షం, ప్రతిపక్షం కలిస్తేనే ప్రభుత్వం. ఎవరి పాత్ర వాళ్లు పోషించాలి. పాలక పక్షం తప్పులను ఎత్తిచూపే హక్కు ప్రతి పక్షాలకు ఉంది. సభలో నేడు భిన్న పరిస్థితులు నెలకొన్నాయి. పాలకపక్షం, ప్రతి పక్షం మధ్య ప్రతిష్టంభనను తొలగించడానికి నాడు విద్యాసాగర్ లాంటి వాళ్లు కృషి



చేసే వాళ్లు. 11 నెలల్లో ఏ ఒక్క సభ్యుడ్ని బయటకు పంపలేదు. చర్చ సజావుగా సాగాలని మేము సభ్యులను సస్పెండ్ చేయలేదు" అని రేవంత్ పేర్కొన్నారు. "గోదావరి జలాల వినియోగం నాడు విద్యాసాగర్ కృషి చేశారు. గోదావరి జలాల వినియోగం సంపూర్ణంగా పూర్తికాలేదు. విద్యాసాగర్ అనుభవం మనకు అవసరం. తమ్మిడిహట్టి వద్ద భూ సేకరణ కోసం ఎవరి వద్దకైన వెళ్తా.. భేషజాలు నాకు లేవు. 5 ట్రిలియన్ ఏకానమి తీసుకురావాలని లక్ష్యంగా దేశం పెట్టుకుంది. అందులో ఒక ట్రిలియన్ ఏకానమి తెస్తానని చెప్పాను. రీజినల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్ అయితేనే హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి అవుతుంది. ఆటో మొబైల్ పరిశ్రమలు తేవడానికి సహకరించాలని మోదీని కోరాను. కాజీపేట రైల్వే కోచ్ పనులు వేగవంతం చేయాలని ప్రధానిని కోరాను" అని రేవంత్ చెప్పారు.

# ఒకే వేదికపై సీఎం సహా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు!

మొదటి పేజి తరువాయి

"వారికి రైతు భరోసా ఇవ్వొద్దు: కలెక్టర్లకు తేల్చి చెప్పిన సీఎం రేవంత్ " ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు అనుభవం రాష్ట్రానికి చాలా అవసరమని అన్నారు. తనకు ఎలాంటి భేషజాలు లేవని, ఎవరి సలహాలనైనా స్వీకరిస్తానని చెప్పారు. గోదావరిపై నిర్మించిన ప్రాజెక్టుల గురించి అందరికీ తెలుసని.. గోదావరి జలాల సద్వినియోగం కోసం విద్యాసాగర్ రావు అనుభవం రాష్ట్రానికి అవసరమన్నారు. ప్రస్తుతం ఫడ్నవీస్ మహారాష్ట్ర సీఎంగా ఉన్నారని.. వారితో మాట్లాడి భూసేకరణ సహకరించాలని రేవంత్ కోరారు. ఎన్నికలప్పుడే రాజకీయమని.. తర్వాత రాష్ట్ర అభివృద్ధిపైనే ధ్యాస ఉంటుందన్నారు సీఎం రేవంత్. ప్రతిపక్షం, పాలకపక్షం కలిస్తేనే ప్రభుత్వమని అన్నారు. సభలో పాలక పక్ష నేతకు ఎంత ప్రాధాన్యం ఉండేదో ప్రతిపక్ష నేతకూ అంతే ప్రాధాన్యత ఉండేదని.. అయితే, కాలక్రమేణా స్ఫూర్తిని కోల్పోయామని అన్నారు. సభలో తాము ఇప్పటి వరకు ఒక ప్రతిపక్ష సభ్యుడ్ని కూడా సస్పెండ్ చేయలేదన్నారు. తెలంగాణ ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి నిరంతరం కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. మెట్రో, రీజనల్ రింగ్‌రోడ్డు నిర్మాణాల విషయాలపై కేంద్రం సహకరించాలని ప్రధానమంత్రి మోదీని కోరాను. కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి త్వరగా పరిపూర్ణమవుతుంది. హైదరాబాద్ మెట్రోకు అనుమతులు తెచ్చుకోవాల్సిన అవసరం చాలా ఉంది. బండి సంజయ్ ఇందు కోసం తనవంతుగా కృషి చేయాలన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రైల్, హైదరాబాద్ మెట్రో పొడిగించాలని ప్రధానిని కోరినట్లు తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని మోడీ మంజూరు చేశారు. పనులు వేగవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తమిళనాడు లాంటి కొన్ని రాష్ట్రాల్లో అన్ని పార్టీలు ఏకతాటిగా కలిసి పోరాడుతున్నాయి. మనం ప్రపంచ స్థాయి నగరాలతో పోటీ పడాలని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. కాగా, సందర్భానుసారం పార్టీల ఐక్యతను అన్ని పార్టీల నాయకులు ప్రశంసించారు. అనేక పనులు ఉన్నప్పటికీ పుస్తకావిష్కరణకు వచ్చి సమయం కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డిని కొనియాడారు. రేవంత్ ఆలోచన అభినందనీయమన్న విద్యాసాగర్ రావు తన ఆత్మకథ 'ఉనిక' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. నాయకులు ఎవరు ఏ పార్టీలో ఉన్నా, జాతీయ భావన ఉంటుందని అన్నారు. ఎన్ని అవమానాలు ఎదుర్కొన్నా భారతీయతను వదులుకోకూడదని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బౌద్ధమతంలో చేరారని చెప్పారు. శ్రీపాద రావు అప్పట్లో ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం ఎంతో కృషి చేశారని, అందుకే ఆ ప్రాజెక్టుకు ఆయన పేరు పెట్టాలని బీజేపీ తీర్మానం చేసిందని గుర్తు చేశారు మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు. రథయాత్ర సమయంలో అశ్వమేధ యాగం చేస్తున్నారని అద్వానీని సీనియర్ ఎన్టీఆర్ మెచ్చుకున్నారని విద్యాసాగర్ రావు గుర్తు చేశారు. ఎన్టీఆర్ తన సినిమాల్లో బీసీ వాదాన్ని చక్కగా తెరకెక్కించారన్నారు. ఇంకా మన దేశంలో ఐదో వంతు పేదరికం ఉందని, దానికి పరిష్కారం చూపాలని అన్నారు. దేశ యువతలోని శ్రమ శక్తిని బయటకు తీయడమే ఇప్పటి నాయకులకు అసలైన సవాల్‌గా మారిందన్నారు. వారిని ప్రోత్సహించకపోతే గంజాయి, డ్రగ్స్ వంటి దురలవాట్లకు లోనవుతారన్నారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి 'హైడ్రా' ఆలోచన మంచిదని విద్యాసాగర్ రావు కొనియాడారు. గిరిజన ప్రాంతాల్లో రూ. వేల కోట్ల విలువైన సంపద ఉందని, దాన్ని వెలికి తీసి వారి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. హైడ్రా తరహాలో గిరిజనుల భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట వ్యవస్థ ఏర్పాటు చేయాలని విద్యాసాగర్ రావు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

# పీ4 విధానంపై ఈ సంక్రాంతికి తొలి అడుగు పడాలి

**అమరావతి,:** జీరో పావర్టీ విధానంపై తన ఆలోచనలు, అభిప్రాయాలు చెబుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన తన మానస పుత్రిక వంటి పీ4 (పబ్లిక్ -ప్రైవేట్-పీపుల్-పార్టనర్ షిప్) విధానాన్ని మరోసారి ప్రస్తావించారు. ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 విధానం తోడ్పడుతుందని తెలిపారు. మనం బాగుండాలి... మనతో పాటు మన చుట్టూ ఉన్న అందరూ బాగుండాలి... అప్పుడే నిజమైన పండుగ అంటూ వ్యాఖ్యానించారు. జన్మభూమి స్ఫూర్తితో పీ4 విధానంలో భాగస్వాములు అవ్వాలని రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడిన వారికి పిలుపునిచ్చారు. పీ4 అమలుకు ఈ సంక్రాంతి పండుగ వేదికగా తొలి అడుగు పడాలని ఆకాంక్షిస్తూ పీ4 విధానంపై సీఎం చంద్రబాబు ప్రకటన చేశారు. పీ4 అమలుకు ఈ సంక్రాంతి పండుగ వేదికగా తొలి అడుగు పడాలని ఆకాంక్షిస్తూ పీ4 విధానంపై సీఎం చంద్రబాబు నేడు ప్రకటన చేశారు. ఈ క్రమంలో ప్రజలనుంచి సూచనలు, సలహాలు, అనుభవాలు స్వీకరిస్తామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి, తెలుగు రాష్ట్రాల ప్రజలకు, దేశవిదేశాల నుంచి జన్మభూమికి వచ్చి బంధుమిత్రులతో సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలు. ఉన్నతమైన మన సంస్కృతీ సాంప్రదాయాలు వర్ధిల్లాలి. ప్రతి ఇంట్లో పండుగ శోభ వికసించాలి. ఆర్థిక అసమానతలు తగ్గించి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు పెరిగినప్పుడే అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనతో ప్రజల జీవితాల్లో వెలుగు తెచ్చేందుకు నిరంతరం శ్రమిస్తున్నాం. పది సూత్రాలతో స్వర్ణాంధ్ర -2047 విజన్ ను ఆవిష్కరించాం. ఇందులోని పది సూత్రాల ద్వారా తెలుగు జాతిని ప్రపంచంలో నెంబర్ 1 చేసేందుకు అడుగులు వేస్తున్నాం. వీటిలో ప్రథమ సూత్రం జీరో పావర్టీ. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్దేశించిందే పీ4 విధానం (పబ్లిక్ -ప్రైవేటు- పీపుల్-పార్టనర్ షిప్). ఉమ్మడి రాష్టంలో 1995లో అమలు చేసిన సంస్కరణలు, తెచ్చిన పాలసీలతో కోట్లాది మంది ప్రజల జీవితాలు మారాయి. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా నాడు తీసుకువచ్చిన పీ3 (పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్ షిప్) విధానంతో ఉపాధి, సంపద సృష్టి జరిగింది. సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు సైతం నాటి అవకాశాలతో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. అనేక వర్గాల వారు దేశ, విదేశాల్లో మంచి స్థానాలకు చేరుకున్నారు. గ్లోబల్ సిటిజన్స్ గా వెళ్లి...నేడు గ్లోబల్ లీడర్స్ అవుతున్నారు. అత్యధిక తలసరి ఆదాయం సాధించి తెలుగు ప్రజల సత్తా చాటుతున్నారు. నాటి సంస్కరణ ఫలాలు అన్ని వర్గాలకు చేర్చాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం నేటికీ ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలోనే ఉన్నారు. విద్య, వైద్యం, పౌష్టికాహారం, తాగునీరు వంటి కనీస అవసరాలు కూడా తీరని పరిస్థితిలో ఉన్నారు. ఇలాంటి పరిస్థితిని మార్చేందుకు, సమాజాన్ని శక్తివంతంగా చేసేందుకు పీ4 విధానాన్ని ప్రతిపాదించి నేడు విధాన పత్రాన్ని ఆవిష్కరిస్తున్నాను. తమ శక్తి యుక్తులతో, ప్రభుత్వ పాలసీతో సమాజంలో అత్యున్నత స్థానాలకు చేరుకున్న 10 శాతం మంది ప్రజలు...అట్టడుగున ఉన్న 20 శాతం మంది ప్రజలకు చేయూతనిచ్చి పైకి తేవాలని కోరుతున్నాను. పేద వర్గాల చదువులకు, ఉపాధి అవకాశాలకు, నైపుణ్యం పెంచేందుకు ఒక పద్ధతి ప్రకారం చేయూతనిస్తే వారి కుటుంబాలు నిలబడతాయి. సమాజంలో వెనుకబడిన వర్గాలకు అవసరమైన నాలెడ్జ్, సాంకేతికతను అందించి మార్గ నిర్దేశనం చేసి వారి జీవితాల్లో వెలుగులు తేవచ్చు. ఎవరు ఎక్కడ స్థిరపడినా వారి మాతృ భూమిలో ఒక వ్యక్తికో, ఒక కుటుంబానికో, ఒక సమూహానికో, ఒక గ్రామానికో, ఒక ప్రాంతానికో చేయూతను అందించి వారి జీవన ప్రమాణాలు పెంచవచ్చు. సమాజంలో తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని ఆయా రంగాల్లో అగ్రస్థానాల్లో ఉన్నారు. అలాంటి వాళ్లు సమాజానికి తమవంతు తిరిగి ఇచ్చేందుకు ఆలోచనలు అమలు చేయాలి. ఉన్నత స్థానాల్లో ఉన్న వాళ్లు, ఎన్ఆర్ఐలు తమకు తెలిసిన పేదలకు మెంటర్‌గా ఉండడం, అవకాశాలు కల్పించడం, అండగా ఉండడం ద్వారా సమాజంలో పెనుమార్పులు తీసుకురావచ్చు. నాడు జన్మభూమి స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలు గ్రామాల్లో అద్భుత ఫలితాలను ఇచ్చాయి. నాడు ఇచ్చిన పిలుపుతో ఎన్ఆర్ఐలు, పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున ముందుకు వచ్చి అనేక గ్రామాల రూపురేఖలు మార్చారు. నేడు అదే స్ఫూర్తితో అట్టడుగున ఉన్న పేదలకు అవకాశాలు కల్పించి వారిని పైకి తెచ్చేందుకు ముందుకు రావాలని పిలుపునిస్తున్నాను. పేదరికం లేని సమాజం మా నినాదం, మా విధానం. ప్రగతికి ప్రతిబంధకంగా ఉన్న పేదరికాన్ని రూపుమాపడం మా లక్ష్యం. ప్రభుత్వం చేసే కార్యక్రమాలతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు అయితే ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చు. రాష్ట్ర ప్రజలతో పాటు పండుగకు సొంత ఊళ్లకు వచ్చిన ప్రతి ఒక్కరు దీనిపై చర్చించాలని కోరుతున్నాను. పొరుగువారికి సాయం చేయడం ద్వారా మీరు సాధించిన విజయానికి సార్థకత చేకూరుతుంది. పీ4 విధానంపై ప్రతి ఒక్కరి సలహాలు, అనుభవాలు, ఆలోచనలు, సూచనలు తీసుకునేందుకు మేం సిద్ధంగా ఉన్నాం.

# సంక్రాంతి ముందే సలసల

మొదటి పేజి తరువాయి

పెరిగిన ధరలతోపాటు నగరవాసులు ఊళ్లకు వెళ్లడం కూడా అందుకు కారణంగా చెబుతున్నారు. రాష్ట్రంలో డబ్బు సర్క్యులేషన్ కూడా ఆశించిన స్థాయిలో లేనందున కూడా గిరాకీలు తగ్గినట్టు చెబుతున్నారు. చేతినిండా పనిలేని కారణంగా ఆశించిన మేర డబ్బు ఆడడం లేదన్న వాదన కూడా వినిపిస్తోంది.

కాగుతున్న నూనెలు..

సంక్రాంతి వస్తుందంటే వారం రోజుల ముందు నుంచే ఇళ్లలో పిండి వంటలు ఘుమఘుమలాడేవి. ధరలు పెరిగిన నేపథ్యంలో పేద, మధ్య తరగతి కుటుంబాల వారు పిండి వంటలకు దూరమవుతున్నారు. నాలుగు నెలల్లోనే నూనె లీటర్ ధర రూ.10 నుంచి రూ.15 వరకు, పప్పు ధాన్యాల ధరలు 10 శాతంకు పైగా పెరిగాయి. ఈ తేడా గత ఆగస్టు నెలతో పోలిస్తే రూ. 25 నుంచి రూ.30 వరకు ఉంది. అంతర్జాతీయంగా చోటు చేసుకుంటున్న యుద్ధ వాతావరణంతోపాటు నూనెల దిగుమతిపై కేంద్ర ప్రభుత్వం సుంకం పెంచడంతో పామాయిల్ లీటర్ ధర ఒక్కసారిగా రూ.94 నుంచి రూ.129కి చేరింది. సన్‌ఫ్లవర్ నూనె లీటరుకు రూ.145 నుంచి రూ.150 వరకు, పల్లీ నూనె లీటరుకు రూ.160కి పైగా, రైస్ బ్రాండ్ రూ.147 నుంచి రూ.160 ఉన్నాయి. నెలరోజుల క్రితం నూనె ధరలు ఇంకొంచెం అధికంగా ఉండగా, జనవరి మొదటివారంలో కొంత మేర తగ్గాయి.

**ఉడకనంటున్న పప్పు**

పిండి వంటలు చేసుకోవడానికి పప్పు ధాన్యాలే ముఖ్యం. ఏ పప్పు ముట్టుకున్నా వాటి ధరలు నిప్పుల్లా కాలుతున్నాయి. ప్రస్తుతం శనగపప్పు కిలోకు రూ.100, నువ్వులు రూ. 170, బెల్లం రూ. 70, గోధుమ పిండి ప్యాకెట్ రూ. 60గా ఉంది. కాగా కందిపప్పు, పెసరపప్పు ధరలు ఈనెల మొదటి వారం నుంచి కొంత తగ్గుముఖం పట్టడం కొంత ఊరట. కందిపప్పు రూ.158, మినప గుండ్లు రూ. 164, పెసరపప్పు రూ. 120కి తగ్గాయి. కొత్త బియ్యం రూ. 60, పాతబియ్యం రూ.70 పైనే ఉండగా, మొన్నటి వానాకాలం సీజన్‌లో పండిన పంటకు సంబంధించిన నాణ్యమైన బియ్యం ధర మాత్రమే కిలో రూ. 60 కన్నా తక్కువగా ఉంది. జైశ్రీరాం, తెలంగాణ సోనా, హెచ్ఎంటీ, బీపీటీ వంటి సన్నబియ్యం ధర పాతవైతే కిలో రూ.70 వరకు పలుకుతోంది. నాణ్యమైన వెల్లుల్లి ధర కిలో రూ. 450 నుంచి రూ. 500 వరకు ఉంది. ఇంత మొత్తంలో చెల్లించి సామాన్యులు వెల్లుల్లి కొనలేకపోతున్నారు. ఉల్లిగడ్డ ధరలు తగ్గుముఖం పట్టినట్టు చెబుతున్నా, హైదరాబాద్‌లో కిలో రూ. 50కి తక్కువగా లేదు. ఇతర కూరగాయ రేట్లు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. ఈ ఫొటోలో కనిపిస్తున్నది జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లోని ఓ కిరాణాకొట్టు. సరుకుల కోసం పండుగ వేళ దుకాణంలోకి వస్తున్న వినియోగదారులు సగం సంబరం-సగం కష్టం అన్నట్టుగా కనిపిస్తున్నారు. ఒకవైపు పిల్లలు పండుగకు వస్తున్న సంతోషం, మరోవైపు ధరలు పెరిగిన అసంతృప్తి వారి ముఖాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. సంక్రాంతికి తమ వద్దకు వచ్చే కస్టమర్లలో చాలామంది సంతోషంగా సరుకులను తీసుకుపోవడం లేదని, తప్పనిసరి పరిస్థితుల్లో ఖరీదు చేస్తున్నారని దుకాణ యజమాని చెప్పారు.

పండుగల సమయంలో హెచ్చుతగ్గులు సహజమే

ధరల హెచ్చుతగ్గులకు జాతీయ, అంతర్జాతీయ అంశాలతోపాటు వాతావరణం కూడా ప్రభావం చూపుతుంది. నూనెలు, పప్పుల ధరల గత కొంతకాలంగా పెరిగాయి. పండుగల సమయంలో నిత్యా వసర వస్తువుల ధరల్లో 5 నుంచి 10 శాతం హెచ్చుతగ్గులు సహజమే. కొన్నేళ్లుగా పండుగలు వచ్చినప్పుడు హైదరాబాద్ రిటైల్ మార్కెట్‌లో సందడి తగ్గింది. నగరవాసులు సొంతూర్లకు వెళుతుండడంతో బేగంబజార్ దుకాణాల్లో గిరాకీ ఉండడం లేదు.

# అందులో చంద్రబాబును మించిపోయిన పవన్ కళ్యాణ్

**అమరావతి,:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలనలో దూసుకుపోతుందని, కేంద్రం కూడా ఏపీ అభివృద్ధికి అనేక విధాలుగా సహకరిస్తుందని ఎన్డీఏ కూటమి నేతలు, మంత్రులు చెబుతున్నారు. ఆరు నెలల ఎన్డీఏ పాలనలో పంచాయతీరాజ్ శాఖ అనేక మైలురాళ్లను ఆరు నెలల ఎన్డీఏ పాలనలో పంచాయతీరాజ్ శాఖ అనేక మైలురాళ్లను దాటిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేసిన వైసీపీ ఇక ఈ నేపథ్యంలో వైసిపి పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేస్తూ షాకింగ్ వ్యాఖ్యలు చేసింది. ట్విట్టర్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను విమర్శించింది. గోరంతను కొండంతగా చేసి చూపించడంలే సీఎం చంద్రబాబుని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మించిపోయారని వైసీపీ ఎక్స్ లో పేర్కొంది. గత ఐదేళ్ల పాలనలో ఏపీ పంచాయతీరాజ్ శాఖ కింద కేవలం 1800 కిలోమీటర్లు మాత్రమే సిసి రోడ్లు నిర్మించారని పేర్కొంది.

పవన్ కళ్యాణ్ గురువును మించిన శిష్యుడయ్యాడని సెటైర్లు

కానీ 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆరు నెలల్లోనే 3750 కిలోమీటర్ల సిసి రోడ్లను నిర్మించారని పవన్ కళ్యాణ్ చేసిన ట్వీట్ ను ఉటంకిస్తూ టార్గెట్ చేసిన వైసిపి అబద్ధాలు, అసత్యాలను ప్రచారం చేయడంలో పవన్ కళ్యాణ్ గురువును మించిన శిష్యుడయ్యాడని సెటైర్లు వేశారు. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న రోడ్లలో గుంటలను పూడ్చడమే కానీ కొత్త రోడ్లు వేసింది మాత్రం లేదని పేర్కొన్నారు.

ఇక రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పూడ్చటానికి ఖర్చు చేసింది 860 కోట్ల రూపాయలు మాత్రమేనని, ఇక కొత్త రోడ్ల నిర్మాణం ఎప్పుడు జరిగిందో చెప్పాలని ప్రశ్నించారు. కొత్త రోడ్ల నిర్మాణ బాధ్యతల నుంచి ప్రభుత్వం పూర్తిగా తప్పుకుందని పిపిపి విధానంలోనే కొత్త రోడ్లను వేస్తామని ప్రకటించి వాహనదారుల నుండి భారీగా టోల్ ఫీజులు బాదేందుకు రంగం సిద్ధం చేసుకుందని వైసిపి పేర్కొంది. ఇక టిడిపి పెద్దలు కాంట్రాక్టర్లుగా మారతారని టోల్ వసూలు చేస్తారని ఆరోపించింది. గతంలో వైసిపి ప్రభుత్వ హయాంలో ఒక సంవత్సరం కోవిడ్ తో ఇబ్బంది పడ్డామని ఆ తర్వాత నాలుగేళ్ల కాలంలో 43 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి రోడ్లను నిర్మించామని పేర్కొంది. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ వాస్తవాలు మాట్లాడితే బాగుంటుంది అంటూ వైసిపి ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ ను టార్గెట్ చేసింది.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
www.arunaprabha.com

## సంపాదకీయం

## విద్యార్హతల కన్నా నైపుణ్యమే మిన్న

### (విశ్లేషణ)

దేశంలో రానున్న ఐదేళ్లలో ఉద్యోగాల స్వరూపమే అనూహ్యంగా మారిపోయే పరిణామాలు కనిపిస్తున్నాయి. ఇదివరకు డిగ్రీలుంటేకానీ సరైన ఉద్యోగాలు రాని పరిస్థితి ఉండగా, ఇప్పుడు సాంకేతిక నైపుణ్యం ముందు డిగ్రీలు చిన్నబోతున్నాయి.దేశంలో ఎఐ(కృత్రిమ మేధ) నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతోంది. ప్రపంచ స్థాయిలో 88% వరకు ఎఐ ప్రోగ్రాములు అమలవుతుండగా, భారతీయ సంస్థలు 96% వరకు ఎఐ ప్రోగ్రాములు అమలు చేస్తున్నాయి. ఉత్పాదక ఆధారిత ఎఐ శిక్షణ నమోదులో అమెరికా, భారత్ దేశాలు ముందుండడంతో ప్రపంచ వ్యాప్తంగా ఎఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరిగింది. జనరల్ ఎఐ శిక్షణను పెంచడంలో కార్పొరేట్ సంస్థలు ముందుంటున్నాయి. ఈ కార్పొరేట్ సంస్థలకు ప్రపంచ వ్యాప్తంగా 14 మిలియన్ల కన్నా ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారు. జనరల్ ఎఐ వినియోగం ప్రస్తుతం అన్ని రంగాల్లో పెరుగుతోంది. అందుబాటులో ఉన్న సమాచారాన్ని వినియోగించుకుని సరికొత్త చిత్రాలు, పాఠ్యాంశాలు, సంగీతం తదితర అంశాలను సృజించే వ్యవస్థలను జనరేటివ్ ఎఐగా వ్యవహరిస్తున్నారు.గత ఐదేళ్లలో ప్రపంచస్థాయిలో జనరేటివ్ ఎఐపై పెట్టుబడులు భారీగా పెరిగాయి. 2019లో 88.2 కోట్ల డాలర్లు పెట్టుబడులు పెట్టగా, 2020లో 218 కోట్ల డాలర్లు, 2021లో 417 కోట్ల డాలర్లు, 2022 లో 264 కోట్ల డాలర్లు, 2023లో 2243 కోట్ల డాలర్ల వరకు పెట్టుబడులు పెరిగాయి. ఎఐ నైపుణ్యానికి సంబంధించి దేశంలో 67% కంపెనీలు కొత్త విభిన్న నైపుణ్య ప్రతిభపై దృష్టి సారిస్తున్నాయి. 30% కంపెనీలు డిగ్రీ షరతులను తొలగించి నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. 2030 నాటికి దేశంలో 17 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడగా, మరోవైపు 9.2 కోట్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని, అలాగే ప్రపంచంలో 170 మిలియన్ కొత్త ఉద్యోగాలు సృష్టించబడగా, 92 మిలియన్ ఉద్యోగాలు కోల్పోవడమవుతుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్లుఇఎఫ్) నివేదిక వెల్లడించింది. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారతీయ కంపెనీలు ప్రపంచాన్ని అధిగమించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఎఐ, రోబోటిక్స్, ఎనర్జీ టెక్నాలజీ వంటి రంగాల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. 35% భారతీయ కంపెనీలు సెమీకండక్టర్లు, కంప్యూటింగ్ టెక్నాలజీ, తమ వ్యాపారాన్ని పూర్తిగా మార్చగలవని విశ్వసిస్తున్నాయి. 21శాతం కంపెనీలు క్యాంటం, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీలే ముఖ్యమైనవిగా భావిస్తున్నాయి. దేశంలో బిగ్‌డేటా, ఎఐ, మెషిన్‌లెర్నింగ్, సైబర్ నిర్వహణ వంటి ఉద్యోగాలు దేశంలో వృద్ధి చెందే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత దేశంలోని ఐటి రంగం ప్రస్తుతం 5.4 మిలియన్ మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. 2030 నాటికి ఈ సంఖ్యను 10 మిలియన్ వరకు రెట్టింపు చేయాలన్న టార్గెట్ ఉండగా, కేవలం 7.5 మిలియన్ వరకే సాధించగలమని ఆయా రంగ నిపుణులు చెబుతున్నారు. దీనికి కారణం ఎఐ విస్తరించడం వల్ల ఇప్పుడున్న ఉద్యోగాలు పోతాయన్న భయం వెంటాడుతుండడమే.ఐటి రంగం ఏటా 58 శాతం వరకు నిదానంగా వృద్ధి చెందుతుందని, 2027 సంవత్సరం నాటికి 6.2 మిలియన్ నుంచి 6.8 మిలియన్ ఉద్యోగాలు కల్పిస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఈ వృద్ధి అంతా డిజిటల్ సాంకేతికత వైపు దూసుకెళ్తోంది. ఎఐ, క్లౌడ్ కంప్యూటింగ్, ఆటోమేషన్ తదితర సాంకేతిక ప్రక్రియలు పారిశ్రామిక, వాణిజ్య సంస్థల ప్రోత్సాహంతో విస్తరిస్తున్నాయి. ఇది వరకటి 10 మిలియన్ ఉద్యోగాల టార్గెట్‌ను 7.5 మిలియన్ ఉద్యోగాలకు సవరించినప్పటికీ, ఉద్యోగాల రాశి కన్నా నైపుణ్యం, నాణ్యతలకు పట్టం కడుతున్నారు. ఎఐ, ఆటోమేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు ఉద్యోగాల నియామక ప్రక్రియలను క్రమబద్ధం చేస్తున్నాయి. ఈ మార్పులు, అత్యంత విలువైన సాంకేతిక సేవలు, నూతన ఆవిష్కరణల వైపు దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. ఈ ఆధునిక సాంకేతిక నైపుణ్య ప్రక్రియలను అందిపుచ్చుకోగలిగితేనే ఇప్పుడు ఉద్యోగాలు లభిస్తాయి. ఈ మేరకు ఉద్యోగ అవకాశాలు 80% వరకు సాంకేతిక నిపుణులతో 2025 26 నాటికి 20% వరకు పెరుగుతాయని ఐటి రంగ వర్గాలు పేర్కొంటున్నాయి. అత్యంత ఆధునిక సాంకేతికతల వల్ల 2030 నాటికి దేశంలో 150 బిలియన్ డాలర్ల వరకు ఆర్థిక ప్రయోజనం సిద్ధిస్తుందని అంచనా వేస్తున్నారు. జనరేటివ్ ఎఐ వంటి సాంకేతికతలే ఐటి రంగంలో 2030 నాటికి రెండు మిలియన్ల వరకు కొత్త ఉద్యోగాలను సృష్టిస్తాయని నివేదికల వల్ల తెలుస్తోంది. దేశంలో ప్రస్తుతం 1700 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జిసిసి) ఉన్నాయి. వీటి వల్ల 1.9 మిలియన్ మంది ఉద్యోగాలు పొందుతున్నారు. 2030 నాటికి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల సంఖ్య 2200 వరకు చేరుకుంటుందని, వాటి ద్వారా 2.5 మిలియన్ నుంచి 2.8 మిలియన్ వరకు ఉద్యోగాలు లభించే అవకాశాలు ఉన్నాయని ఐటి నిపుణులు చెబుతున్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు అనేవి ఎదురవుతున్న సవాళ్లకు అనుగుణంగా అనేక రకాల వ్యూహాత్మక విధులను నిర్వహించడానికి బహుళజాతి సంస్థలు స్థాపించే కేంద్రాలు. ఆవిష్కరణ కార్యక్రమాలు, పరిశోధనలు, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ పరివర్తన కార్యక్రమాలను వేగవంతం చేయడం, వనరుల వినియోగాన్ని పెంచడం తదితర విధులను ఈ కేంద్రాలు నిర్వహిస్తుంటాయి. ఐటి రంగంలో ఒప్పందం ప్రకారం ఉద్యోగులను నియమించుకునే విధానంలో 43.5% డిమాండ్‌తో బెంగళూరు కేంద్ర స్థానంగా ఉన్నప్పటికీ, 13.4% డిమాండ్‌తో రెండో అత్యధిక స్థానంలో హైదరాబాద్ ఉంది. ఈ ఉద్యోగాల కల్పనలో విద్యార్హతల కన్నా సాంకేతిక నైపుణ్యమే కీలక పాత్ర వహిస్తోందన్నది ఉద్యోగార్థులు గమనించవలసిన కీలకాంశం.

# విద్యార్హతల కన్నా నైపుణ్యమే మిన్న




దేశంలో రానున్న ఐదేళ్లలో ఉద్యోగాల స్వరూపమే అనూహ్యంగా మారిపోయే పరిణామాలు కనిపిస్తున్నాయి. ఇదివరకు డిగ్రీలుంటేకానీ సరైన ఉద్యోగాలు రాని పరిస్థితి ఉండగా, ఇప్పుడు సాంకేతిక నైపుణ్యం ముందు డిగ్రీలు చిన్నబోతున్నాయి.దేశంలో ఎఐ(కృత్రిమ మేధ) నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతోంది. ప్రపంచ స్థాయిలో 88% వరకు ఎఐ ప్రోగ్రాములు అమలవుతుండగా, భారతీయ సంస్థలు 96% వరకు ఎఐ ప్రోగ్రాములు అమలు చేస్తున్నాయి. ఉత్పాదక ఆధారిత ఎఐ శిక్షణ నమోదులో అమెరికా, భారత్ దేశాలు ముందుండడంతో ప్రపంచ వ్యాప్తంగా ఎఐ నైపుణ్యాలకు డిమాండ్ పెరిగింది. జనరల్ ఎఐ శిక్షణను పెంచడంలో కార్పొరేట్ సంస్థలు ముందుంటున్నాయి. ఈ కార్పొరేట్ సంస్థలకు ప్రపంచ వ్యాప్తంగా 14 మిలియన్ల కన్నా ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్నారు. జనరల్ ఎఐ వినియోగం ప్రస్తుతం అన్ని రంగాల్లో పెరుగుతోంది. అందుబాటులో ఉన్న సమాచారాన్ని వినియోగించుకుని సరికొత్త చిత్రాలు, పాఠ్యాంశాలు, సంగీతం తదితర అంశాలను సృజించే వ్యవస్థలను జనరేటివ్ ఎఐగా వ్యవహరిస్తున్నారు.గత ఐదేళ్లలో ప్రపంచస్థాయిలో జనరేటివ్ ఎఐపై పెట్టుబడులు భారీగా పెరిగాయి.

2019లో 88.2 కోట్ల డాలర్లు పెట్టుబడులు పెట్టగా, 2020లో 218 కోట్ల డాలర్లు, 2021లో 417 కోట్ల డాలర్లు, 2022 లో 264 కోట్ల డాలర్లు, 2023లో 2243 కోట్ల డాలర్ల వరకు పెట్టుబడులు పెరిగాయి. ఎఐ నైపుణ్యానికి సంబంధించి దేశంలో 67% కంపెనీలు కొత్త విభిన్న నైపుణ్య ప్రతిభపై దృష్టి సారిస్తున్నాయి. 30% కంపెనీలు డిగ్రీ షరతులను తొలగించి నైపుణ్యాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. 2030 నాటికి దేశంలో 17 కోట్ల కొత్త ఉద్యోగాలు సృష్టించబడగా, మరోవైపు 9.2 కోట్ల ఉద్యోగాలు కోల్పోవాల్సి వస్తుందని, అలాగే ప్రపంచంలో 170 మిలియన్ కొత్త ఉద్యోగాలు సృష్టించబడగా, 92 మిలియన్ ఉద్యోగాలు కోల్పోవడమవుతుందని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ (డబ్లుఇఎఫ్) నివేదిక వెల్లడించింది. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారతీయ కంపెనీలు ప్రపంచాన్ని అధిగమించేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఎఐ, రోబోటిక్స్, ఎనర్జీ టెక్నాలజీ వంటి రంగాల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. 35% భారతీయ కంపెనీలు సెమీకండక్టర్లు, కంప్యూటింగ్ టెక్నాలజీ, తమ వ్యాపారాన్ని పూర్తిగా మార్చగలవని విశ్వసిస్తున్నాయి. 21శాతం కంపెనీలు క్యాంటం, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీలే ముఖ్యమైనవిగా భావిస్తున్నాయి. దేశంలో బిగ్‌డేటా, ఎఐ, మెషిన్‌లెర్నింగ్, సైబర్ నిర్వహణ వంటి ఉద్యోగాలు దేశంలో వృద్ధి చెందే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారత దేశంలోని ఐటి రంగం ప్రస్తుతం 5.4 మిలియన్ మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. 2030 నాటికి ఈ సంఖ్యను 10 మిలియన్ వరకు రెట్టింపు చేయాలన్న టార్గెట్ ఉండగా, కేవలం 7.5 మిలియన్ వరకే సాధించగలమని ఆయా రంగ నిపుణులు చెబుతున్నారు. దీనికి కారణం ఎఐ విస్తరించడం వల్ల ఇప్పుడున్న ఉద్యోగాలు పోతాయన్న భయం వెంటాడుతుండడమే.ఐటి రంగం ఏటా 58 శాతం వరకు నిదానంగా వృద్ధి చెందుతుందని, 2027 సంవత్సరం నాటికి 6.2 మిలియన్ నుంచి 6.8 మిలియన్ ఉద్యోగాలు కల్పిస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఈ వృద్ధి అంతా డిజిటల్ సాంకేతికత వైపు దూసుకెళ్తోంది. ఎఐ, క్లౌడ్ కంప్యూటింగ్, ఆటోమేషన్ తదితర సాంకేతిక ప్రక్రియలు పారిశ్రామిక, వాణిజ్య సంస్థల ప్రోత్సాహంతో విస్తరిస్తున్నాయి. ఇది వరకటి 10 మిలియన్ ఉద్యోగాల టార్గెట్‌ను 7.5 మిలియన్ ఉద్యోగాలకు సవరించినప్పటికీ, ఉద్యోగాల రాశి కన్నా నైపుణ్యం, నాణ్యతలకు పట్టం కడుతున్నారు.

ఎఐ, ఆటోమేషన్ వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు ఉద్యోగాల నియామక ప్రక్రియలను క్రమబద్ధం చేస్తున్నాయి. ఈ మార్పులు, అత్యంత విలువైన సాంకేతిక సేవలు, నూతన ఆవిష్కరణల వైపు దేశాన్ని ముందుకు నడిపిస్తున్నాయి. ఈ ఆధునిక సాంకేతిక నైపుణ్య ప్రక్రియలను అందిపుచ్చుకోగలిగితేనే ఇప్పుడు ఉద్యోగాలు లభిస్తాయి. ఈ మేరకు ఉద్యోగ అవకాశాలు 80% వరకు సాంకేతిక నిపుణులతో 2025 26 నాటికి 20% వరకు పెరుగుతాయని ఐటి రంగ వర్గాలు పేర్కొంటున్నాయి. అత్యంత ఆధునిక సాంకేతికతల వల్ల 2030 నాటికి దేశంలో 150 బిలియన్ డాలర్ల వరకు ఆర్థిక ప్రయోజనం సిద్ధిస్తుందని అంచనా వేస్తున్నారు. జనరేటివ్ ఎఐ వంటి సాంకేతికతలే ఐటి రంగంలో 2030 నాటికి రెండు మిలియన్ల వరకు కొత్త ఉద్యోగాలను సృష్టిస్తాయని నివేదికల వల్ల తెలుస్తోంది.

దేశంలో ప్రస్తుతం 1700 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (జిసిసి) ఉన్నాయి. వీటి వల్ల 1.9 మిలియన్ మంది ఉద్యోగాలు పొందుతున్నారు. 2030 నాటికి గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల సంఖ్య 2200 వరకు చేరుకుంటుందని, వాటి ద్వారా 2.5 మిలియన్ నుంచి 2.8 మిలియన్ వరకు ఉద్యోగాలు లభించే అవకాశాలు ఉన్నాయని ఐటి నిపుణులు చెబుతున్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు అనేవి ఎదురవుతున్న సవాళ్లకు అనుగుణంగా అనేక రకాల వ్యూహాత్మక విధులను నిర్వహించడానికి బహుళజాతి సంస్థలు స్థాపించే కేంద్రాలు. ఆవిష్కరణ కార్యక్రమాలు, పరిశోధనలు, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ పరివర్తన కార్యక్రమాలను వేగవంతం చేయడం, వనరుల వినియోగాన్ని పెంచడం తదితర విధులను ఈ కేంద్రాలు నిర్వహిస్తుంటాయి. ఐటి రంగంలో ఒప్పందం ప్రకారం ఉద్యోగులను నియమించుకునే విధానంలో 43.5% డిమాండ్‌తో బెంగళూరు కేంద్ర స్థానంగా ఉన్నప్పటికీ, 13.4% డిమాండ్‌తో రెండో అత్యధిక స్థానంలో హైదరాబాద్ ఉంది. ఈ ఉద్యోగాల కల్పనలో విద్యార్హతల కన్నా సాంకేతిక నైపుణ్యమే కీలక పాత్ర వహిస్తోందన్నది ఉద్యోగార్థులు గమనించవలసిన కీలకాంశం.

# జగన్ కి నో చాన్స్ అంటున్న పవన్... గేమ్ ప్లాన్ అదేనా?





ఏపీలో అన్ని ప్రధాన పార్టీలూ అధికారంలో ఉన్నాయి. టీడీపీ జనసేన బీజేపీ కలసి కూటమి కట్టాయి. ఈ మూడు పార్టీల ప్రభుత్వం రాజ్యం చేస్తోంది. ఇక విపక్షంలో చూస్తే కాంగ్రెస్ వామపక్షాలు ఉన్నా పెద్దగా ఉనికి చాటుకోవడం లేదు. అయిదేళ్ల పాటు అధికారంలో ఉన్న వైసీపీ మాత్రమే టోటల్ గా విపక్ష రాజకీయ మైదానంలో గేమ్ ఆడుతోంది. / టీడీపీ కూటమిలో వ్యతిరేకత ఏమైనా వస్తే గుత్తమొత్తంగా అందుకునేందుకు వైసీపీ సిద్ధంగా ఉంది. 2024 ఎన్నికల్లో పవన్ చేసినది ఏంటి అంటే వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వకుండా వ్యూహ రచన చేయడం. అంటే అన్ని ప్రధాన పార్టీలను ఆయన కలపడం. దాని వల్ల వైసీపీకి రాజకీయంగా పెద్ద దెబ్బ పడిపోయింది. 57 శాతం ఓటు బ్యాంక్ టీడీపీ కూటమి పరం అయింది. అలా బంపర్ విక్టరీ దక్కింది. ఇదిలా ఉంటే అదే వ్యూహం ఇపుడు వైసీపీకి వరంగా మారుతోంది అని అంటున్నారు. ఎందుకంటే అన్ని పార్టీలూ అధికారంలో ఉంటే వైసీపీ కోరకుండానే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలే చాన్స్ ఉండదు. ఏకైన విపక్షం వైసీపీ కావడమే అందుకు కారణం. దాంతోనే వైసీపీ కూడా ధీమాగా ఉంది. జగన్ కూడా తన పార్టీ అనుచరులకు అదే చెబుతూ వస్తున్నారు కూటమి పట్ల వ్యతిరేకత ఆరు నెలలలోనే వచ్చింది. ఇది మరింత పెరిగి పెద్దది అయితే 2029 ఎన్నికల్లో వైసీపీకి తిరుగు ఉండదని ఆయన ధైర్యం నూరిపోస్తున్నారు. %రూశ్రీంశీ =ఘుం% - సెల్ఫీ తీసుకుంటూ వెనక్కి నడుస్తూ 5గురు చనిపోయారు అయితే టీడీపీ కూటమిలో ఉన్న జనసేన మాత్రం జగన్ కి సోలోగా ఆ చాన్స్ ఇచ్చేది లేదంటోంది. అందుకే పవన్ ప్రభుత్వంలో ఉంటూ కూడా ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శలు చేస్తున్నారు. గతంలో ఏపీలో వరసగా కొన్ని సంఘటనలు జరిగినపుడు లా అండ్ ఆర్డర్ విషయంలో పవన్ బిగ్గరగా మాట్లాడారు. తద్వారా ఆయన ప్రభుత్వం సరిద్దుకునేలా వ్యవహరించారు అని అంటున్నారు. అదే సమయంలో విపక్షం పాత్ర వైసీపీ కంటే పవనే ప్రభుత్వంలో ఉంటూ కూడా బాగా పోషించారు అని కూడా అంతా అంటూ వచ్చారు. అదే విధంగా ఆయన తరచూ అధికార వర్గాలను హెచ్చరిస్తున్నారు. పాలనా పరంగా తప్పులు చేయవద్దు అని సూచిస్తున్నారు ఇపుడు తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో సైతం పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. మొదట ఆయన ఏపీ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పారు. అలాగే టీటీడీ తరపున క్షమాపణలు చెప్పించేలా చూసారు. అధికారులు కూడా అలెర్ట్ గా ఉండాలని గట్టి సందేశం పంపించారు. అదే సమయంలో ఆయన కాసింత ఘాటుగానే మట్లాడారు, బాధితుల పక్షాన ఆయన ఆవేదనను వినిపించారు. వారి కన్నీటి కథలు చూసి కరిగిపోయాను అంటూ ఒక ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉంటూ కూడా ఆయన పోలీసు వ్యవస్థ లోపాలను కూడా ఎత్తి చూపారు తాను ఇటువంటిది సహించేది లేదని కూడా ఆయన ఒక స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. ఈ విధంగా పవన్ మాట్లాడడం వల్ల విపక్ష వైసీపీకి చాన్స్ లేకుండా చేశారు అని అంటున్నారు. కూటమి ప్రభుత్వంలో ఆయన ఉంటున్నా సమయం వచ్చినపుడు ప్రజా కోణంలో నుంచి ప్రజాపక్షంగా ఆయన మాట్లాడుతున్న తీరుతో బాధ్యతను చాటుకుంటున్నారు ఆ విధంగా ఆయన విపక్షానికి ఎక్కడా చాన్స్ లేకుండా చేస్తున్నారు. నిజానికి తిరుమల తొక్కిసలాట ఉదంతం జాతీయ స్థాయిలో హైలెట్ అయింది. దానికి చంద్రబాబు సీఎం గా తీసుకున్న చర్యలతో పాటు పవన్ కళ్యాణ్ పూర్తిగా భక్తుల పక్షాన నిలిచి మాట్లాడిన దాంతో మొత్తం పెద్ద ఇష్యూ కూడా చాలా వరకూ ప్రభావం తగ్గిపోయింది. ఒక విధంగా పవన్ నిర్మాణాత్మక మిత్ర పక్షంగా అదే సమయంలో ఒకింత ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ వైసీపీ వాయిస్ ఎక్కడా బయటకు రాకుండా అడ్డుకుంటున్నరని అంటున్నారు. ఈ గేమ్ ప్లాన్ తో పవన్ సక్సెస్ అవుతున్నారని అంటున్నారు. మరి ఇపుడు వైసీపీ ఏమి చేయాలో ఆలోచించుకోవాల్సి ఉందని అంటున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన.. ఎప్పటి నుంచి అంటే..?




సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో ఆకస్మిక పర్యటనలు, తనిఖీలకు సిద్ధమవుతున్నారు. ఈనెల 26 నుంచి ఆకస్మిక తనిఖీలను చేపడతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం నిర్వహించిన కలెక్టర్ సమావేశంలో ఈ మేరకు ఆయన తన నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ తనిఖీల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని రేవంత్ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అలసత్వాన్ని ప్రదర్శించిన అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఈ ఆకస్మిక తనిఖీలకు సంబంధించిన సమాచారాన్ని క్షేత్రస్థాయిలోని అధికారులకు తెలియజేయాలని కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి అధికారులకు తగిన సూచనలు సలహాలు ఇవ్వాలని స్పష్టం చేశారు. నిరుపేదల సంక్షేమంతోపాటు రాష్ట్ర అభివృద్ధి తనకు రెండు కళ్ళు అని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి.. ప్రజా ప్రభుత్వం అన్న విషయాన్ని అధికారులు గుర్తుంచుకొని అందుకు అనుగుణంగా నడుచుకోవాలని వెల్లడించారు. బాధ్యతతో వ్యవహరించి ప్రజల నమ్మకాన్ని పొందాలని అధికారులకు రేవంత్ సూచించారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారుల ప్రభుత్వానికి ప్రతినిధులు అన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ అధికారుల పనితీరు మెరుగ్గా ఉంటే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, ఈ మేరకు అధికారులు నడుచుకోవాలన్నారు. రాష్ట్రంలో సోషియో - ఎకనామిక్, ఎడ్యుకేషనల్, ఎంప్లాయిమెంట్, పొలిటికల్, కుల గణనకు సంబంధించిన సర్వేను విజయవంతంగా నిర్వహించిన కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. ఈనెల 26 నుంచి చేపట్టనున్న క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా అనేక అంశాలను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించే అవకాశం ఉంది. ఐఏఎస్ అధికారులు, ఐపీఎస్ అధికారులు ప్రభుత్వ వసతి గృహాలను సందర్శించి ఆ రాత్రి అక్కడే నిద్రించేలా చూడాలని ఆదేశించారు. రైతు భరోసా పథకం అమలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ పథకానికి సంబంధించి కీలకమైన ఆదేశాలను సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు అందించారు. ఈ పథకాలన్నింటినీ సీఎం రేవంత్ రెడ్డి ఈనెల 26న ప్రారంభించనున్నారు. గణతంత్ర దినోత్సవానికి ప్రత్యేకత ఉందని, 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ఘనంగా నిర్వహించేలా అధికారులకు సీఎం ఆదేశాలను జారీ చేశారు. రైతు భరోసా పథకంలో భాగంగా అధికారు12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించనున్నారు. వ్యవసాయ కూలీలకు కూడా 12,000 ఆర్థిక సహాయాన్ని అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు మరో కీలకమైన ఆదేశాన్ని జారీ చేశారు. గ్రామ సభలను నిర్వహించి లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని పేర్కొన్నారు. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో కూడా వార్డు స్థాయిలో ఈ తరహా నిర్వహించాలని ఆదేశించారు.



## జవహర్ నగర్ మెగా హెల్త్ క్యాంప్‌లో పాల్గొన్న మేయర్ శాంతి కోటేష్ గౌడ్




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని గబ్బిలాల పేటలో కలనీ లో శ్రీ బాలాజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మేయర్ శాంతి కోటేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శ్రీ బాలాజీ హాస్పిటల్ వారు అందిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకొని మెరుగైన ఆరోగ్యం పొందాలని కోరారు. హాస్పిటల్ ప్రతినిధులు, మల్లేష్, కొమురయ్య, శీను, రాజు, శ్రీదేవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మెగా హెల్త్ క్యాంప్‌లో వైద్య సేవలు, నిరుపేదలకు వైద్య అవకాశాలను అందించడం, సమాజంలో ఆరోగ్య సంబంధిత అవగాహనను పెంచడం వంటి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## స్వామి వివేకానంద జీవితాన్ని నేటి ప్రతి ఒక్క యువత అధ్యయనం చేయాలి...

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్



నిజామాబాద్ ప్రతినిధి : స్వామి వివేకానంద జీవనాన్ని, సాహిత్యాన్ని నేటి యువత అధ్యయనం చేయాలని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ అన్నారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని బార్ సమావేశపు హాల్ లో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో ఆయన స్వామిజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. భారతీయ ఆధ్యాత్మిక, సాంస్కృతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడని తెలిపారు. స్వామిజీ స్వరూపమే ఒక సందేశమని,ఆయన ఆహార్యం,మాట,శరీరం,జ్ఞానం, వినయం, నేటి యువత స్ఫూర్తిగా తీసుకుని అడుగులు వేయాలని జగన్ కోరారు. స్వామిజీ యువతకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి పుస్తకాలు, ప్రసంగాలు చేశారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు పెండెం రాజు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుభేదార్,న్యాయవాదులు ఆశా నారాయణ, పడిగెల వెంకటేష్ విఘ్నేష్ ,పులి జైపాల్, అరేటి నారాయణ, రణదీశ్,సుజీత్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని గాజుల పెట్ లో గల స్వామి వివేకానంద విగ్రహానికి బార్ అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు నివాళులు అర్పించారు.

## మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ అంతిమ యాత్ర పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి



: : మెదక్ జిల్లా,నార్సింగి మండల కేంద్రమైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ శనివారం రోజున, వెల్ లెన్స్ హాస్పిటల్ లో రాత్రి చికిత్స పొందుతూ మరణించారు. దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాస్పిటల్ లో వారి కుటుంబాన్ని కలిసి డాక్టర్లతో మాట్లాడి వారి పార్థివ దేహాన్ని నార్సింగి కి తరలించారు. ఈరోజు అంత్యక్రియలు సందర్భంగా నార్సింగి గ్రామానికీ వచ్చి వారి కుటుంబాన్ని పరామర్శించి తదనంతరం అంత్యక్రియలో పాల్గొని, వారి పార్తివదేహానికి కాంగ్రెస్ పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కొనియాడారు.

## క్రీడా రత్నానికి ఘన సన్మానం!



: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, తాళ్లగొమ్మూరు :- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లోని తాళ్లగొమ్మూరు అంగ న్వాడీ టీచర్ గా పని చేస్తున్న కోయగూడెం పంచాయతీలోని కణితి కృష్ణవేణి జనవరి 4వ తారీఖు మరియు 5వ తారీఖు జరిగిన తెలంగాణ స్టేట్ లెవెల్ మాస్టర్ అథ్లెటిక్స్ లో లాంగ్ జంప్ లో సెకండ్ ప్రైజ్ సాధించిన సందర్భంగా మరియు 200 మీటర్స్ లో సెకండ్ ప్రైజ్, 100 మీటర్స్ లో థర్డ్ ప్లేస్, 400 మరియు 100 మీటర్స్ రిలేలో విశేష ప్రతిభ కనబరిచి పథకాలు సాధించడమే కాకుండా, త్వరలో కేరళలో జరగనున్న నేషనల్స్ లో కూడా ఎంపిక అవ్వడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఈరోజు కోయగూడెం పంచాయతీ మాజీసర్పంచ్ రామలక్ష్మి, గ్రామ పెద్దలు, యూత్ మరియు కోయగూడెం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. అలాగే భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని కోరుకుంటూ ఆశీర్వదించడం జరిగింది.

## కంది రమణమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు : : - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, రెడ్డి పాలెం రామాలయం వీధికి చెందిన ఐటీసీ కార్మికులు ఐ.ఎన్.టి.యు.సి. మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్మోహన్ రెడ్డి సతీమణి కంది రమణమ్మ ఈనెల 11వ తేదీన అనారోగ్యంతో మృతి చెందారు . ఈ విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ రోజు వారి నివాసానికి వెళ్లి రమణమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి అగ్ర నేత ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక ఎమ్మెల్యే పాయం!





: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు :- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండల పర్యటనలలో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు సమక్షంలో ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ శనివారం సెలవు అయినప్పటికీ సంక్రాంతి వేడుకలు ఎలా నిర్వర్తించారు..??

భోగిమంటల్లో విద్యార్థినికి తీవ్ర గాయాలైన ఇప్పటివరకు పట్టించుకోని విద్యాశాఖ..

కేసు నమోదైన ఇప్పటివరకు పాఠశాల యాజమాన్యం పై ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియపరచని పోలీస్ శాఖ..

అంతా గప్చుప్ గా నడుస్తున్న వ్యవహారం






నిజామాబాద్ ప్రతినిధి (అరుణ ప్రభ న్యూస్)..: తెలుగువారి సాంప్రదాయ పండుగ%శ్రీశీ% ఒకటైన సంక్రాంతి పండుగను చిన్న పెద్ద అనే తేడా లేకుండా కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకునే పండగలో అతిపెద్ద పండుగ మకర సంక్రాంతి అయితే నిజామాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం అది రెండవ శనివారం రోజున ప్రభుత్వ నిబంధన ప్రకారం సెలవు దినం రోజున ఓ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల సంక్రాంతి సంబరాలు నిర్వహించి ఓ చిన్నారి కి భోగి మంటల్లో కనీసం విషయ పరిజ్ఞానం లేకుండా ఆ పాఠశాలలో పనిచేసే టీచర్ భోగి మంటల్లో పెట్రోల్ పోయడంతో ఎగిసి పడిన మంట చిన్నారి కాళ్లకు తీవ్ర గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి కుటుంబ సభ్యుల్లో పండగల సందర్భంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. అయినప్పటికీ స్కూల్ యాజమాన్యం కానీ, జిల్లా విద్యాశాఖ గాని ఇప్పటివరకు సదరు పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది. అసలు సెలవు దినం రోజున పాఠశాలను ఏ విధంగా ఏ నియమంతో తెరిచి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు అనేది అంటూ పట్టడం లేదు. ఇదిలా ఉండగా సంఘటన జరిగి 24 గంటలు గడుస్తున్న స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ విషయంపై ఫిర్యాదు అంది కేసు నమోదయిన ఇప్పటివరకు స్కూలు యాజమాన్యం పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. మొత్తం మీద ఈ వ్యవహారం చూస్తే అంతా గప్చుప్ గా స్కూల్ యాజమాన్యం, జిల్లా విద్యాశాఖ కలిపే పోలీసులను మభ్యపెడుతున్నారా లేక వేరే ఇతర కారణాలు ఉన్నాయా అనేది అంతుచిక్కడం లేదు. ఇదిలా ఉండగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో రెండు కాళ్లకు తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతున్న చిన్నారి తనకు కాళ్లు తిరిగి వస్తాయా లేవా.. మళ్లీ పూర్వంలో తన స్నేహితులతో కలిసి ఆడుకుంటాను లేదోనని తనలో తాను కుమిలిపోతుంది. ఈ విషయంలో బాలిక తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన, ఫిర్యాదు చేసినప్పటికీ కూడా కనీసం స్కూల్ యాజమాన్యం బాలికకు అవసరమయ్యే వైద్య చికిత్సలకు ఆర్థిక సాయం అందిస్తామని ఇప్పటివరకు ప్రకటించకపోవడం శోచనీయం.



## రేవంత్ పై ఎమ్మెల్సీ కవిత వివాదాస్పద వ్యాఖ్యలు

### రేవంత్ లో ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్నాయని వ్యాఖ్యలు



నిజామాబాద్ ప్రతినిధి : సీఎం రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి తనలో ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్నట్లుగానే రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనలో మైనారిటీలు సంతృప్తిగా లేరని ఆమె పేర్కొన్నారు. సారంగపూర్ సమీపంలో జరుగుతున్న తబ్లిగి జమాతే కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల హామీల్లో భాగంగా చేవెళ్లలో ప్రకటించిన మైనారిటీ డిక్లరేషన్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు మైనారిటీల సంక్షేమం కోసం బడ్జెట్‌లో రూ.3వేల కోట్లకు గాను కేవలం రూ.700 కోట్లే ఖర్చు చేశారని పేర్కొన్నారు. దీనిని బట్టి రేవంత్‌రెడ్డి మైనారిటీలపై ఎంతశ్రద్ధ ఉందో తెలుస్తోందన్నారు. కేసీఆర్ హయాంలో మత ఘర్షణలు లేవని, రేవంత్‌రెడ్డి పాలనలో లెక్కలేనన్ని ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే మైనారిటీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ దాదన్న గారి విఠల్ రావు, బోధన్ నియోజకవర్గ ఇన్చార్జి ఆయేషా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## యూసఫ్ మెమోరియల్ క్రికెట్ కప్ 2025 ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు : :- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బూర్గంపాడు యూసఫ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన యూసఫ్ మెమోరియల్ క్రికెట్ కప్ 2025 బూర్గంపాడు క్రికెట్ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటే శ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈరోజు క్రికెట్ పోటీలు ఇంత ఘనంగా నిర్వ హించడానికి ముందుకు వచ్చిన బూర్గంపాడు యూత్ సభ్యులకు అభినందనలు తెలియ జేశారు. అనంతరం ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని, ఎమ్మెల్యే పాయం క్రికెట్ ఆడి టోర్నమెంట్ ని ప్రారంభించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే పోటీలలో ప్రతి ఒక్కరు గెలుపే ధ్యేయంగా, స్నేహపూర్వకంగా పాల్గొనాలని సూచించారు. క్రీడల వల్ల మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండవచ్చని, యువత చెడు మార్గంలో వెళ్లకుండా విద్య, క్రీడలపై దృష్టి సాధించాలని తెలియజేశారు. ఒక గొప్ప స్నేహితుడిని కోల్పోయి, ఆ స్నేహితుడి యొక్క పేరుపై అనేక మంచి కార్యక్రమాలు చేస్తున్న బూర్గంపాడు యూత్ సభ్యులను అభినందించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ కి ప్రైజ్ స్పాన్సర్ చేసిన సభ్యులను అభినందించారు. అనంతరం ఏఐసిసి అగ్రనేత ప్రియాంక గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వనిపేంటీ చెన్నారెడ్డి పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం : రెడ్డి పాలెం రామాలయం వీధి కి చెందిన వనిపేంటీ చెన్నారెడ్డి గుండెపోటుతో మృతి చందన ఈ విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈరోజు వారి నివాసానికి వెళ్లి చెన్నారెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వరి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి బూర్గంపాడు మండల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మొగిలిగిద్దకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక..!

### జనవరి 31న ప్రభుత్వ పాఠశాలకు వస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్న ప్రొఫెసర్ హరగోపాల్



షాద్ నగర్ :రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామ ప్రభుత్వ పాఠశాలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శిస్తున్నారని ప్రొఫెసర్ హరగోపాల్ తదితర గ్రామస్తులు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మొగలిగిద్ద గ్రామానికి చెందిన ప్రొఫెసర్ హరగోపాల్ తో పాటు డాక్టర్ రవీందర్ రెడ్డి,దయాసాగర్ తదితర గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా మొగిలిగిద్ద గ్రామం పాఠశాలను ప్రారంభించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఉత్సవాలను ప్రారంభించడానికి స్థానికులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్పందిస్తూ తన పర్యటనకు కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు.అదేవిధంగా స్కిల్ సెంటర్ లాంటివి మంజూరు చేస్తానని సంబంధిత రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి తో ముఖ్యమంత్రి మాట్లాడినట్లు తెలిపారు.అదేవిధంగా తన పర్యటనకు కావలసిన ఏర్పాట్లు అన్ని చూసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయంతో మొగిలిగిద్ద గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ హరగోపాల్ తో పాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రవీందర్ రెడ్డి,మల్లికార్జున,అప్ప చార్టెడ్ అకౌంటెంట్ దయాసాగర్,అమృత్ సాగర్, భవాని,శంకర్,రాకల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన పట్లోళ్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు గారు నారాయణఖేడ్



నారాయణఖేడ్ నియోజకవర్గం(**అరుణ ప్రభ న్యూస్** ) : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే గారి నివాసం ఈరోజు సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికి చెందిన నివాసి ఇది జ్ఞానేశ్వర్ %జవీ=ఖీ% చెక్కు 60000రూ మరియు గైని లక్ష్మయ్య %జవీ=ఖీ% 60000రూ మరియు జెక్కుల ప్రవీణ్ %జవీ=ఖీ% 23000 రూ మరియు కుమ్మరి సాయిలు %జవీ=ఖీ% 25000 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందించిన డాక్టర్ పట్లోళ్ల.సంజీవ రెడ్డి శాసనసభ్యులు గారు మరియు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు యాదవ రెడ్డి మాజీ సర్పంచ్, నారా గౌడ్, సంగమేశ్వర సెట్,తదితరులు పాల్గొన్నారు

## PKR క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం చేసిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



: సందర్భంగా ఈరోజు నాగల్ గిద్ద మండల కరస్ గుత్తి గ్రామంలో యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు %జూంతీ% టీమ్ సభ్యుల ఆధ్వర్యంలో ఈరోజు క్రికెట్ టోర్నమెంట్ లాంఛనంగా ఆడి ప్రారభించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి గారు..ఈ సందర్బంగా %జూఎతీ% గారు ఈ సందర్భంగా యువకులతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడి శుభాకాంక్షలు తెలియజేశారు.. %ూఎతీ% గారు మాట్లాడుతూ ఆటలో గెలుపు ఓటములు సహజం అని తెలిపారు. ఓటమి అనేది రేపటి గెలుపుకు నాంది అని తెలియజేశారు. %ూంతీ% టీమ్ సభ్యులు యువత అందరికి స్ఫూర్తి ఇస్తూ క్రీడాకారులకు ప్రోత్సహించాలని వారు తెలిపారు .. అనంతరం మండలం నాయకులు తాజా మాజీ సర్పంచ్ గుండెరావ్ పాటిల్.అనిల్ పాటిల్.%ఘుఎం% చేర్మెన్ శ్రీకాంత్. వైస్ చేర్మెన్ అంజి రెడ్డి. మాజీ ఎంపీటీసీ పండరి నాథ్ రావ్. నారాయణ్ జాదవ్. శ్రీకాంత్ స్వామి.యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు.సచిన్ పాటిల్ శివరాజ్. ఆకాష్.పవన్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి.రహీమ్ జ్యోతిపూలె రాష్ట్ర అధ్యక్షులు. రూప్ సింగ్ మాజీ జడ్పీటీసీ.లక్ష్మణ్ జైస్వాల్ . కాంగ్రెస్ నాయకులు గ్రామ యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు .

## ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు ప్రతినియోగం చేసుకోవాలి

## నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ (అ)మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన గౌరవ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



నారాయణఖేడ్ నియోజకవర్గం(**అరుణ ప్రభ న్యూస్** ) : శంకరంపేట్ మండల పరిధిలోని గల వివిధ గ్రామాలకు చెందిన %జవీ=ఖీ% లబ్దిదారులకు చెక్కులు పంపిణి చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అందరూ రాజీవ్ ఆరోగ్యశ్రీ ని వినియోగించుకోవాలని ప్రతి ఒకరు గవర్నమెంట్ హాస్పిటల్ లో ట్రీట్మెంట్ చేపించుకోవాలని మా ఈ ప్రజా ప్రభుత్వంలో అత్యాధునిక పరికరాలు ఆసుపత్రిలో ఉన్నాయి అని తెలిపారు ప్రతి ఒకరికి రాజీవ్ ఆరోగ్యశ్రీ 1000000 రూపాయాల వరకు పేదల ట్రీట్మెంట్ కు ప్రభుత్వం అందిస్తుందని ఇట్టి పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మాజీ జడ్పీటీసీ సురేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్ ఎంపీటీసీ సంతు సెట్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ సంగమేశ్వర్ సెట్,చెందర్ అశోక్ రవీందర్ పటేల్,సుభాష్ సార్, సాయిలు, విట్టల్, అనంతరావు అంజిరెడ్డి,గోవిందరావు, పటేల్ సాయిలుమాడశెట్పల్లి మాజీ ఎంపీటీసీలు సాయి రెడ్డి, రాజు, అంజయ్య పటేల్, మండల్ యూత్ మండల్ అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, శేషిధర్ రెడ్డి, బద్దరం వెంకన్న,దండు మల్లేశం మహేష్, సాయిలు, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా స్వామి వివేకానంద గారి జయంతి వేడుకల్లో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ నియోజకవర్గం(**అరుణ ప్రభ న్యూస్** ) : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు అనంతరం ఎమ్మెల్యే గారు మున్సిపల్ కార్యాలయంలోని స్వామి వివేకానంద గారి విగ్రహానికి పూలమాలవేసి స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా వారికి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద గారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే గారు అన్నారు స్వామి వివేకానంద గారు మన దేశభక్తి గురించి మరియు దేశ సంస్కృతి గురించి అనేక ఇతర దేశాలలో మన దేశం గొప్పతనం గురించి ఎంతో చక్కగా వివరించారు వారి జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం గా మనం జరుపుకుంతున్నం అని ఎమ్మెల్యే గారు అన్నారు కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద రాజేష్ చౌహాన్, రామకృష్ణ, మాజిద్ నర్సింలు, కౌన్సిలర్లు,ఆకాశ్ రావు పాటిల్ మనుర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మధుసూదన్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



నారాయణఖేడ్ నియోజకవర్గం(**అరుణ ప్రభ న్యూస్** ) : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఈరోజు ప్రభుత్వ గురుకులాలలో కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,నారాయణఖేడ్ గురుకుల ప్రధానోపాధ్యాయులు లింగా రెడ్డి, నల్ల వాగు ప్రధాన, ఉపాధ్యాయులు తిరుపతయ్య. తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంటపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

మాజీ సర్పంచ్ పోచమోని పార్వతమ్మ జంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేసినా:మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్





షాద్ నగర్(అరుణ ప్రభ న్యూస్):వివేకానంద స్వామి చూపించిన మార్గంలో యువత ప్రయాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తెలిపారు.ఆదివారం స్వామి వివేకానంద జయంతి వేడుక సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ పోచమోని పార్వతమ్మ జంగయ్య యాదవ్ తనయుడు బిఆర్ఎస్ యువనాయకుడు పోచమోని రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో 70మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ..యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో వారిని ఆదర్శంగా తీసుకవాలని అన్నారు.అనంతరం మాజీ సర్పంచ్ పార్వతమ్మ సేవ కార్యక్రమాలను ప్రశంశించి వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేయడం చేశారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు రమేష్ యాదవ్,మండల అధ్యక్షులు మురళిదర్ రెడ్డి,గ్రామ నాయకులు మాజి ఉప సర్పంచ్ పద్మ,మాజీ వార్డు సభ్యులు గిరిజ,జంగయ్య యాదవ్,మల్లేష్ బైకని,అనేమోని యాదయ్య,కొండల్ రెడ్డి,మహేందర్,అనేమోని మల్లేష్,శ్రీనివాస్,శ్రీశైలం,అంజాద్ ఖాన్,మండల నాయకులు లక్ష్మి నారాయణ గౌడ్,జమాల్ ఖాన్,యాదగిరి రావ్,వెంకట్ రెడ్డి,అంజి రెడ్డి,జగత్ రెడ్డి,భూపాల్ రెడ్డి,మురళిమోహన్,గ్రామ యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సంక్రాతి పండుగకి ఊరికెళ్తున్నారా... జాగ్రత్త పోలీస్ వారి సూచనలు పాటించండి...

సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళు _న్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి...

స్వీయ రక్షణ కు ఇంట్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిది...

ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే స్థానిక పోలీసులకి, డయాల్ 100 కి సమాచారం అందించాలి...

బూర్గంపాడు పోలీసు వారి హెచ్చరిక...

ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు బూర్గంపాడు ఎస్ఐ రాజేష్...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం(**అరుణ ప్రభ న్యూస్** ) : సంక్రాతి పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల,కాలనీ, అపార్టుమెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజేష్ ఓ ప్రకటనలో తెలిపారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఈ సమయం లో బూర్గంపాడు పరిధిలోనీ ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరించగలరు అని తెలిపారు.

**బూర్గంపాడు ప్రజలకు పోలీసుల సూచనలు:**

ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోండి. లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోండి. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు తమతో పాటే తీసుకెళ్లాలి.సెలవుల్లో బయటికి వెళుతున్నప్పుడు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉండే తాళం, సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ను ఏర్పాటు చేసుకోండం మంచిది.తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం.మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్/ సెక్యూరిటీ గార్డ్/ సర్వెంట్ గా నియమించుకోవాలి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్/ ప్రత్యేక్షంగా చూసుకొవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కట్టిన వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చుమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్థులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. ఈ పండుగకి దూర ప్రాంతాల నుంచి బంధువులు స్నేహితులు అందరూ వచ్చేవారు సరదా కోసం ఇక్కడ గోదావరి నది చెరువులో బావులు కుంటలు ఎంత లోతు ఉంటాయో తెలియదు ఈత కొట్టడానికి వెళుతూ ఉంటారు వారిని జాగ్రత్తగా స్థానికంగా ఉండేవారే వారికి ఇక్కడ పరిస్థితులు వివరించాలి లేని పక్షంలో జరగరానిది ఏదైనా జరిగితే పండుగ దినాలలో విషాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి ప్రజలందరూ గమనించగలరు. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుంది ఎస్ఐ రాజేష్ తెలిపారు..

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గారు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు



నారాయణఖేడ్ నియోజకవర్గం(**అరుణ ప్రభ న్యూస్** ) : నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే గారి నివాసంలో ఈరోజు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా కార్యకర్త మధ్యలో నిర్వహించిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మరియు వారి సోదరులుపట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గారు మరియు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు గారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, వివేకానంద రాజేష్, మాజిద్ రామకృష్ణ,నర్సింలు, కౌన్సిలర్లు, తహేర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు,పండరి రెడ్డి ముంతాజ్ సెట్,మాణిక్యం,మాజీ ఎంపీటీసీ లు, శ్రీకాంత్ %జూఖఎం% చైర్మెన్,దిగంబర్ రెడ్డి, గుండె రావు పాటిల్ మాజీ సర్పంచ్ లు,జీవుల నాయక్ మాజీ ఎంపీపీ,శ్రీమతి భవాని మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు,సిద్దా రెడ్డి యూత్ కాంగ్రెస్ %అఎ% నియోజకవర్గ అధ్యక్షులు, బి .రాజు యూత్ కాంగ్రెస్ నాయకులు,ఆకాశరావు పాటిల్ మనుర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,శంకర్ ముదిరాజ్, దిల్ ధర్ ఖాన్,కిషన్ నాయక్,శంకర్ నాయక్,శ్రీనివాస్ నాయక్,వగ్గు శంకర్, సంగ్రామ్ నాయక్,దుర్గయ్య, నెహ్రూ నాయక్,పెద్ద సాయిలు, చందర్ రావు,వీరన్న,పండరి,తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## సంగెం గ్రామంలో నేడు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ సీజన్ 8

క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నందారం అశోక్ యాదవ్



షాద్ నగర్ (అరుణ ప్రభ న్యూస్ ): గ్రామాలలో యువకులను ప్రోత్సహించాలి విద్య వల్ల వినయం లభిస్తుందని క్రీడల వల్ల శరీరక దారుఢ్యం తోపాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని షాద్ నగర్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నందారం అశోక్ యాదవ్ తెలిపారు.కేశంపేట్ మండలం సంగెం గ్రామంలో ఎస్పీఎల్ ప్రీమియర్ లీగ్ సీజన్ 8 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం క్రీడల వలన క్రీడాకారులు మధ్య సామాజిక అవగాహనతో క్రీడాకారులలో స్ఫూర్తి మెరుగవుతుందన్నారు.క్రీడలతో జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో గుర్తింపు వస్తుందని బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నందారం అశోక్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందారం అశోక్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు గ్రామాలలో క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగినప్పుడే గెలుపు సాధ్యపడుతుందని తెలిపారు.ఈ గ్రామానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరు క్రీడాకారులకు అండగా నిలవాలని,వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని కోరారు.ప్రతిభ ఉన్న క్రీడాకారులకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సహా పరిచి..క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు,పేపర్ శివ,అనిల్ కుమార్ గౌడ్,సలీం,వంశీ గౌడ్,శ్రీనివాస్,షకీల్,వహీద్,రాజు, అమర్,మహేందర్,శ్రీశైలం,నర్సింహులు,శేఖర్,రమేష్,బాలు,మహేష్,గ్రామ యువకులు,నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలో రక్తదాన్న శిబిరంలో రక్తం దానం:ఆల్ కాలనీ ఫెరిడేషన్ ఆఫ్ బిజెఎంసి ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు



రాజేంద్రనగర్ (అరుణ ప్రభ న్యూస్):స్వామి వివేకానంద స్ఫూర్తితో యావత్ దేశంలోని యువత మంచి మార్గాలతో ముందుకు సాగుతూ దేశానికి మంచి గుర్తింపు తెచ్చే విధంగా ఎదగాలని ఆల్ కాలనీ ఫెరిడేషన్ ఆఫ్ బిజెఎంసి ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు తెలిపారు.ఆదివారం వివేకానంద స్వామి162వ జయంతిని పురస్కరించుకొని కిస్మత్పూర్ గ్రామంలో రక్తదానం శిబిరం శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని రక్తదానం చేయడం జరిగింది అన్నారు.అనంతరం ఆయనతోపాటు యువత రక్తదానం శిబిరంలో తాము సమాజ సేవకై రక్తదానం చేయడం జరుగుతుందని సూచించారు అన్నారు.

## వివేకానందుడికి ఘనంగా జయంతి వేడుకలు చేసిన :శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్



రాజేంద్రనగర్(అరుణ ప్రభ న్యూస్):నేటితరం యువతకు వివేకానంద స్వామి సూక్తులు ఎంతో అవసరమని శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మాలిక్ తెలిపారు.ఆదివారం స్వామి వివేకానంద స్వామి 162వ జయంతి సందర్భంగా కిస్మత్పూర్ లోని విగ్రహనికి పూల మాల వేసి ఘనంగా నువ్వు అలా అర్పించిన పెండ్యాల సాయి మల్లిక్.ఈ కార్యక్రమంలో రాహుల్,సుజీత్,దినేష్,లక్ష్మణ్,సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, సోలిపేట సతీష్ రెడ్డి



(**అరుణ ప్రభ న్యూస్** ) : సిద్దిపేట జిల్లా, తొగుట మండలం, జప్తిలింగారెడ్డి పల్లి గ్రామంలో మల్లన్న జాతర సందర్భంగా, మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సోలిపేట సతీష్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## తాళ్ల గోమ్మూరులో అంగరంగ వైభవంగా

# సంక్రాంతి ముగ్గుల పోటీలు



(**అరుణ ప్రభ న్యూస్** ) : సంక్రాంతి అంటేనే ముగ్గులు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, సన్నాయిలు, హరిదాసులు... ఇవే కదా తెలుగువారి సాంప్రదాయ సంబరాలు. ఈ సంబరాలు తమ గ్రామ పంచాయతీలో కూడా ఎందుకు చేసుకోకూడదు? అసలే తెలుగింటి ఆడపడుచులకు ఇష్టమైన ముగ్గులు పండగ. అందుకొరకు తమ గ్రామ పంచాయతీలోని ఆడపడుచులకు తాళ్లగొమ్మూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు తేజావత్ రాము (మంగీలాల్) ఆదివారం ఉదయం తాళ్ల గొమ్మూరు సత్యనారాయణ స్వామి ఫంక్షన్ హాల్ గ్రౌండ్ నందు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొన్నవారు అందంగా, ఆకర్షణీయంగా, చూపరులను ఆకట్టుకునేలా ముగ్గులు వేసి అందరి ప్రశంసలను అందుకున్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పినపాక బి బ్లాక్ అధ్యక్షులు బెల్లంకొండ వాసుదేవరావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి లేడా సాంబశివరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెల్లంకొండ ప్రసాద్, పాటి నారాయణ రెడ్డి, జట్టంగి లాలు, కంది నరేష్, భదవత్ బద్రు, తెలుగుదేశం పార్టీ పినపాక నియోజక వర్గ మహిళా నాయకురాలు తాతా మాధవీ లత, కంటి రమేష్, దాసరి గోపాల్ రావు, అనుముల లక్ష్మణ్, తాళ్ళగొమ్మురు %స్త్రఎ% యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా పార్టీ బలోపేతంలో మీ పాత్ర వెలకట్టలేనిది

చౌదరిగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో యువ నాయకులు వై.మురళీకృష్ణ యాదవ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి



షాద్ నగర్ (అరుణ ప్రభ న్యూస్):ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకుంటామని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. మురళీకృష్ణ యాదవ్ అన్నారు.ఆదివారం జిల్లేడు చౌదరిగూడ మండలంలోని ఎదిర గ్రామంలో నిర్వహించిన మండల నాయకుల,కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.కెసిఆర్ పాలనలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలపై క్షేత్రస్థాయిలో విస్తృత చర్చ జరగాలని,నేటి కాంగ్రెస్ పాలనలో ప్రజల పక్షాన నిలుస్తూ,ఎప్పటికప్పుడు ప్రభుత్వ పనితీరును ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని విషయాన్ని గ్రహించాలని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల్లో మన పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందుకు కృషి చేయాలని కోరారు.అధికార పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడవలసిన అవసరం లేదని అన్నారు.రాజకీయాలలో గెలుపు,ఓటములు సహజమైన విషయాన్ని ప్రతి కార్యకర్త గ్రహించాలని కోరారు.బీఆర్ఎస్ పార్టీ బలోపేతంలో చౌదర్ గూడ మండల నాయకుల,కార్యకర్తల పాత్ర వెలకట్టలేనిదని కొనియాడారు.అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి ఏడాది గడుస్తున్నా కార్యకర్తల్లో ఉత్సాహం తగ్గలేదని తెలిపారు.పార్టీకి అండగా నిలవడం చాలా సంతోషకరమని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంకాయల నారాయణరెడ్డి,మండల అధ్యక్షుడు హఫీజ్,నాయకులు రాములు,సత్య ప్రమోద్,బాబురావు,వెంకటేష్, కొండి యాదయ్య,జబ్బార్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,వివిధ గ్రామాల బీఆర్ఎస్ శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ. బి మహేష్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్



శివంపేట (**అరుణ ప్రభ న్యూస్** ) : మెదక్ జిల్లా, శివంపేట మండలంలోని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే సుదర్శన్ గౌడ్, హైదరాబాద్లోని గాంధీ భవనంలో తెలంగాణ పిసిసి అధ్యక్షులు. ఎమ్మెల్సీ బి మహేష్ గౌను కలుసుకొని చాలు వాళ్ళతో ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే సుదర్శన్ గౌడ్ ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఆటలతో పాటు చదువు ఎంతో ముఖ్యమని మెదక్ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసిన్ రెడ్డి. పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డిలు.




శివంపేట (అరుణ ప్రభ న్యూస్ ) : పాటల తో పాటు చదువు కూడా ఎంతో ముఖ్యమని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్. సుహాసిన్ రెడ్డి పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డిలో ఉన్నారు శివంపేట మండలంలోని శభాష్ పల్లి గ్రామంలో వాలీబాల్ పోటీల్లో. ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వము క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని గ్రామీణ విద్యార్థులు కూడా ఆటల్లో మగువ చూపవలసిన అవసరం ఉన్నదని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి ఆంజనేయులు గౌడ్ పులిమామిడి నవీన్ కుమార్ గుప్తా బోయిని రవీందర్ యాదవ్ గౌరీ శంకర్ వారాల గణేష్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు పాల్గొన్నారు




# క్రీడల పోటీలు శారీరక,మానసిక పురోగతికి ఓ వేదిక:మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**కాకునూరు,ఇప్పలపల్లి గ్రామాల్లో క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన:మాజీ ఎమ్మెల్యే అంజయ్య**



షాద్ నగర్ (అరుణ ప్రభ న్యూస్):యువత క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతూ దేశవాళీ క్రీడల్లో రాణించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తెలిపారు.ఆదివారం సాంస్కృతిక,శారీరక,మానసిక పురోగతికి ఒక గొప్ప వేదిక లాంటివి అని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.ఆదివారం కేశంపేట మండలం కాకునూరు,ఇప్పలపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు.ఈ పోటీలు క్రీడా నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే కాకుండా,జట్టు స్ఫూర్తిని పెంపొందించడంలో దోహద పడతాయని చెప్పారు.వివిధ ప్రాంతాలు,సంస్కృతుల మధ్య స్నేహాన్ని ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు.క్రీడలతో శారీరక ఆరోగ్యం,మానసిక శక్తి పెరుగుతుందన,వివిధ దేశాల,ప్రాంతాల ప్రజల మధ్య స్నేహం,ఆత్మీయత పెరుగుతుందని చెప్పారు.క్రీడల పోటీలు ఆ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తేవడంతో పాటు ప్రజల్లో ఐక్యతను పెంచడం,పోటీ తత్వాన్ని పెంపొందించడంలో తోడ్పడతాయని అన్నారు.ఈ తరహా పోటీలు క్రీడాకారుల జీవితానికి గొప్ప అవకాశాలు అందిస్తాయిని అన్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంత యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువుల్లో రాణించాలని తెలిపారు.ప్రతి ఒక్కరికి సామాజిక స్పృహ ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి,మాజీ ఎంపీటీసీ రమాదేవి కోటేశ్వర్,మాజీ సర్పంచులు ఆంజనేయులు,విష్ణు,నాయకులు యాదగిరి రావు,జంగారెడ్డి,భూపాల్ రెడ్డి,జమాల్ ఖాన్,జగన్మోహన్,మురళీ,వెంకటేష్,రామకృష్ణ,శ్రీను,శ్రీకాంత్,గ్రామస్థులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలి

లేబర్ కార్డుల పంపిణీలో:జై స్వరాజ్ పార్టీ కేఎస్ఆర్ గౌడ



రాజేంద్రనగర్ (అరుణ ప్రభ న్యూస్):భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం సొంతింటి కల సాకారం చేయాలని,ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో ప్రథమ ప్రాధాన్యం వారికి ఇవ్వాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు.అలాగే ఫోర్త్ సిటీ నిర్మాణం,ప్రభుత్వ కాంట్రాక్టులు,పనుల్లో స్థానిక అసంఘటిత కార్మికులకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.భవన నిర్మాణ కార్మికులు,అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం పది రోజుల పని దినాలు కల్పించాలని కేఎస్ఆర్ గౌడ అన్నారు.హైదరాబాద్లోని మెట్టుగూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కేఎస్ఆర్ గౌడ మాట్లాడారు.భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కమిషన్ ఇచ్చే కార్డులను జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గోలుకొండ రత్నం ఇప్పటికే వేలాది మందికి ఇప్పించారు.తెలంగాణలో ఉన్న భవన నిర్మాణ కార్మికుల అందరికి లేబర్ కార్డులు ఇప్పించే పని చేపట్టామని,కార్డులు కావాల్సిన వారు తమను సంప్రదించాలని రత్నం అన్నారు.ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్,జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు మంతపురం శ్రీను,భవన నిర్మాణ కార్మికులు మంతపురం రమేష్,బెజ్గం సోమయ్య,బోరుగడ్డ జయరాజ్,ఎస్.కె.సల్మాన్,మంతపురం మంజుల,ఎస్.రాజు,పసుల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రజల కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతగానో దోహదపడుతుందని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి. పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డిలు



శివంపేట (అరుణ ప్రభ న్యూస్ ) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేదవారికి అందించే అందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయవలసిన అవసరం ఉన్నదని జిల్లా గ్రంథాలయా సంస్థ చైర్మన్ రెడ్డి సుహాసిన్ రెడ్డి. పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు శివంపేట మండలంలోని రత్నాపూర్. దొంతి గుండ్లపల్లి ఉసిరిక పల్లి శివంపేట రత్నాపూర్ చండి తిమ్మాపూర్. శభాష్ పల్లి గ్రామాల్లోనూ ప్రభుత్వం ద్వారా మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వారు లబ్ధిదారులకు పంపిణీ చేశారు కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం పని చేస్తుందని వారి అభివృద్ధి ముఖ్యంగా లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వారు చెప్పారు గత ప్రభుత్వాలు పేద ప్రజలను పట్టించుకోలేదని వారు ఆరోపించారు అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి అందేటట్లు కూడా కృషి చేస్తుందని చెప్పారు పేదవారికి ఇల్లు లేని వారికి ఏదిరా మీ ఇంట్లో మంజూరు చేస్తున్న అని కూడా ఈ సందర్భంగా వారు చెప్పారుకాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పులిమామిడి నవీన్ కుమార్ గుప్త సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి బోయిని రవీందర్ యాదవ లక్ష్మీ కాంతారావు బోయిని రవీందర్ యాదవ్ వారాల గణేష్ అంజయ్య గౌరీ శంకర్ సురేందర్ రెడ్డి గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సంక్రాంతి సంబరాల మూలాలను మరవొద్దు

**ముప్పవరపు వెంకయ్యనాయుడు**

**భారతీయ సంస్కృతి పునరుజ్జీవనానికి కృషి చేద్దాం**

**మాతృభాషను ప్రేమిద్దాం ప్రకృతిని కాపాడుకుందాం**

**భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు**

**'ద వెన్యూ' ఫంక్షన్ హాల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు**

హైదరాబాద్: (అరుణ ప్రభ న్యూస్ ) : మన మూలాలను మరచిపోకూడదని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చెప్పారు. మన మూలాల్లో గొప్ప సంస్కృతి ఉందని, గొప్ప సామాజిక, ధార్మిక విలువలున్నాయని అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్ అజీజ్ నగర్ వద్ద ఉన్న 'ద వెన్యూ ఫంక్షన్ హాల్' లో స్వర్ణభారత్ ట్రస్ట్ నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కన్నతల్లిని, జన్మభూమిని, మాతృదేశాన్ని మరవకూడదు. మనం తెలుగువారం. తెలుగులోనే మాట్లాడుకుందాం. ఇంగ్లిష్ భాష నేర్చుకోవచ్చు, ఆ భాషలో మాట్లాడవచ్చు. కానీ ఇంగ్లిష్ వారిలా మారవద్దు. వారి సంస్కృతికి







బానిసలు కావద్దు." అని స్పష్టం చేశారు. పండగలు సమైక్యతా భావాన్ని బోధిస్తాయని వెంకయ్యనాయుడు చెప్పారు. సంక్రాంతి పండగ అంటే ప్రకృతిని పూజించే, ప్రకృతిని ఆరాధించే, ప్రకృతిని ప్రేమించే పండగ అని అన్నారు. "చీమలకు చక్కెర పెట్టి, పశువులకు దండం పెట్టే సంస్కృతి మనది. ఆ సంస్కృతిని మరవద్దు." అని సూచించారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే రోజే సంక్రాంతి అని, సూర్యుడే మన జీవితానికి వెలుగు అని వెంకయ్యనాయుడు చెప్పారు. "ఉదయం తలుపు తీయగానే సూర్యుడి కిరణాలతో ఇంట్లోకి వెలుగు వస్తుంది. అలాగే సూర్యుడితో మన జీవనం మమేకమయితే మన జీవితంలోకి వెలుగులు వస్తాయి. పిల్లలందరూ సూర్యోదయానికి పూర్వమే నిద్ర లేవడం అలవాటు చేసుకోవాలి. సూర్యరశ్మి వంటికి తగలాలి." అని చెప్పారు. అందరూ సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని, అప్పుడు అంతా మంచే జరుగుతుందని అన్నారు. " సంక్రాంతి సందర్భంగా మన ముందు తరాలకు





సంస్కృతీ సంప్రదాయాలను చేరవేసేందుకు, మన పెద్దల వైభవాన్ని తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ 10 అంశాల మీద దృష్టి పెట్టాలన్నది నా ఆకాంక్ష. 1. మన మూలాలకు తరలి వెళదాం. భారతీయ సంస్కృతి పునరుజ్జీవనానికి కృషి చేద్దాం. సేవా కార్యక్రమాల్లో పాల్గొందాం. 2. పాశ్చాత్య జీవనాన్ని అనుకరించటం మానుకుని, భారతీయులుగా జీవనం సాగిద్దాం. 3. ఆరోగ్యాన్ని కాపాడే మన సంప్రదాయ ఆహారమే తీసుకుందాం. 4. ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత పెంచి, రసాయనాల వాడకాన్ని విడనాడుదాం. 5. మన భారతీయ మాతృభాషలను గౌరవించి, ప్రోత్సహించి, మాతృభాషా పరిరక్షణకై ఉద్యమిద్దాం. 6. మన సంపన్నమైన సామాజిక వ్యవస్థను సమగ్ర రూపానికి తీసుకువచ్చిన కుటుంబ వ్యవస్థను కాపాడుకుందాం. 7. సంపదను పెంచుకుంటూ అందులో కాస్త ఇతరులతో పంచుకుందాం. 8. ప్రకృతిని ప్రేమిద్దాం. ప్రకృతితో కలిసి జీవిద్దాం. వ్యాయామం చేద్దాం. 9. మన ఆట, మన పాట, మన బాట, మన మాట, మన భాష, మన యాస, మన గోస, మన కట్టు, మన బొట్టు మరచిపోకుండా కాపాడుకుందాం. 10. మనము మన బాధ్యతలను, కర్తవ్యాలను, పనులను నిర్వర్తించి దేశ భవిష్యత్తుకు సహకరిద్దాం. "




అని సూచించారు. దఅంతకు ముందు తెలుగుదనం ఉట్టిపడేలా, పల్లె వాతావరణం కళ్లకు కట్టేలా ద వెన్యూ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను వెంకయ్యనాయుడు తన సతీమణి ఉషమ్మగారు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. హరిదాసు సంకీర్తనలు, భోగిమంటలు, గాలిపటాలతో ఆవరణ కళకళలాడింది.వెంకయ్యనాయుడు దంపతులు ఎంతో ఉత్సాహంతో గాలిపటాలను ఎగరవేశారు. పాతకాలపు మంచాలపై కుటుంబసభ్యులతో కలిసి కూర్చొని తాము పల్లెలో గడిపిన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. వ్యవసాయ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఎడ్లబండి, రోళ్లు, రోకళ్లు, తిరగలి తదితర ఉపకరణాల ప్రదర్శన ఆకట్టుకుంది. పల్లె సంస్కృతిని గుర్తు చేస్తూ చక్కటి ఏర్పాట్లు చేశారని ద వెన్యూ ఫంక్షన్ హాల్ యజమాని శ్రీ తుమ్మల సంపత్ ను అభినందించారు. ఈ సందర్భంగా సంక్రాంతి ప్రాశస్త్యాన్ని ఆధ్యాత్మిక, లౌకిక కోణంలో శతావధాని శ్రీ ఆముదాల మురళి వివరించారు.

తెలుగు జానపద వైభవాన్ని, సంక్రాంతి వైభవాన్ని కళ్ళకు కట్టేలా తమ గానము, జానపద నృత్య ప్రదర్శనతో డాక్టర్ లింగా శ్రీనివాస్ బృందం అలరించింది. తెలుగు పద్యగానంతో చిరంజీవి విష్ణుభట్ల కార్తీక్ అలరించాడు. స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీపావెంకట్ వందన సమర్పణ చేశారు. అంతకుముందు తుమ్మేటి రఘోత్తమ్ రెడ్డి , మరికొందరు రచనలతో రైతునేస్తం వారు ప్రచురించిన 'వందని వంటలు', రఘోత్తమరెడ్డిగారి 'మిద్దెతోట ' పుస్తకానికి హిందీ



అనువాదమైన 'బాగ్ వని' పుస్తకాలను వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. సంక్రాంతి సంబరాల్లో చేవెళ్ల ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర రెడ్డి, అనకాపల్లి ఎంపీ సి.ఎం.రమేశ్, ఆంధ్రప్రదేశ శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్, వై.ఎస్.చౌదరి, డీఆర్డీవో పూర్వఛైర్మన్ సతీశ్ రెడ్డి, ప్రముఖ చలనచిత్ర నటుడు బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి రోహిత్ పై ఫైరైన కాన్వెంట్ బిజెపి ఎమ్మెల్యే పంజా విజయ్ కుమార్



(అరుణ ప్రభ న్యూస్ ) : మెదక్ జిల్లా నిజాంపేట్ మండలం లోని గ్రామాలైన నస్కల్ రాంపూర్ నందగోకుల్ నగరం తండా గ్రామాల మీదుగా రోడ్లు అధ్వానంగా ఉన్న పట్టించుకోని ఎమ్మెల్యే రోహిత్, ఎమ్మెల్యే రోహిత్ మీరు డబ్బుల కోసమే అధికారంలోకి వచ్చారా..??? ప్రజలు ప్రాణాలు కోల్పోతున్న పట్టించుకోరా..??? నిలిచిపోయిన పనుల ప్రారంభానికి మోక్షమెప్పుడు..??? తెలంగాణ రాష్ట్రంలో జీఎస్టీ లాగా ఏఆర్ఆర్, మెదక్లో ఎఆర్ఆర్ ట్యాక్స్లు చెల్లిస్తేనే పనులకు మోక్షమా..? రెండో రోజుకు చేరిన రిలే నిరహార దీక్షలు బీజేపీ పార్టీ తరఫున పూర్తి మద్దతునిచ్చి దీక్షలో పాల్గొన్న పంజ విజయ్ కుమార్, భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కార్యాలయం - మెదక్ మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్. మీరు డబ్బుల కోసమే అధికారంలోకి వచ్చారా..??? రోడ్డు పనులు మధ్యలో నిలిచిపోయి ప్రజలు ప్రాణాలు కోల్పోయి, వారి కుటుంబాలు రోడ్డు పడుతుంటే చోద్యం చూస్తున్నారా అని నిజాంపేట్ మాజీ జెడ్పీటీసీ, మెదక్ బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పంజ విజయ్ కుమార్ స్థానిక ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు. నిజాంపేట్ మండల కేంద్రంలో మధ్యలో నిలిచిపోయిన రోడ్డు పనులను ప్రారంభించాలని పలు గ్రామాల ప్రజలు రిలే నిరహార దీక్షలు చేపట్టారు. కాగా ఆదివారం రిలే నిరహార దీక్షలు రెండో రోజుకు చేరుకొగా, పంజ విజయ్ కుమార్, దీక్షలో పాల్గొని భారతీయ జనతా పార్టీ తరఫున సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాంపేట్ మండల కేంద్రానికి వచ్చే గ్రామాలైన నస్కల్, రాంపూర్, నందగోకూల్, నగరంతండా గ్రామాల రోడ్డు పనులు మధ్యలో నిలిపివేయడం. దురదృష్టకరమన్నారు. అలాగే ఈ గ్రామాలకు వెళ్లాలంటే ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. ఉదయం పూట ఒక బస్సు సాయంత్రం ఒక బస్సు మాత్రమే వస్తాయి మిగతా టైం లో బస్సులు రావడం లేదు. బస్సు సౌకర్యం కూడా కల్పించాలి. రామయంపేట్ టు బీబీపేట్ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కనీసం ఆటో కైనా వెల్దామంటే ఆటో వాళ్ళు కుటుంబాలపై మట్టి కొట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వము ఎమ్మెల్యే కళ్ళు తెరవాలని డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వం హాయంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో భారీ ఎత్తున పాదయాత్ర చేయడంతో రూ. 24 కోట్లను రోడ్డు మరమ్మతుల కోసం కేటాయించిన విషయం ఆయన గుర్తు చేశారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నో రకాల పన్నులు విధించి ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం ఎందుకు పెట్టారో తెలియదు. దాంట్లో బస్సులో 100% శాతానికి 95% మహిళలే ఉంటున్నారు. మిగతా 5% శాతం పురుషులు మాత్రమే ఉంటున్నారు. దీనితో పాటు ఆర్టీసీ డ్రైవర్లకు కండక్టర్లకు కూడా చాలా ఇబ్బందికరంగా మారింది. అలాగే సిద్దిపేట నుండి మెదక్ వెళ్లాలన్న మెదక్ నుండి సిద్దిపేట వెళ్లాలన్న నాన్న తంటలు పడుతున్నారు. అయినా కానీ పట్టించుకోవడం లేదు అలాగే ఆటో డ్రైవర్ ల కుటుంబాలను రోడ్డు పడేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి కే దక్కిందన్నారు. రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ విషయం బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్, అర్ అండ్ బి ఈఈ దృష్టికి సైతం తీసుకెళ్తే బిల్లులు కడితేనే పనులు ప్రారంభమవుతాయని చెప్పడం దారుణమన్నారు. కాగా ఈ విషయాన్ని మెదక్ ఎంపీ, రఘునందర్ రావు. దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన అధికారులతో మాట్లాడితే తూతూమంత్రంగా ఒకరోజు మాత్రమే తాత్కలికంగా పనులు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జీఎస్టీ లాగా ఏఆర్ఆర్, మెదక్‌లో ఎఆర్ఆర్ ట్యాక్స్లు కడితేనే పనులకు మోక్షం లభిస్తుందా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నేరవేర్చడంతో పూర్తిగా విఫలమయ్యారని ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలుపుకోలేని ఎమ్మెల్యే మాకు అవసరం లేదని విమర్శించారు. ఖబడ్దార్ ఎమ్మెల్యే .మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఎన్నికల్లో సమయంలో మీరు ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుంటే ఇప్పటికైనా రాజీనామా చేసి మళ్లీ ఎలక్షన్లో నిలబడాలి. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. మధ్యలో నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలని లేకుంటే ఖబద్దార్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ప్రజలు మిమ్మల్లి నియోజకవర్గంలో తిరగకుండా చేస్తారన్నారు. ఏసీ రూముల్లో నుంచి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్. ప్రజల్లోకి వస్తేనే ప్రజా పాలన సాధ్యమన్నారు. కాగా ప్రభుత్వానికి ఎటువంటి ఆదాయం రాని చర్చికి కోట్లాది రూపాయలు నిధులు మంజురు చేసి, ప్రభుత్వానికి ఆదాయ వనరులు ఇచ్చే ఏడుపాయలను విస్మరించడంతో బీజేపీ తరఫున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తేనే సీఎం రేవంత్ రెడ్డి ఏడుపాయల పర్యటనలో రూ. 32 కోట్ల నిధులను కేటాయించారని, ఆ నిధులు సైతం పంచాయితీ రాజ్ శాఖ ద్వారానే కేటాయించారని, ఎండోమెంట్ ద్వారా కేటాయించలేదన్నారు. ఎమ్మెల్యేకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న నియోజకవర్గ సమస్యలను పరిష్కారించడంతో పాటు ఏడుపాయల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రానున్న శివరాత్రికి ఏడుపాయలకు భక్తులు భారీగా వస్తారని, భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. గతంలో మైనంపల్లి హన్మంతరావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే రామాయంపేట్ నియోజకవర్గం కోల్పోయిందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్. నిద్రమత్తులో నుంచి మెల్కొని ప్రజల సమస్యలను పరిష్కారించాలని, లేనిపక్షంలో బీజేపీ తరఫున గ్రామా గ్రామానా. ఇంటింటికి పాదయాత్రగా వెళ్లి ఎమ్మెల్యే వైఫల్యాలను వివరిస్తామన్నారు. ఈ దీక్షలో లింగం, సంజీవ్, దుర్గయ్య, మెట్టు లింగం, పాగాలా ఎల్లంయాదవ్, కమ్మరిపల్లి ఎల్లయ్య, నరేష్‌గౌడ్, వెంకట్ గౌడ్‌తో పాటు బీజేపీ నాయకులు శంకర్‌గౌడ్, వడ్ల శ్యాములు, బానుచందర్, ఎల్లగౌడ్, కార్తీక్, లక్ష్మన్ తదితరులున్నారు.



## స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు



**(అరుణ ప్రభ న్యూస్ ) :** మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుడి 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాజా మాజీ జెడ్పిటిసి పంజ విజయ్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుడు చూపిన మార్గంలో భారత దేశ యువత నడవాలని యువత సన్మార్గంలో నడిస్తేనే దేశం బాగుంటుందని, ఆయన ఆశయాలను పునికి పుచ్చుకొని దేశ పౌరులుగా మనము ప్రజలుగా ఆయన ఆశయాలు కనుగుణంగా నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చలిమేటి నరేందర్, సిద్ధారెడ్డి, మహంకాళి నరేష్ జిపి స్వామి, అబ్దుల్ పాషా, బండారు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు రిలే నిరాహార దీక్షలు

### పి యం, పార్టీ జిల్లా నాయకురాలు బాలమణి దీక్షస్థలికి వచ్చి సంఘీభావం



**(అరుణ ప్రభ న్యూస్ ) :** మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంగా నస్కల్ రోడ్డు నిర్మాణం చేయాలని రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. ఈ దీక్షలకు సి పి యం, పార్టీ జిల్లా నాయకురాలు బాలమణి దీక్షస్థలికి వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాంపేట నుండి నస్కల్, రాంపూర్, నందగోకులం, నగరం, చల్మెడ, మీదుగా వెళ్లే రోడ్డు పనులు గత ప్రభుత్వ వ్యాయామం లో ప్రారంభం చేసి మధ్యలో నిలిపివేయడం జరిగిందని ఈ రోడ్డు పని పూర్తిగాకపోవడంతో రోడ్ వెంబడి నిత్యం ప్రజలు వాహనాలు తీరుగుతు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ కాంగేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సంవత్సరం గడిచిన రోడ్డు పనులు ఒసే ఎత్తలేదని ఆమె ఎండెవ చేశారు. ఎన్నికల ముందు ఈశాన్యం గ్రామాలు గుర్తుకొస్తాయి కానీ అభివృద్ధి చేసే క్రమంలో గ్రామాలు కనపడవని ఆమె ఘాటుగా స్పందించారు. ఇకనైనా కాంట్రాక్ట్ గాని స్థానిక ఎమ్మెల్యే గాని తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించి ఈ గ్రామాలకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. లేనియెడల నాలుగు గ్రామాల మహిళలతో పెద్ద ఎత్తున నిరసన దీక్షలు చేసి రోడ్డుని దిబ్బంధం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, దుర్గయ్య, ఎల్లం యాదవ్, నవీన్, మెట్టులింగం, కొమ్మాటఎల్లయ్య, రాచకొండ నరసయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లీపూర్లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రెండు కుటుంబాలను పరామర్శించే సానుభూతి వ్యక్తం చేసి 20వేల రూపాయలు ఆర్థిక సాయం చేసిన మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా



శివంపేట **(అరుణ ప్రభ న్యూస్ ) :** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని అల్లిపూర్ గ్రామానికి చెందిన కమ్మరి దుర్గ ప్రసాద్. పిట్ల నాగరాజు నర్సాపూర్ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన పట్ల వారి కుటుంబాలను పరామర్శించే సానుభూతి వ్యక్తం చేసి ఒక కుటుంబానికి పదివేల రూపాయల చొప్పున 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి తన మానవత్వాన్ని మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా చాటుకున్నారు పేదల కోసం తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని వారికి భరోసా కల్పించారు వారి వెంట మాజీ సర్పంచ్ పిట్ల సుగుణ శ్రీనివాస్ రాములు లింగము తదితరులు ఉన్నారు

## బాధితులకు సీఎం రిలీఫ్ అండ్ చెక్కును పంపిణీ చేసిన లబ్ధిదారునికి అందజేసిన ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



శివంపేట **(అరుణ ప్రభ న్యూస్ ) :** శివంపేట మండలంలోని కొంతనపల్లి గ్రామానికి చెందిన అంజామా అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 51 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అందజేశారు ప్రభుత్వం సహాయతో మంజూరైన సీఎం రిలీఫ్ అండ్ చెక్కు వారికి అందజేసి పరామర్శించారు వారి వెంట మాజీ సర్పంచ్ గైనపేట శ్రీనివాస్ గౌడ్ సత్యం గౌడ్ నాయకులు ఉన్నారు

## వాలీబాల్ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసిన్ రెడ్డి. ప్రధాన పీసీసీ ఉపాధ్యక్షులు ఆవుల రాజిరెడ్డిలు.



శివంపేట **(అరుణ ప్రభ న్యూస్ ) :** క్రీడల్లో మంచి పదిప చాట వలసిన అవసరం ఉన్నదని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సుహాసిన్ రెడ్డి పిసిసి ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డిలు అన్నారు శివంపేట మండలంలోని శభాష్ పల్లి గ్రామంలో నిర్వహించిన చీడల పోటీల్లో గెలుపొందిన విజేతలకు భామూతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పి నవీన్ కుమార్ గుప్తా చింతల కర్ణాకర్ రెడ్డి బోయిని రవీందర్ యాదవ్ వారాల గణేష్ గౌరీ శంకర్ అంజయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## స్వామి వివేకానంద జయంతి వేడుకలు



పాలకుర్తి **(అరుణ ప్రభ న్యూస్ ) :** పాలకుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి జిల్లా అధికార ప్రతినిధి కడుదుల నిరంజన్ రెడ్డి.సీనియర్ నాయకులు కమ్మగాని శ్రీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ,ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ. స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతం చేయడంతో పాటు అమెరికా ఇంగ్లాండ్లో యోగ,వేదాంత శాస్త్రంలో తన ఉపన్యాసంల ద్వారా వాదనల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతనిది హిందూమత ప్రాశస్త్యం గురించి ఉపన్యాసంలు చేశారు, విదేశాల నుండి తిరిగివచ్చి రామకృష్ణ మఠం ఏర్పాటు చేసి భారత యువత కు దిశనిర్దేశం చేశాడు 39 ఏండ్ల వయసులోనే మరణించాడు అతను చేసిన సేవలను గుర్తింపుగా 1984లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవం గా ప్రకటించిందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, ఉపాధ్యక్షులు కమ్మగాని నగేష్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్,జిల్లా బీజేవైఎం కార్యదర్శి రానా ప్రతాప్, బూత్ అధ్యక్షులు బాధవత్ భాస్కర్, కన్నె సోమసత్తి, రాజు నాయకులు పాల్గొన్నారు..

# రంగురంగుల రంగవల్లులు

### సంస్కృతి సంప్రదాయాల హరివిల్లులు!!

### సారపాక సుందరయ్య కాలనీలో సంక్రాంతి సంబరాలు

### సిపిఐ వ్యవసాయ ఐద్వా మహిళల ఆధ్వర్యంలో

**(అరుణ ప్రభ న్యూస్ ) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సారపాక :- రంగురంగుల రంగవల్లులు, గొబ్బెమ్మలు, గాలిపటాలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరి దాసుల తత్వములు, పిండి వంటల ఘుమఘుమలు, కొత్త అల్లుళ్లు కోడళ్ళు మరియు కుటుంబ సభ్యులతో ఇల్లంతా కోలాహలం... ఇదే జరుగుతుంది ప్రతి ఇంట.. ఈ సంక్రాంతి పూట. ప్రస్తుత జీవన పరిస్థితులలో పల్లెలను విడిచి పట్టణాలకు వలస వెళ్లి, అక్కడి స్థిర నివాసం ఏర్పరచుకొని జీవనం సాగిస్తూ పల్లె వాసనలను మర్చిపోయిన వారు సైతం... నేడు వాటి విలువలను తెలుసుకొని, తమ సొంత గ్రామాలకు పయనం అవుతున్నారు. పల్లె సంస్కృతి సాంప్రదాయాలను తిరిగి ఆస్వాదించడానికి ఖర్చుకు సైతం వెనకాడక ఎన్నో ప్రయాసలకు ఓరుస్తూ అంతంత దూరాలు ప్రయాణిస్తున్నారంటే నిజంగా అభినందించదగ్గ విషయం. అలాంటి పల్లె సంస్కృతి సాంప్రదాయాలకు అత్యంత విలువనిస్తూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం, సారపాక గ్రామంలోని సుందరయ్య నగర్ లో ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. గత 13 సంవత్సరాలుగా ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని, పోటీ అంటే కేవలం గెలుపోవటములు కాదని, వాటి నుంచి నేర్చుకునే గుణపాఠాలని, పోటీ



తత్వం మనిషికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుస్తుందని ప్రసంగించిన వక్తులు పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్న ధరల వలన మన సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేసే పండగలను జరుపుకోలేకపోతున్నామని, వాటి విశిష్టతలను మన పిల్లలకు వివరించలేకపోతున్నామని పేర్కొన్నారు. అయినా, పల్లెల్లో ఇటువంటి పోటీ తత్వం కలిగిన కార్యక్రమాలతో పాటు, సంస్కృతి సాంప్రదాయాన్ని ప్రతిబింబించే వివిధ కార్యక్రమాలను చేపట్టడం ద్వారా వాటిని పరిరక్షించడమే కాకుండా, భావితరాలకు అందించిన వారమవుతామని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలను ప్రకటించారు. ప్రథమ బహుమతిని ఎ. సంధ్య, ద్వితీయ బహుమతిని రేపాకుల లక్ష్మి, తృతీయ బహుమతిని పి. శైలజ, కన్సోలేషన్ బహుమతులను అనిత, నిమ్మల పద్మ, ఉండేటి మంజుల గెలుచుకున్నారని ప్రకటించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులను తెలుగుదేశం పార్టీ పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ తాతా మాధవి లత స్పాన్సర్ చేయగా, మిగిలిన బహుమతులను బొల్లికొండ వీరభద్రం, షేక్ సజ్జు, మల్లె కృష్ణ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాసరావు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, ఐద్వా మహిళా సంఘం నాయకురాళ్లు లీలావతి, గౌతమి, నాగలక్ష్మి, పాపినేని సరోజిని, మహిళా సంఘం నాయకురాలు బోరగోల లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం మండల సభ్యురాలు షేక్ అబీద, సిఐటియు మండల సభ్యులు కనకం వెంకటేష్, సిపిఎం నాయకులు పి చంద్రరావు, సయ్యద్ హుస్సేన్, కవులూరి నాగమణి, కమటం మరియమ్మ, ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతి దాతలు ఖాతా మాధవి లత, బొల్లికొండ వీరభద్రం, మల్లి కృష్ణ, షేక్ సజ్జు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు

### అతిథి మర్యాదలు..ఆత్మీయ పలకరింపులు..

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.

### గురువులకు ఘన సన్మానం. కార్యక్రమానికి 5 వేల మంది హాజరు.



పినపాక నియోజకవర్గం ప్రతినిధి**(అరుణ ప్రభ న్యూస్ ) :** మండలంలోని ఏడూళ్ళ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గత 50 ఏళ్లలో ఆ పాఠశాలలో విద్యనభ్యసించి, హాజరైన వారికి పూర్వ విద్యార్థుల కార్య నిర్వాహక కమిటీ మర్యాదలు చేశారు. వచ్చినవారు ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకుని అలనాటి సంగతులను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ ఎస్ బ్రహ్మారెడ్డి మాట్లాడారు. జాతీయ స్థాయిలో అత్యున్నత సర్వీసుల్లో సేవలంది స్తున్న ఐఆర్ఎస్ లు రాయ వెంకటేశ్వర్ రెడ్డి, కంది ప్రవీణ్, జడ్పీ సీఈఓ గా విధులు నిర్వహిస్తున్న హరిహరనాథ్, ఎన్నారైలుగా స్థిరపడ్డ కంది విశ్వ భరత్ లతో పాటు, పలువురు వైద్యులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులుగా, వ్యాపార వేత్తలు, ప్రజా ప్రతినిధులుగా ఈ పాఠశాల నుంచి చదువుకుని మంచి ప్రయోజకులు గా తయారయ్యారన్నారు. అనంతరం ఐ ఆర్ ఎస్ లు రాయ వెంకటేశ్వర్ రెడ్డి, కంది ప్రవీణ్ లు మాట్లాడారు. ఈ పాఠశాల నుంచి ఎంతో మంది విద్యావంతులు అత్యున్నత స్థాయిలో ఉన్నారని, భవిష్యత్తులో భవిష్యత్తులో ఇంకా ఎందరో విద్యావంతులు తయారు కావాలనే సదాశయం తో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలకు శాశ్వత క్రీడా మైదానాన్ని కూడా కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల లో పని చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి సుమారు 5000 మంది హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు.

## మన్సూరాబాద్ పెద్ద చెరువులో ఓపెన్ జిమ్ ప్రారంభించిన: కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి



రంగారెడ్డి జిల్లా **(అరుణ ప్రభ న్యూస్ ) :** మన్సూరాబాద్ పెద్ద చెరువులో నూతనంగా ఏర్పాటు చేయబడ్డ ఓపెన్ జిమ్ ని స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి పెద్ద చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, చుట్టు పక్కన కాలనీ అధ్యక్షులు సభ్యులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు మన్సూరాబాద్ పెద్ద చెరువు అభివృద్ధిలో భాగంగా ఈ ఓపెన్ జిమ్ ని విజయవంతంగా ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉంది అని అలాగే పెద్ద చెరువులో రోజు రోజుకి పెరుగుతున్న వాకర్స్ ద్రుష్ట్యా మరోక ఓపెన్ జిమ్ ని కూడా అతి త్వరలో ఏర్పాటు చేయడము జరుగుచున్నదని తెలియచేసారు. మన్సూరాబాద్ పెద్ద చెరువులో ఇప్పటికే వాకింగ్ ట్రాక్ డెవలప్మెంట్ తో పాటు యోగా షెడ్, ఇప్పుడు ఓపెన్ జిమ్ అన్నీ అందుబాటులోకి రావటంతో మన్సూరాబాద్ ప్రజలు అందరు వీటిని సద్వినియోగం చేస్కోని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేమన్ రెడ్డి ,సభ్యులు, మధుర నగర్ అధ్యక్షులు భూపాల్ రెడ్డి, శ్రీ సరస్వతి నగర్ అధ్యక్షులు శేఖర్ రెడ్డి,శ్రీరామ హిల్స్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,వివిధ కాలనీల సభ్యులు పాల్గొన్నారు.

## పలు జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్న మేడ్చల్,మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

### మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.



**(అరుణ ప్రభ న్యూస్ ) :** మేడ్చల్ జిల్లా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, మాట్లాడుతూ యువత మొత్తం స్వామి వివేకానంద, అడుగుజాడల్లో నడవాలని కోరారు. మాజీ సీఎల్పీ నేత పి. జనార్ధన్ రెడ్డి, పి జే ఆర్, జయంతి సందర్భంగా మేడ్చల్ పట్టణంలో పి జే ఆర్, చిత్రపటానికి కార్యకర్తలతో కలిసి పూలమాల వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, మాట్లాడుతూ పీ జే ఆర్, లాంటి నాయకులు నిరంతరం పార్టీ అలాగే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చేయడం కోసం ఆయన నిరంతరం శ్రమించారని తెలియజేశారు. మేడ్చల్ మాజీ సర్పంచ్ రామన్నగారి రాజేశ్వర్ గౌడ్, (చిలుక రాజు) పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వెయ్యడం జరిగింది. అలాగే చిలక రాజు, జయంతి సందర్భంగా ఆయన కుమారుడు మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ మణికంఠ గౌడ్, తన తండ్రి జ్ఞాపకార్థం 3 ఫ్రీజర్లను మున్సిపల్ సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాలకు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, తో మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, పాటు మేడ్చల్ మండల మున్సిపల్ అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, వేముల శ్రీనివాస్, రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చీర్ల రమేష్, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి, ముదిరాజ్ గౌడవెల్లి మాజీ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, మున్సిపల్ కౌన్సిలర్లు కౌడే మహేష్ కురుమ, జాకెట్ దేవా, రామన్న గారి మణికంఠ గౌడ్, సీనియర్ నాయకులు నారెడ్డి రవీందర్ రెడ్డి, దుర్గం వెంకటేష్ మరి రాజశేఖర్ రెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు, సీనియర్ నాయకులు సద్ది సుదర్శన్ రెడ్డి, వినోద్ గౌడ్, ఎస్సీ సెల్ ఏ బ్లాక్ అధ్యక్షులు పానుగంటి మహేష్, గిర్మాపూర్ మాజీ సర్పంచ్ ముక్కెర అనంద్, మండల మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సల్ల వెంకటేష్ యాదవ్, మున్సిపల్ అధ్యక్షులు లవంగు రాకేష్, కాంగ్రెస్ నాయకులు మోనార్క్, నడికోపు రంజిత్, తదితర కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు

### వివేకానంద యువజన సంఘం మాజీ అధ్యక్షులు రాఘవ రెడ్డి



**(అరుణ ప్రభ న్యూస్ ) :** మేడ్చల్ జిల్లా మేడ్చల్ మున్సిపాలిటీ గిర్మాపూర్ లో స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు వివేకానంద యువజన సంఘం మాజీ అధ్యక్షులు రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గిర్మాపూర్ కౌన్సిలర్ వంగేటి లావణ్య హనుమంత్ రెడ్డి, మాజీ సర్పంచులు చీర్ల బాలప్ప, ముక్కెర ఆనంద్, మాజీ ఎంపీటీసీ వంగేటి రాజి రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు చీర్ల సత్యనారాయణ,చెల్కల బాల్ రెడ్డి,మామిండ్ల వేణు ,గుండ్ల బీరప్ప, నాయకులు బండి శ్రీనివాస్ గౌడ్, బొక్క జనార్ధన్ రెడ్డి, రామారం జనార్ధన్ రెడ్డి, చెల్కల అనిల్ రెడ్డి, బండి విష్ణు గౌడ్, బండి బాబు గౌడ్, వంగేటి మల్లారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గోరకంటి భిక్షపతి, పరశురాం రెడ్డి, బాబుల్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, నీరుడి ఎల్లయ్య, నాగేష్, వెంకటేష్, చీర్ల చంద్రశేఖర్, వంగేటి శ్రీనివాస్ రెడ్డి, భరత్, కేశవ్ రెడ్డి మరియు వివేకానంద యువజన సంఘం సభ్యులు అర్జున్, ప్రవీణ్, సోమశేఖర్, ముక్తార్ తదితరులు ఉన్నారు.

## ముస్తాబైన ఎల్లమ్మ తల్లి జాతర



పాలకుర్తి **(అరుణ ప్రభ న్యూస్ ) :** పాలకుర్తి మండల కేంద్రంలో బొమ్మెర ఎల్లమ్మ గడ్డ తండా గ్రామంలో ఆలేటి ఎల్లమ్మ తల్లి జాతర కోసం అంగర వైభవంగా జాతర పనులు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వి రెడ్డి మరియు పాలకుర్తి ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి సహాయ సహకారులతో సింగల్ ఫేస్ ట్రాన్స్ఫర్మర్ మంజూరు చేయడం జరిగింది సహకారంతో పనులు వైభవంగా సాగుతున్నాయి సహకారంతో ట్రాన్స్ ఫారం బిగించడం జరిగింది. ఈ పనులను పాలకుర్తి ఎస్ ఐ దూలం పవన్ పవన్ కుమార్ , పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ పనులను పరిశీలించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, మండల నాయకులు జలగం కుమార్ ,కార్పోతుల శ్రీనివాస్,గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని సురేష్ ,మాజీ సర్పంచ్ జలగం నాగభూషణం, మార్కెట్ డైరెక్టర్ బానోత్ రమేష్ ,సీనియర్ నాయకులు పెందుంట వెంకట చారి, సుడిగాల యాకయ్య ,శివరాత్రి కొమురయ్య, మాదరాజు యాకయ్య ,కుంట శ్రీనివాస్ ,మంద మల్లయ్య ,జుట్టబోయిన నరసింహ, యూత్ నాయకులు కొండ శ్రీను , జంపాల అనిల్ ,ఉడుత నరేష్ తదితరులు పాల్గొన్నారు



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి**(అరుణ ప్రభ న్యూస్ ) :** మండలంలోనిమైలారం గ్రామానికి చెందిన ఈర్లయాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి(బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు) బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు సురేందర్ నాయక్, లేతకుల సుధాకర్ రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, ఆశ్రఫ్ పాషా, కోలా సంపత్, గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్ రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, ఎండీ యూసఫ్, బిక్షపతి, బాధ రవి,ఈర్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముత్తినేని సోమేశ్వరరావుకు ఘన స్వాగతం-అమెరికా పర్యటన విజయవంతం



తొర్రూరు(అరుణ ప్రభ న్యూస్ ) : అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకున్న కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి,సీనియర్ నేత ముత్తినేని సోమేశ్వర్ రావు కు ఆదివారం తొర్రూరు పట్టణంలో ఘన స్వాగతం లభించింది. హైదరా బాదులోని శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ముత్తినేని నేరుగా తొర్రూరుకు చేరుకున్నారు.పట్టణంలో సిద్ధార్థ హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం,పార్టీ శ్రేణులు,అభిమానులు ఘన స్వాగతం పలికారు.సిద్ధార్థ హై స్కూల్ కు చేరుకున్న ముత్తినేని ని పూలమాల,శాలువా తో ఘనంగా సత్కరించారు.రాజకీయ,సామాజిక సేవా కార్యక్రమాలు, విద్యార్థుల సంక్షేమంలో నిత్యం బిజీగా ఉండే ముత్తినేని విశ్రాంతి నిమిత్తం అమెరికాలో ఉండే కుటుంబ సభ్యులతో కలిసి సేదదీరెందుకు వెళ్లిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా ముత్తినేని సోమేశ్వర రావు మాట్లాడుతూ.... అమెరికా పర్యటన విజయవంతంగా ముగిసిందని,అక్కడికి వెళ్లి ఆ దేశ పరిస్థితులను క్షుణ్ణంగా అర్థం చేసుకున్నానని తెలిపారు. విదేశాలకు వెళ్లడం వల్ల ఎంతో నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.సొంత ప్రాంతానికి చేరుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

# భారతీయ యువతకు స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద

## ఏడిఎంఎస్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్



(అరుణ ప్రభ న్యూస్ ) : మరిపెడ మరిపెడ మండల కేంద్రంలోస్టార్ ఏజెన్సీ యజమాని షేక్ రహీముద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎడిఎంఎస్ విద్యుత్ ఛార్జింగ్ ద్విచక్ర వాహనాల షోరూంను డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ ప్రారంభించారు. అనంతరం డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలు వాహన వినియోగదారులను భయపెడుతున్నాయి, కావున విద్యుత్ ఛార్జింగ్ తో నడిచే వాహనాలు కొనుగోలు చేయడం వలన పర్యావరణం తో పాటు ఆర్థిక లాభం కూడా చేకూర్చుతుంది అన్నారు.విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసిన వారికి మన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఫీజు పూర్తి మినహాయింపు ఇస్తున్నదని, ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని విద్యుత్ వాహనాలు కొనుగోలు చేసి పర్యావరణహితానికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు నూకల అభినవ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మాజీ సర్పంచ్ పానుగోత్ రాంలాల్,మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, మాజీ సర్పంచ్ భానోత్ కృష్ణ నాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోత్ రవి నాయక్,మహమ్మద్ అఫ్జల్, పట్టణ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి అజీజ్, షేక్ అఫ్జల్, తొమ్మిదవ వార్డ్ మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ జానీ,పాషా,కారంపుడి ఉపేందర్ ముదిరెడ్డి నరేష్ రెడ్డి, అలవాల ఉపేందర్ మండల యూత్ నాయకులు జాటోత్ సురేష్ నాయక్, బంక ప్రమోద్,సర్వర్ పాషా, సాజిద్ ఎండీ, బయ్య లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద:కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



రంగారెడ్డి జిల్లా (అరుణ ప్రభ న్యూస్ ) : ఎల్బీనగర్ నియోజకవర్గం అని మనసురాబాద్ డివిజన్ పరిధిలోస్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి నేతృత్వంలో మాన్సూరాబాద్ సహార రోడ్డు మార్గంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్దకు ముఖ్య అతిధులుగా ప్రధాన వక్త, మల్లికార్జున్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డివిచ్చేసి కార్పొరేటర్ తో కలిసి పూల మాలలు వేసి ఆయనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే కేవలం యువత వల్లే సాధ్యమవుతుందని వివేకానంద దృఢంగా నమ్మేవారని అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని గడపాలని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. అవినీతికి, అరాచకాలకు, అక్రమాలకు, సాంఘిక దురాచారాలకు యువత వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.యువతకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మన భారతదేశ ఔనత్యాన్ని స్వామి వివేకానంద ప్రపంచ దేశాలకు తన ప్రసంగాలతో మంత్రముగ్ధులను చేసి మన సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు గొప్పతనాన్ని చాటిచెప్పిన మహానుభావుడని నేటి ప్రపంచానికి కూడా వారి సూక్తులు ఎంతో ఆదర్శమని కొనియాడారు. అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకొని స్వామి వివేకానంద నామస్మరణలతో నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు హరీష్ రెడ్డి,విష్ణువర్ధన్ రాజు,భరత్ భూషణ్, పశుపతి,రామ్ రెడ్డి,శ్రీరామ్ రెడ్డి,ముత్యం రెడ్డి, యంజాల జగన్, రఘు,నవీన్,సిద్దు,మహిళా మణులు పద్మా రెడ్డి, సిహెచ్.మాధవి, గీతారెడ్డి,అనిత రెడ్డి,కవిత రెడ్డి, కె.మాధవి, జె.గీత రెడ్డి మరయు స్వామి వివేకానంద అభిమానులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్ ) : కేసముద్రం మండలం కల్వల గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2009-10 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థుల అపూర్వ కలయికను సంక్రాంతి పండుగ సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని అభ్యుదయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరవగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కొత్త జగన్మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాసికంటి శ్రీనివాస్, కోటేశ్వరరావు, అనురాధ తదితరులను గౌరవంగా సత్కరించారు.40 మంది విద్యార్థులలో కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరు ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని, విద్యా బుద్ధులు నేర్పి జీవితంలో ఉన్నత స్థానాలలో నిలిచేలా చేసిన ఉపాధ్యాయుల ఋణం తీర్చుకోలేనదని, ఉపాధ్యాయుల ఆకాంక్షల మేరకు సమాజంలో మంచి గుర్తింపు కలిగేలా నడుచుకుంటామని పూర్వ విద్యార్థులు తెలియజేశారు.ఈ అపూర్వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో విద్యార్థులు హరీష్, ముఖేష్, యాకన్న, అశ్విని, స్వప్న, అంజలి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వివేకానందని జయంతి వేడుకలు



తొర్రూర్ (అరుణ ప్రభ న్యూస్ ) : మానుకోట జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్వామి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని స్థానిక వివేకానంద విగ్రహానికి వివేకానంద యువజన సంఘం నిర్వాహకులు వజనేపల్లి అనిల్,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,జర్నలిస్టు ప్రతినిధి ఇమ్మడి రాంబాబు,వివిధ యువజన సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగృతము చేయడమే కాకుండా అమెరికా,ఇంగ్లాండ్ లలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా వేదాల ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి అతనికి ఉందని తెలుపుతూ గురువు కోరిక మేరకు అమెరికాకు వెళ్లి హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడని పేర్కొంటూ భారతదేశం యొక్క గొప్పతనం గురించి వివిధ దేశాలలో ప్రచురించిన ఘనత కేవలం స్వామి వివేకానందునికే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద



మహబూబాబాద్ అర్బన్ (అరుణ ప్రభ న్యూస్ ) : దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి శ్రీ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నేటి యువత అతనిని స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శంగా ఉండాలని స్వామి వివేకానంద వలనే భారతీయ సాంప్రదాయాలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న,కన్న జేరిపోతుల వెంకన్న గౌడ్,తేళ్ల శ్రీనివాస్,ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారులి

## ఘనంగా వివేకానందుడి జయంతి వేడుకలు

### శంతన్ రామరాజు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు





మహబూబాబాద్ అర్బన్ (అరుణ ప్రభ న్యూస్ ) : భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆదివారం నాడు స్థానిక వివేకానంద కూడలిలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు ధరంసోత్ నారాయణ్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన వీరిన్న ఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శంతన్ రామరాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ భాగవతం భక్తికుమార్గాన్ని, మహాభారతం లక్ష్యసాధనను బోధిస్తే ఆధునిక భారతావనిలో స్వామివివేకానంద యువతను కార్యోన్ముఖులను చేసేవాడన్నారు. రామానుజాచార్యుల తర్వాత సనాతన భారతీయ గొప్పదనాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామివివేకానంద అని కొనియాడారు. 1863లో ఇదేరోజున బెంగాల్ లో జన్మించిన వివేకానంద రామకృష్ణ పరమహంస శిష్యునిగా వేదాంత, యోగ, తత్వశాస్త్రాలతో సమాజంపై తనదైన ముద్ర వేసిన గొప్ప ఆధ్యాత్మికవేత్త అని అన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాల పట్ల, దేశంపట్ల, తల్లిదండ్రులపట్ల విధేయత కలగాలని ఉద్బోధించి యువతను సన్మార్గంలో పెట్టారన్నారు. భారతీయ సనాతన గొప్ప వారసత్వ సంపదను భావితరాలకు అందించిన జ్ఞాని అని శ్లాఘించారు. వందలాది సంవత్సరాలుగా విదేశీ దండయాత్రలో నిద్రాణస్థితిలో ఉన్న భారతదేశాన్ని జాగృతం చెయ్యడమే కాకుండా తన ప్రసంగాలూ, వాదనలతో తన దేశ ప్రాచీన జ్ఞానాన్ని ప్రజ్వరిల్లజేసిన ఘనత వివేకానందుడిదని అన్నారు. ప్రపంచానికి పూజారిగా అయిన భారతదేశాన్ని నిత్యం నిందించే పాశ్చాత్య దేశాల్లో, అమెరికా, తూర్పు ఆసియా దేశాల్లో తన ప్రసంగాల ద్వారా వారిచే కొనియాడబడి దేశ ఖ్యాతిని పెంచిన మహోన్నతుడు వివేకానందుడని ప్రశంసించారు. నేటి యువతకు వివేకానంద బోధనలు దిక్సూచి అని అన్నారు. వందేమాతరమనని నాలుక, భారతికి జైకొట్టని చేతులు, దేశం ఉన్నతి కోరని మేధస్సు వ్యర్థమని అట్టితనువు బ్రతికున్నా శవంతో సమానమని యువతకు ఉద్బోధించారు. తరతరాల ఈదేశ సంస్కృతిని సంహరించడానికి ఎన్నో శక్తులు ఎన్నో మార్గాల్లో విషం కక్కుతున్నాయనే నిజాన్ని ప్రతీ భారతీయుడు తెలుసుకోవాలన్నారు. మన దేశ పూర్వీకుల నిజమైన ఘనమైన చరిత్రను తిరిగి లిఖించుకోవాల్సిన సమయం సందర్భం వచ్చిందన్నారు. ధ్వంసమైన మన వారసత్వ సాంస్కృతిక సంపదను పునర్నిర్మించాలని పిలుపునిచ్చారు. జీవించింది కొద్దికాలమే అయినా తన ప్రతిభతో ప్రపంచాన్నే ప్రభావితం చేసిన స్వామి వివేకానంద 1902, జులై 4వ తేదీన బేలూరు మఠంలో ధ్యానంచేసేవాడన్నారు. అనంతరం భక్తులకు శుక్లయజుర్వేద సంస్కృత వ్యాకరణాన్ని ప్రవచించి తన 39ఏండ్ల వయస్సులో ధ్యానంలోనే మహాసమాధి చెందిన గొప్ప భారతమాత ముద్దుబిడ్డని అన్నారు. వివేకానంద భారతీయులకు సదా స్మరామి అని, ఆ మహనీయుని ఆశయసాధనకు ప్రతీ భారతీయుడు నడుంబిగించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండి సాయికిరణ్ నేత, గంద్రాతి మల్లేష్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపురంలో క్రికెట్ పోటీలు ప్రారంభం



తొర్రూరు (అరుణ ప్రభ న్యూస్) : మండలంలోని అమ్మాపురం గ్రామంలో సంక్రాంత్రి పండుగను పురస్కరించుకొని నేతాజీ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాట్ అధ్యక్షులు, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడ పోటీలను నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభను తీసేందుకు దోహదపడుతుందన్నారు .అంతేకాకుండా ప్రతి క్రీడాకారుడికి మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యవంతంగా ఉంటామన్నారు .ఈ కార్యక్రమంలో నేతాజీ యూత్ ప్రతినిధులు చంద్రశేఖర్, రవి, కుమార్, వెంకటేష్,రాంబాబు, అజయ్,నరేష్, మహేందర్ ,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

### ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులతో స్వామి వారినీ దర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు

### బ్రహ్మోత్సవాలు సందర్భంగా జాతర వచ్చే భక్తులకు కోసం అని రకాల వసతులు



హనుమకొండ(అరుణ ప్రభ) : ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐనవోలు మల్లికార్జున స్వామి-2025 బ్రహ్మోత్సవాల అంకురార్పణ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు టేస్కాబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తొలుత ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో వేద మంత్రాల నడుమ స్వాగతం పలికారు.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే,చైర్మన్,ఉత్సవ కమిటీ సభ్యులకు స్వామి కండువా కప్పి వేదమంత్రాలతో అందరినీ ఆశీర్వచనం అందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..శ్రీ ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శనం చేసుకుని ఉత్సవాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేశామని సిఎం రేవంత్ రెడ్డి,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సహకారంతో బ్రహ్మోత్సవాలకు అన్ని రకాల వసతులు కల్పిస్తూ ఉత్సవాలు సాఫీగా సాగేలా ముందుకు వెళ్తున్నామన్నారు.అనంతరం ఎమ్మెల్యే ఆలయ ఈవో కార్యాలయం నందు ఉత్సవ కమిటీ సభ్యులకు శాలువాలతో సత్కరించి ఉత్సవాల్లో పాల్గొనే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలకు వివరించి ఉత్సవాలు సాఫీగా సాగే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్ ధర్మకర్తలు ఆలయ ఈవో నాగేశ్వరరావు,ప్రజా ప్రతినిధులు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడువెంకటయ్య మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష డబ్బులు 1000 గొంతుల సభను విజయవంతం చేయడం



కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్): చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ చేలో హైదరాబాద్ ఫిబ్రవరి 7వ తారీఖున లక్ష డబ్బులు 1000 గొంతుల సభను విజయవంతం చేయడం కొరకు కేసముద్రం మండలం కేసముద్రంలో చైతన్ నగర్ కాలనీలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము నాగరాజు ఆధ్వర్యంలో డప్పుల ప్రదర్శన చేస్తూ ఊరు చాటింపు చేసి ఫిబ్రవరి 7వ తారీకు తప్పనిసరిగా అన్ని గ్రామాలలో . ఉన్న మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు మేధావులు ఉద్యోగస్తులు అందరూ కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కంటిపూడి అరుణ్ మాదిగ, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెపాక శంకర్ పిలుపునిచ్చారు. మరియు ఈనెల 17వ తారీకు మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ సన్నాహక సమావేశానికి వస్తున్నారు. కాబట్టి మాదిగ ప్రజలందరూ తప్పనిసరిగా హాజరుకావాలని విజ్ఞప్తి చేస్తూ 30 సంవత్సరాలుగా ఉద్యమం చేస్తున్న కూడా ఇప్పుదున్న బూర్జువ రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టడం లేదు. కాబట్టి లక్ష డప్పుల వెయ్యి గొంతుకల సభను విజయవంతం చేస్తే రాష్ట్ర ప్రభుత్వము తలవంచి వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెడుతుంది. కాబట్టి ప్రతి ఒక్క మాదిగ బిడ్డ సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల సహాయ కార్యదర్శి వలందాస్ శ్రీనాథ్, మండల సీనియర్ నాయకులు డీలర్ కొమ్ము వీరస్వామి మాదిగ, అంబేద్కర్ యువ సంఘం మండల అధ్యక్షులు వల్ల రవి, మాదిగ టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పందుల సంజీవ, ఎంపీటీసీ కొమ్ము స్వాతి, రాహుల్ మరియు గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వల్లందాస్ మహేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షులు పందుల శ్రీను మాదిగ, మామిళ్ల ప్రేమ్, పెండల రవికుమార్, వల్లందాస్ నవీన్, గ్రామ డప్పు కళాకారులు కొమ్ము సంజీవ, పెండల బన్నీ, కొమ్ము చరణ్, వద్దూరి సైదులు, గుడెల్లి సోమయ్య, వల్లందాస్ యశ్వంత్, వల్లందాస్ పండు, కొమ్ము మధు, గ్రామ పెద్దలు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండ పెల్లి గ్రామంలో వివేకానంద జయంతి





కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్): ఆదివారం స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా కోరుకొండ పెల్లి గ్రామంలో లయన్స్ క్లబ్ కేసముద్రం%ఱ తీఎదీఎఱ% వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా300 మందికి ఉచిత మధుమేహ బీపీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర రావు, క్లబ్ ప్రెసిడెంట్ మామిడి అశోక్, సెక్రటరీ లక్కాకుల సత్యనారాయణ, ఫాస్ట్ జెర్సీ ఎర్నం శ్రీరాములు, సభ్యులు శామకూరి, నరసయ్య, మదిపెద్ది వెంకటేష్, దాసరి స్రవంతి, %దీఎఱ% హెల్త్ న్యూట్రిషన్ అడ్వైజర్ %+% కృష్ణ,%జు% రామకృష్ణ న్యూట్రిషన్ షాప్ %=%మధుకర్, హెల్త్ అడ్వైజర్ జి సౌజన్య, %జష్ర% రాజేశ్వరి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్నేహమా మరువకు చిన్ననాటి స్మృతులు

### ప్రతి ఏడాది కలుసుకునే ఆనవాయితి ఓలం శ్రీనివాస్





(అరుణ ప్రభ న్యూస్):కేసముద్రం మండల కేంద్రంలో కేసముద్రం ఫ్రెండ్స్ అందరిని కూడా ప్రతి సంవత్సరం సంక్రాంతికి ముందు రోజు అందరిని ఒక చోటికి ఏర్పాటుచేసి అందరూ కలుసుకునే భాగ్యాన్ని కల్పించిన ఓలం శ్రీనివాస్. యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ సభ్యులందరూ వరంగల్ భద్రకాళి అమ్మవారి శేష వస్త్రాన్ని ప్రసాదాన్ని అందించి తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. భద్రకాళి దేవస్థానం మాజీ ధర్మకర్త టివీరన్న ఆధ్వర్యంలో అందరూ సభ్యులు శ్రీనివాస్ సన్మానించడం జరిగింది. హైదరాబాద్ నుండి వచ్చిన శివకుమార్, రాజబాబు, దుశాంత్, కృష్ణ, మారగాని కృష్ణ, లింగమూర్తి, శ్రీనివాస్, మారుతి, ప్రసాద్, భాస్కర్, ఆనంద్, తాజ్, బి వెంకటేశ్వర్లు, పురుషోత్తం, రవి, ఓలం రమేష్, ఓలం సతీష్, జై శ్రీధర్, ఈగ సత్తి, రావుల రమేష్, పొట్ల బత్తిని రవి, నవత శీను, బీచారా శ్రీధర్, రాజశేఖర్ రెడ్డి, కామేశ్వర రావుల, పరమేశ్వర్, అల్లం నాగేశ్వరరావు, ప్రేమ్, షబ్బీర్, వెంకటరమణ, లక్ష్మారెడ్డి, రామచందర్, వెంకటరమణ, సతీష్ ఓలం రమేష్, సాదిక్, సోమిరెడ్డి, జితేందర్, శ్రీనివాస్, రమేష్, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద 162వ, ఘనంగా జయంతి వేడుకలు

### బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట్ గౌరారం జగన్ గౌడ్.



(అరుణ ప్రభ న్యూస్):: మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామంలోని జై శ్రీరామ్ భారత్ మాత కి జై వందే మాతరం స్వామి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) సందర్భంగా ఎల్లంపేట్ లో వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు మారుతీ ముదిరాజ్ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ముఖ్య అతిధి గా బిజెపి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లంపేట్ గౌరారం జగన్ గౌడ్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో బిజెపి మేడ్చల్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ మరియు వివిధ పార్టీ ల నాయకులు మాజీ వార్డ్ సభ్యులు నిరుగంటి రమేష్ యాదవ్ రాజశేఖర్ ముదిరాజ్ వడ్ల స్వామి చారి లక్ష్మి నరసింహ గౌడ్ బిజెపి నాయకులు రమేశ్ ముదిరాజ్ బిజెపి మండల కార్యదర్శి మహేష్ గణేష్ మహేష్ గౌడ్

## ఐద్వా ఆధ్వర్యంలో తమ్మడపల్లి జి లో సంక్రాంతి ముగ్గుల పోటీ



జనగామ/జఫర్గఢ్(అరుణ ప్రభ న్యూస్): జనగామ జిల్లా జఫర్ఘడ్ మండలం తమ్మడపల్లి జి గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)మండల కార్యదర్శి రాపర్తి రజిత ఆధ్వర్యంలో కమిటీ సభ్యురాలు రాపర్తి లక్ష్మి ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబానా పాల్గొని మాట్లాడుతూ..నేటి ఆధునిక సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు.ముగ్గుల పోటీలో మహిళలు ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి కాంతులను అభ్యుదయ భావాలను తెలిపే విధంగా రంగు రంగుల ఆకర్షణీయమైన ముగ్గులు వేసి ప్రతిభ సామర్థ్యాలను ప్రదర్శించారన్నారు.మహిళలు వంటింటికే పరిమితం కాకూడదు పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభ సామర్థ్యాలను ప్రదర్శిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు.ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళలంతా సంఘటితమై ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లా కమిటీ సభ్యురాలు రాపర్తి రజిత చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ముగ్గుల పోటీలో రుచిత,ఉష, సుమలత, రవళి,రోజా ,మౌనిక, అర్చన,రక్షిత,శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో వివేకానంద162వ జయంతి వేడుకలు





కేసముద్రం (అరుణ ప్రభ న్యూస్): వివేకానంద భారత యువత ఆదర్శప్రాయుడు తెలంగాణ శ్రీనివాస్ నాయక్ వివేకానంద స్వామి జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పువ్వుల మాలతో సత్కరించిన సామాజిక జాతీయ భావం గల నికార్సైన ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. వివేకనందుడు యావత్ భారత దేశ యువతకు ఆదర్శ ప్రాయుడని నిరుపేద కుటుంబంలో జన్మించిన కూడా యావత్ ప్రపంచానికే ధర్మ ప్రవచనాలు బోధించాడని కొనియాడారు. మతాలకు అతీతంగా ధర్మానికి అనుకూలంగా హైదరాబాదులో కూడా మహెబూబియా కళాశాలలో ధర్మ ప్రవచనాలు బోధించి నీతి, న్యాయం, ధర్మమం ముందు కు కొనసాగాలని యావత్ ప్రజలు ధర్మ మార్గంలో నడవాలని వివేకనందుడు సూచించాడని ఆ ధర్మమే మానవాళిని కాపాడుతుందని స్వామి వివేకానందుడి అడుగుజాడల్లో నడవాలని తెలంగాణ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఓలం గోవర్ధన్, తరాల సమ్మయ్య, సంపత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. కేసముద్రం బిజెపి మండల అధ్యక్షుడు పొదిలి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వికానంద జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నవారు వల్లభు వెంకటేశ్వర్లు, లంకలపల్లి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, నాగేశ్వర చారి, భువనగిరి ఉపేందర్, ఉప్పునూతల రమేష్, మల్యాల రాములు, కరుణాకర్, మంగ వెంకన్న, రవీందర్ రెడ్డి, వీరభద్ర చారి, చంద్రకళ, బానోత్ సంపత్, బానోతు రమేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద:కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా (అరుణ ప్రభ న్యూస్): భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వేత యువతకు స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానంద జయంతి సందర్భంగా హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశాన్ని జాగ్రత్తము చేయడమే కాకుండా అమెరికా ఇంగ్లాండ్ లో యోగా వేదంత శాస్త్రములను తన ఉపన్యాసం ద్వారా, వాదన ద్వారా పరిచయం చేసిన ఖ్యాతి వారిది. గురువుగారి కోరిక మేరకు అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మాత గురించి ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేసారు. భారతదేశన్ని ప్రేమించి, భారతదేశం మళ్లీ తన ప్రాచీన ఉన్నత్వాన్ని పొందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద వారి ఉపన్యాసాలు చూసి ముగ్ధులైన అమెరికావాసులు వారికి బ్రహ్మరథం పెట్టడం జరిగిందని, ఎంతోమంది అతనికి శిష్యులయ్యారు పశ్చాత్య దేశాల్లోకి అడుగుపెట్టిన మొత్తం మొదటి హిందూ సన్యాసి ఆయనే వారికీ భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్,డివిజన్ మాజీ అధ్యక్షులు ఉగాది ఎల్లప్,డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను,ప్రధాన కార్యదర్శి గోవింద చారి,నాయకులు లక్ష్మి దాస్,మధు,బాలు,అరుణ్, డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, విష్ణు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కే.బి.ఎస్ సహకారంతో క్రికెట్, వాలీబాల్, ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి పాయం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం (అరుణ ప్రభ న్యూస్): సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ ముద్దులగూడెంలో కె బి ఎస్ సహకారంతో నిర్వహించిన క్రికెట్, వాలీబాల్, మరియు ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసి క్రికెట్ ఫైనల్ లో గెలుపొందిన బయ్యారం టీం కి 20,000 వేలు సెకండ్ ప్రైజ్ మద్దులగూడెం టీం కి 10,000 వేలు మారేయూ వాలీబాల్ ఫస్ట్ ప్లేస్ పాండురంగాపురం 20,000 వేలు సెకండ్ ప్లేస్ బయ్యారం 10,000 థర్డ్ ప్లేస్ మద్దులగూడెం 5,000 వేలు,మరియూ ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలు ఫస్ట్ ప్లేస్ వై.కుమారి 5000 వేలు, సెకండ్ ప్లేస్ కే.వైష్ణవి 3,000 వేలు, థర్డ్ ప్లేస్ వై.శ్రీదేవి 2,000, ఫోర్త్ ప్లేస్ పి. మౌనిక 1,000 రూపాయలు ప్రైజ్ మనీ అందజేసిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు అనంతరం ఎమ్మెల్యే పాయం ని శాలువాతో సత్కరించిన పినపాక మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రీడాకారులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాయం మాట్లాడుతూ ఇంత ఘనంగా ఎటువంటి ఇబ్బందులు గొడవలు లేకుండా క్రీడలను నిర్వహించిన మేనేజ్మెంట్ వారిని అభినందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు అండగా ఉంటుందని యువత చెడు మార్గంలో పోకుండా విద్య మరియు క్రీడల్లో ప్రాథమిక చూపాలని క్రీడలు ఆడడం వలన ఆరోగ్యం మరియు మానసిక ఉల్లాసము కలుగుతుంది తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి బయ్యారం ఎస్సై రాజకుమార్,పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరధారుఢ్యానికి దోహద పడతాయి:మల్రెడ్డి నిరంజన్ రెడ్డి,,,



రంగా రెడ్డి జిల్లా (అరుణ ప్రభ న్యూస్): ఇబ్రహీం పట్నం నియోజక వర్గం ఆదిభట్ల మున్సి పాలిటీలో సంక్రాంతి పండుగ సందర్భంగా కౌన్సిలర్ కోరేకలమ్మ జంగయ్యలి నిర్వహించిన ఆదిభట్ల సీజన్ 2 వాలీబాల్ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మల్రెడ్డి నిరంజన్ రెడ్డి విచ్చేసి ప్రారంభించినారు ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరధారుఢ్యానికి దోహద దపడతాయన్నారు, యువత ఈ అవకాశాలను సద్వినియోగపరుచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ మామ,పల్లె గోపాల్ గౌడ్, పాండురంగారెడ్డి, శ్రీనివాస చారి,రాజు, ప్యాక్స్ డైరెక్టర్లు జమ్మ శ్రీశైలం,పల్లె శ్రీకాంత్ గౌడ్,నాయకులు, క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చిరుతపులి సంచారం పై ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదు

### వదంతులు నమ్మవద్దు విశ్వవిద్యాలయ వర్గాలు.







రాజేంద్రనగర్ (అరుణ ప్రభ న్యూస్):ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చిరుత సంచారంపై ఎటువంటి ఆనవాళ్లు లభ్యం కాలేదని విశ్వవిద్యాలయ వర్గాలు స్పష్టం చేశాయి.వివిధ మీడియా ఛానళ్లు,సామాజిక మాధ్యమాలలో వచ్చిన వదంతుల నేపథ్యంలో విశ్వవిద్యాలయ సెక్యూరిటీ సిబ్బంది,స్థానిక పోలీసులు అటవీ శాఖ అధికారులతో కలిసి ఆదివారం విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని పలు ప్రాంతాలలో చిరుత ఆనవాళ్ళ కోసం వెతికారు.సుమారు 4 గంటల పాటు అటవీశాఖ అధికారులు,వ్యవసాయ విద్యాలయం సెక్యూరిటీ సిబ్బంది,పోలీసులు కలిసి వివిధ ప్రాంతాల్లో క్షుణ్ణంగా పరిశీలించి నప్పటికీ, ఎటువంటి చిరుత పులి పాదముద్రలు కానీ,ఆనవాళ్లు కానీ లభ్యం కాలేదని విశ్వవిద్యాలయం ఇంచార్జ్ సెక్యూరిటీ ఆఫీసర్ డాక్టర్ హుస్సేన్ తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చిరుత సంచారం అన్న అంశంపై సామాజిక మాధ్యమాలు వివిధ మీడియా ఛానళ్లు,పత్రికలలో వస్తున్న వార్తలు తో విశ్వవిద్యాలయంలోని విద్యార్థులు,అలాగే వారి తల్లిదండ్రులు ఆందోళన కలుగుతుందని,కాబట్టి వదంతులను వ్యాప్తి చేయొద్దని తద్వారా విద్యార్థులను,ఉద్యోగులను భయాందోళనకు గురిచేయొద్దని కోరారు.విశ్వవిద్యాలయంలో చిరుత పులి సంచారంపై ఎటువంటి ఆనవాళ్లు లభ్యం కాలేదని అయినప్పటికీ నిఘా ఉంచుతున్నాం అని సెక్యూరిటీ సిబ్బందితో విశ్వవిద్యాలయంలో గస్తీ నిర్వహించి పర్యవేక్షించడం జరుగుతుందని,విద్యార్థులు కూడా తగిన జాగ్రత్తలు వహించాలని,రాత్రి వేళలో రోడ్లపై తిరుగవద్దని సూచించారు.అలాగే వివిధ ప్రసార మాధ్యమాలలో కూడా వదంతులను వ్యాప్తి చేయొద్దని విశ్వవిద్యాలయ వర్గాలు కోరాయి.ఆదివారం శాఖ అధికారులతో కలిసి విశ్వవిద్యాలయ సెక్యూరిటీ సిబ్బంది పోలీసు అధికారులు జరిపిన పరిశీలనలోనూ..సీసీ కెమెరాల లోనూ,నీటి సౌకర్యం ఉన్న చెరువుల వద్ద కూడా చిరుతపులికి సంబంధించిన పాదముద్రలు కానీ,ఆనవాళ్లు కానీ లభ్యం కాలేదు.అయినప్పటికీ జాగ్రత్త కోసం ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా ఉంచామని వివరించారు.

## మందలో ఒకరిగా ఉండొద్దు,వందలో ఒకరిగా ఉండడానికి ప్రయత్నించు - స్వామి వివేకానంద



రంగారెడ్డి జిల్లా (అరుణ ప్రభ న్యూస్): బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ లో స్వామి వివేకానంద పార్కు వద్ద స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బి యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వానపల్లి శ్రీనివాస్ రెడ్డి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఆ మహనీయునికి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలో అత్యంత గొప్ప సాధువు, తత్వవేత్త స్వామి వివేకానంద, ఒక వక్తగా ఉన్నారు.ఈ దేశ యువతపై పూర్తి విశ్వాసం కలిగి ఉన్నారు. యువత తమ కృషి, అంకితభావం .. ఆధ్యాత్మిక బలం ద్వారా భారతదేశ విధిని మార్చగలరని ఆయన దృఢంగా విశ్వసించారు. యువతకు ఆయన సందేశం ఏమిటంటే, "నాకు ఇనుప కండరాలు .. ఉక్కు నరాలు ఉండాలనుకుంటున్నాను, అనే సందేశాల ద్వారా ప్రాథమిక విలువలు నింపేందుకు ప్రయత్నించారని అన్నారు.ఈ కార్యక్రమంలో గోరక్షకు యాదగిరి రావు,వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, నారాయణ, మూర్తి, చక్రధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్యాం కుమార్, శరత్, రాజు, కామేష్, ఫణి, శంకర్ మరియు కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కార్యాలయం ఏర్పాటు



మహబూబాబాద్ (అరుణ ప్రభ న్యూస్ ) :మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కార్యాలయం ఆదివారం బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్,. అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ల విష్ణు ఆధ్వర్యంలో ,రిబ్బన్ కట్ చేసి జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘాల జేఏసీ కన్వీనర్ సమ్మెట వెంకన్న గౌడ్,గౌరవ సలహాదారులు, బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్ ముత్యం వెంకన్న గౌడ్,తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న గౌడ్,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ, చిన్న గూడూరు మండల అధ్యక్షులు గునిగంటి కమలాకర్ గౌడ్,ముదిరాజ్ సంఘం జిల్లా కార్యదర్శి రమణబోయినా వీరన్న, యాదవ సంఘం జిల్లా కార్యదర్శి వాళ్ళలా శ్రీనివాస్ యాదవ్,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు, వేముల వెంకన్న, మహిళ అధ్యక్షులు చెన్నూరి విజయలక్ష్మి,, రజక సంఘం టౌన్ బాధ్యులు నిమ్మని శ్రీనివాస్,జిల్లా వివిధ కుల సంఘ బాధ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొని మహాత్మా జ్యోతి బా పూలె, సావిత్రి బా,పూలె, అంబేద్కర్,చిత్ర పాటలకు,పూలమాలవేసి నివ్వాళ్ళు అర్పించారు, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ బీసీ లకు చట్ట సభలాల్లో రాజకీయ రిజర్వేషన్ రావాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి,బీసీలకు రెండు వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టాలి, తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు బీసీల జనాభా ప్రాతిపదిక ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ ఇవ్వాలని, ఈ మధ్యలో వివిధ వార్తలల్లో కొన్ని తప్పుడు కథనాలు వస్తున్నాయని, బీసీలు 55% శాతం మాత్రమే అని అనే తప్పుడు కథనాలు చెబుతున్నారు,కానీ బీసీల కులగనన్న ప్రకారం 65% శాతం ఉంటారని, వాటి ప్రకారమే స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నాము అని అన్నారు, బహుజన రాజ్యం బలపడిందని, రేపు రాబోయేది బీసీ రాజ్యమే అని అన్నారు, ఏ పార్టీలైనా ఇప్పుడు బీసీ వాదమే ఎత్తుకుంటుందని, వాటి ప్రలోబాలకు లొంగకుండా బీసీలందరూ ఐక్యమై బిసి ల రాజ్యాధికారం సాధించేవరకు పోరాడాలి అన్నారు, జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని, జీవో 29 రద్దు చేయాలని, రేపు జరగబోయే స్థానిక సంస్థ ల ఎలక్షన్ లో బీసీలందరూ బీసీలకే ఓట్లు వేయాలని, బిసి రాజ్యాధికార సమితి అందరికీ అండదండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కార్యదర్శి రమణ బోయిన వీరన్న,మరిపెడ మండల అధ్యక్షులు సామకూరి కృష్ణ, నెల్లికుదురు మండల అధ్యక్షులు వారి పెల్లి ఉప్పలయ్య, టౌన్ బాధ్యులు గండి రాజేష్, కోడుపుగంటి వెంకన్న, వాళ్ళలా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి తెలుగు ఇంట సంక్రాంతి సిరుల పంట కురవాలి

### ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన నాళ్ల వీరన్న



మహబూబాబాద్ అర్బన్ (అరుణ ప్రభ న్యూస్ ) : ఈ సంక్రాంతి పండుగతో ప్రతి తెలుగు ఇంట సిరుల పంట కురవాలని పాడిపంటలు విలసిల్లాలని ఆ దేవదేవుని కృపా కటాక్షాలు తెలుగు ప్రజలందరిపై ఉంటూ సంక్రాంతి పండగ ఘనంగా ఆనందోత్సవాలతో జరుపుకోవాలని మానుకోట జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త నాళ్ల వీరన్న ఒక ప్రకటనలో తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నితుడైన ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కేసముద్రం మండల కేంద్రంలో ఒక ప్రైవేటు కార్యక్రమంలో వేం నరేందర్ రెడ్డి పాల్గొనగా అక్కడ అతనిని మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని ఆయన కోరుకున్నట్లు అన్నారు

## విద్యార్థులకు బజ్జూరి సంతోష్ కుమార్-రేవతి దంపతులు అన్నదానం



జనగామ/జఫర్గడ్(అరుణ ప్రభ న్యూస్ ) : జఫర్గడ మండల కేంద్ర శివారు మా ఇల్లు ప్రజాధరణ అనాథాశ్రమంలోని విద్యార్థులకు బజ్జూరి సంతోష్ కుమార్-రేవతి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.జఫర్ గడ్ మండల కేంద్రానికి చెందిన సంతోష కుమార్ దంపతుల ప్రథమ పుత్రుడు జనక దత్త వర్ధంతిని పురస్కరించుకొని అతని జ్ఞాపకార్థం విద్యార్థులకు ఈ అన్న దాన కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు గాదె ఇన్నయ్య పుష్ప మాట్లాడుచూ ఇరువై ఏండ్ల చిన్న వయస్సులోనే జనకదత్త రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడం బాధకం మని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు గంధ సోమయ్య శ్రవణ్ కుమార్ సోమేశ్వర్ మణికాంత్ వెంకన్న శ్రీనివాస్ రాజు పూర్ణచందర్ సతీష్ హరి శంకర్ నాగరాజు కృష్ణమూర్తి సుధీర్ రమేష్ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



పాలకుర్తి,పాలకుర్తి, (అరుణ ప్రభ న్యూస్ ) : మండల కేంద్రంలో 2007- 2009 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శ్రీ పోతన జూనియర్ కళాశాలలో ఆదివారం అత్యంత వైభవంగా కన్నుల పండుగగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా అందరూ కలుసుకున్నారు, ఒకరికొకరు అలింగణం చేసుకుంటూ, కళాశాల ప్రాంగణాన్ని కలియ తిరిగారు, తాము చదువుకున్న రోజుల్లో జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు, తమకు చదువు నేర్పిన గురువులకు పాదాభివందనం చేసి, శాలువాలతో ఘనంగా సత్కరించుకున్నారు, పూర్వ విద్యార్థులు తాము ఎక్కడున్నా తమ కష్టసుఖాలు, సుఖసంతోషాలలో పాలుపంచుకోవాలని, పూర్వ విద్యార్థులలో ఎవరికైనా కష్టాలు వచ్చిన అందరూ భాగస్వాములై పాలుపంచుకోవాలని నిర్ణయించుకున్నారు, తాము చదువుకున్న కళాశాలకు అభివృద్ధి పనుల్లో భాగస్వాములు అవుతామని కళాశాల యాజమాన్యానికి హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు కళాశాల ప్రిన్సిపాల్ ఎండి, మోహినుద్దీన్, అధ్యాపకులు మేడి కోదండ రామయ్య లతోపాటు అధ్యాపక బృందానికి ఘనంగా సత్కరించుకున్నారు,

## యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు



పాలకుర్తి(అరుణ ప్రభ న్యూస్ ) : పాలకుర్తి మండల కేంద్రంలోని హై స్కూల్ ఆవరణలో యువ చైతన్య యూత్ ఆధ్వర్యంలో కబడ్డీ క్రీడోత్సవాలు దిగ్విజయంగా 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని పదకొండో సంవత్సరం ప్రారంభించారు,ఈ పోటీల్లో 150 పైగా టీములు హాజరయ్యాయి,ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా హాజరైన మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గంటా. రవీందర్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక.సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను మట్టిలోని మాణిక్యాలను వారి ప్రతిభ ను క్రీడా స్ఫూర్తితో తో వెలికితీయలని క్రీడల వల్ల శారీరకంగా ఉత్సాహం గా ఉల్లాసంగా యువకులు ఉంటారనే సదుద్దేశంతో దృఢ సంకల్పంతో ఉమ్మడి వరంగల్ జిల్లా కబడ్డీ క్రీడలను ప్రతి సంవత్సరం లాగా ఈ సారి కూడా నిర్వహిస్తున్నందుకు ఆనందంగా ఉంది అన్నారు,ఈ కబడ్డీ క్రీడాలంటే గ్రామీణ ప్రాంతాల్లో ఎప్పుడో చూసి ఉంటాము ఇప్పుడు చూద్దామంటే కూడా ఎక్కడా కూడా ఇలాంటి ఆటలను ప్రోత్సహించకపోవడం తో కనుమారుగవుతున్న ఈ ఆటలను కేవలం ఒక యువ చైతన్య యూత్ మాత్రమే ప్రతి సంవత్సరం ఆడిస్తూ ప్రజలను క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.

## రేవతి గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్



(అరుణ ప్రభ న్యూస్ ) : దేవరకొండ మండల పరిధిలోని కొండభిమానపల్లి గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ మునుకుంట్ల వెంకట్ రెడ్డి గారి సతీమణి రేవతి గారు మృతి చెందిన విషయం తెలుసుకొని నేడు దేవరకొండ మండల పరిధిలోని కొండభిమానపల్లి వారి స్వగృహంలో రేవతి గారి భౌతిక కాయాన్ని నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు. వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు లోకాసాని శ్రీధర్ రెడ్డి,నాయకులు జైపాల్ రెడ్డి,రుక్మా రెడ్డి, ఓట్టిపల్లి వెంకటయ్య, దామోదర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## గీతన్నలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి...!

### కేజీ కేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న




మహబూబాబాద్ (అరుణ ప్రభ న్యూస్ ) : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మహబూబాబాద్ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న అన్నారు. పెరమళ్ళ జగన్నాథం భవనంలో ఆదివారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న,గౌని వెంకన్న ఆధ్వర్యంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మరియు వివిధ గౌడ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులతో కలిసి కల్లుగీత కార్మిక సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వాయి పాపన్న జయంతి, వర్ధంతి లను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం పెడతామని, జనగాం జిల్లాకు పాపన్న పేరు పెడతామని చెప్పడం కల్లుగీత కార్మిక సంఘం పోరాట విజయమే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఎన్నికల ముందు ఇచ్చిందని ఇంతవరకు ఒక్కటి కూడా నెరవేర్చలేదని కాటమయ్య కవచం పంపిణీ చేస్తున్న ప్రభుత్వం కొంతమందికి అందించగలిగిందని ఇంకా చాలామంది గీత కార్మికులకు అందించవలసిందని అవి తక్షణమే అందించాలని కోరారు.అనంతరం రెండో వార్డ్ కౌన్సిలర్ బండి ఇందిరా వెంకన్నను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల గౌరవ అధ్యక్షులు ముత్యం వెంకన్న గౌడ్, బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శులు సమ్మెట, వెంకన్న గౌడ్ ,అధ్యక్షులు జెరిపోతుల వెంకన్న గౌడ్, గునిగంటి కమలాకర్ గౌడ్, ధూపటి వినయ్ గౌడ్,మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు ముంజల రాజేందర్ గౌడ్, కలుగీత కార్మిక సంఘం నాయకులు గునిగంటి మోహన్ గౌడ్, మోడం వెంకటేశ్వర్లు గౌడ్, బబ్బురి ఉప్పలయ్య ,పానుగంటి వీరస్వామి గౌడ్ , గుదే వెంకన్న గౌడ్ మండ విక్రం గౌడ్, ఈరగాని శ్రీనివాస్ గౌడ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్ గౌడ్,తండ కర్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ది పికిల్ బాల్ ప్లానెట్ ను ప్రారంభించిన: కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



రంగారెడ్డి (అరుణ ప్రభ న్యూస్ ) : వనస్థలిపురం లో డి మార్ట్ పైన ది పికిల్ బాల్ ప్లానెట్ నూతనంగా ఏర్పాటు చేయడం జరిగింది ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి జరుగుతున్న ప్రాంతాలలో క్రీడా గ్రౌండ్స్ లేక చాలామంది యువత క్రీడలకు దూరంగా ఉంటున్నారు, వీరినీ దృష్టిలో పెట్టుకొని దిబిపికిల్ బాల్బిప్లానెట్ ప్రారంభించిన యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు. యువత క్రీడల వల్ల మానసిక ఉల్లాసానికి, శరీర దృఢత్వానికి ,ఆరోగ్యంగా ఉండడానికి క్రీడలు ఎంత తోడ్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సిఐ సిహెచ్ శ్రీనివాసరావు, బండారి భాస్కర్, ప్రేమ్ ,విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్లో విజేతకు నగదు బహుమతి 10000 రూపాయల చెక్కు ఆందచేసిన:శంషాబాద్ మండలం ఎస్సీ సెల్ ఉపా అధ్యక్షులు బ్యాగారి జగన్



రాజేంద్రనగర్ (అరుణ ప్రభాస్ న్యూస్): నేటి యువత క్రీడల్లో మక్కువతో రాణిస్తే రాబోవు కాలంలో దేశవాళీ క్రీడల్లో రాణించే అవకాశాలు మెండుగా ఉన్నాయని శంషాబాద్ మండలం ఎస్సీ సెల్ ఉపా అధ్యక్షులు బ్యాగారి జగన్ తెలిపారు.ఆదివారం సుల్తాన్ పల్లి గ్రామంలో జరిగిన (ఎస్ పిఎల్ సీసన్ 4 క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రికెట్ టోర్నమెంట్ సభ్యులకు సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి,యటకారి సిద్దేశ్వర ముదిరాజ్,మైలారం రాజులతో కలిసి10000 రూపాయలు నగదు బహుమతి,రన్నర్కి 5000 రూపాయలు ఆందచేయడం జరిగిందన్నారు.అనంతరం సందర్భంగా ఆయన మాట్లాడుతూ..యువతరం చెడు మార్గాలకు ఆకర్షితులు కాకుండా చదువులో ముందుండి అందులో క్రీడలపై ఆసక్తి చూపి రానించాలని ఆయన కొనియాడారు.అంతేకాకుండా ప్రతి యువత క్రీడల పట్ల మక్కువ చూపుతూ దేశవాళీ క్రీడల్లో రాణించేందుకు దీర్ఘ కసరత్తు చేస్తే జీవితంలో మంచి ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన తెలిపారు.అందుకు ప్రతి యువకుడు చెడు ఆవాసాలను దూరంగా పెట్టి జీవితంలో ఓ వెలుగు వెలిగేందుకు సన్మార్గాలను ఎంచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామ పెద్దలు యాటకారి సుధాకర్ ముదిరాజ్,గోంగల్ల శ్రీశైలం,చందు,మాలకృష్ణ విక్రమ్,కాసుల బాలరాజ్ గౌడ్,కాసుల వెంకటేష్ గౌడ్,బలవంత్ రెడ్డి,కావలి దేవేందర్,మైలారం నరసింహ,క్రీడాకారులు,యువకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో మెరుగైన విద్య

### బడుగు బలహీన వర్గాల ప్రజలు గురుకుల పాఠశాలలను వినియోగించుకోవాలి

### – అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య




(అరుణ ప్రభ న్యూస్ ) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 308వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపల్ రాములు, ఉపాధ్యాయురాలు ఝాన్సీ, అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ బీసీ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు గురుకుల పాఠశాలలు విశేష కృషి చేస్తున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు,కాస్మెటిక్ ఛార్జీలో పెంచడం హర్షనీయమని, ప్రభుత్వమే ఉచితంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తుంది కాబట్టి త్వరలో జరగబోయే గురుకుల పాఠశాలల ప్రవేశ పరీక్షల్లో తమ పిల్లలను రాయించి,బడుగు బలహీన వర్గాల ప్రజలు తమ పిల్లల బంగారు భవిష్యత్తుకు గురుకుల పాఠశాలల్లో చేర్పించాలని నత్తి మైసయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య,రాపోలు శ్రీరాములు,గరుగుల యాకయ్య బండారి సాయి ఏ రాజేష్,యేసురాజు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి అన్నారం ట్రేడర్ అసోసియేషన్ 45వ వార్షికోత్సవ, నూతన కమిటీని ఏర్పాటు




**(అరుణ ప్రభ న్యూస్ )** : గడ్డి అన్నారం ట్రేడర్ అసోసియేషన్ 45వ వార్షికోత్సవ సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరు అయి వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ. ట్రేడర్స్ అసోసియేషన్ కు మేము సభ్యులమే గత 45"సం గా సంబంధాలు ఉన్నాయి, అదేవిధంగా కొన్ని సంవత్సరాలుగా దిల్సుఖ్నగర్ మెట్రో స్టేషన్ కింద రోడ్ లేక దుకాణదారులకు వ్యాపారాలు లేక మూసేస పరిస్థితికి వచ్చామని సుమారు 400 మంది నా దృష్టికి తీసుకురాగా తక్షణమే వారిని తీసుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకువెళ్లి మెట్రో ఎండి తో మాట్లాడించి 24 గంటల్లో మెట్రో స్టేషన్ కింద రోడ్డు తెరిపించి సమస్య పరిష్కరించడం జరిగింది. అలాగే ట్రేడర్ సభ్యులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడంలో ముందుంటానని చెప్పడం జరిగింది చాలా రోజుల తరువాత పాత మిత్రులందరిని కలుసుకోవడం సంతోషంగా ఉంది అని అన్నారు.

# బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణతోనే దేశం సుభిక్షం

## టీవీఎస్ ఎస్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్



మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ )** : బ్రాహ్మణుల వేద పఠణము మంత్రోచ్ఛారణతోనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమైక్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రంగావఝల సుధాకర్ శాస్త్రి అధ్యక్షతన పి ఎస్ ఆర్ కన్వెన్షన్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని కాపాడాలంటే బ్రాహ్మణులు తన వృత్తి ధర్మం పాటించాలని వారి పిల్లలకు కూడా ప్రతి నైపుణ్యాన్ని, బ్రాహ్మణ పురోహితాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో బ్రాహ్మణ భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని డాక్టర్ రామచంద్రనాయక్ హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రంలో అర్చకులకు అందాల్సిన దూప దీప నైవేద్యాల జీతాలను కూడా చెల్లించేందుకు కృషి చేస్తామన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర నాయకులు ప్రభుత్వ వైపును శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లాలో నూతనంగా ఏర్పడ్డ అధ్యక్ష కార్య దర్శి, కోశాధికారి కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్రానికి చెందిన పలువురు బ్రాహ్మణ ఉత్తములు మరియు చుట్టుపక్క ప్రాంతాల్లో ఉన్న బ్రాహ్మణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# వివేకానందుడి సూక్తులు నేటి యువతకు ఆదర్శం

## బీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా వివేకానందుడి జయంతి ఉత్సవాలు






మహబూబాబాద్ అర్బన్ **(అరుణ ప్రభ న్యూస్ )** :12 జనవరి 2025న జాతీయ యువజన దినోత్సవ సందర్భంగా స్థానిక వివేకానంద సెంటర్ మానుకోటలో ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద గారి 162వ జయంతి వేడుకలు భారత్ వికాస్ పరిషత్, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, బిజెపి ఏబీవీపీ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు భారత్ వికాస్ పరిషత్ మనుకోట శాఖ అధ్యక్షులు డాక్టర్ కందుల నాగరాజు సందర్భంగా మాట్లాడుతూ స్వామి వివేకానంద సూక్తులు యువతకు ఎంతో ఆదర్శప్రాయమని ,రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యులు, వేదాంత యోగతత్వంలలో సమాజంపై అత్యంత ప్రభావమును కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు, రామకృష్ణ మఠం వ్యవస్థాపకులు అని వారి యొక్క కీర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య మాట్లాడుతూ స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా యువకులందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు అలాగే చికాగో లో జరిగిన విశ్వ మతముల మహాసభలలో భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్రకటోర మనసు కలిగిన కొంతమంది యువకులను ఇస్తే భారతదేశాన్ని విశ్వగురువు స్థానంలో నిలబెడతానని స్వామి వివేకానంద తెలిపారు అలాగే ఈరోజు యువత పెడదారిన పడకుండా స్వామి వివేకానంద ఆశయ సాధన కోసం కృషి చేయాలని ధర్మరక్షణకు పాటుపడాలని యువకులందరికీ పిలుపునిచ్చారు కార్యక్రమంలో బివిపి మానుకోట ప్రధాన కార్యదర్శి ఒబ్బిలిశెట్టి రామకృష్ణ, కోశాధికారి జై ప్రకాష్ లోయ, బివిపీ సౌత్ ఇండియా రీజినల్ సెక్రెటరీ వివి నాగేందర్, బివిపి రాష్ట్ర బాధ్యులు ఎన్ ప్రభాకర్ రెడ్డి, గణేష్ కృష్ణ, ఉపాధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, సభ్యులు ద్వారకా దాస్ జవర్, సామ శ్రీనివాస్,శోభన్ బాబు, ఆర్ఎస్ఎస్ మానుకోట జిల్లా సేవా ప్రముఖ్ కుదురుపాక వివేక్, కొండ్లె బద్రీనాథ్ ధర్మజాగరణ నగర ప్రముఖ్ రాణా శంకర్ , రజిత బిజెపి బాధ్యులు బిజెపి జిల్లా. ప్రధాన కార్యదర్శి మోసంగి మురళి, అధికార ప్రతినిధి ధార ఇందు భారతి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒద్దిరాజు రామచంద్రరావు, దిడ్డి మహేష్, శ్రావణ్,యశ్వంత్, వివేకానంద పాఠశాల కరస్పాండెంట్ ఆకారపు విశ్వనాథం, ఏబీవీపీ బాధ్యులు ముఖేష్, చాణక్య, బాలలు ప్రజ్వల్, అర్జున్ సిద్ధార్థ్ తదితరులు పాల్గొన్నారు

# యువత చదువుతోపాటు క్రీడారంగంలోనూ నైపుణ్యం పెంపొందించుకోవాలి:చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి



రంగారెడ్డి జిల్లా **(అరుణ ప్రభ న్యూస్ )** : ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను జనవరి 12 శ్రీ స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని ఆనాజ్ పూర్ ప్రీమియం లీగ్ సీజన్ - 10... అనాజ్ పూర్ పాటి ప్రీమియర్ లీగ్ సీజన్-7..మరియు జూనియర్ నవోదయ యువజన సంఘం ఏర్పాటుచేసిన పలు క్రికెట్ టోర్నమెంట్లను ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి,గ్రామ పెద్దలు,పలు యువజన సంఘాల సభ్యులతో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీం స్పాన్సర్స్ తో పాటు క్రీడాకారులు%ౌ%నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.లి

# అంతర్జాతీయ న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి ఎన్నిక

## ప్రధాని మోదీది చాణక్య దౌత్యం. ప్రపంచ వేదికపై బ్రిటన్ ఓటమి. భారత్‌కు భారీ విజయం.

**(అరుణ ప్రభ న్యూస్ )** : ప్రధాని మోదీది చాణక్య దౌత్యం. ప్రపంచ వేదికపై బ్రిటన్ ఓటమి. ప్రధాని మోదీజీ ప్రపంచవ్యాప్తంగా సంబంధాలను ఎలా నిర్మించుకున్నారో చెప్పడానికి ఇది గొప్ప ఉదాహరణ.అంతర్జాతీయ న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దల్వీర్ భండారీ ఎన్నికయ్యారు.భారతదేశానికి చెందిన జస్టిస్ దల్వీర్ సింగ్ బ్రిటన్‌కు చెందిన జస్టిస్ క్రిస్టోఫర్ గ్రీన్‌వుడ్‌ను ఓడించి 193 ఓట్లకు (ప్రతి దేశం నుండి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు) 183 ఓట్లు సాధించారు. టైటిల్ పై బ్రిటన్ 71 ఏళ్ల గుత్తాధిపత్యాన్ని బద్దలు కొట్టాడు. దీన్ని సాధించేందుకు ప్రధాని మోదీ, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గత 6 నెలలుగా తీవ్రంగా శ్రమిస్తున్నాయి! మొత్తం 193 దేశాల ప్రతినిధులను సంప్రదించి సులువుగా గెలుస్తామన్న బ్రిటీష్ అభ్యర్థిపై భారత్ వైఖరిని వివరించడం చాలా కష్టమైన పని. పదకొండవ రౌండ్ ఓటింగ్‌లో, జస్టిస్ దల్వీర్ భండారీ జనరల్ అసెంబ్లీలో 193 ఓట్లకు 183 మరియు %ఖచీ% భద్రతా మండలిలో 15 ఓట్లకు 15 వచ్చాయి. జస్టిస్ దల్వీర్ భండారీ 9 ఏళ్లపాటు ఈ హోదాలో కొనసాగుతారు. ఈ 183 దేశాలు భారతదేశానికి ఓటేశాయి మరియు ఏ ఒక్కటీ "అంధ మోడీ భక్తులు" కాదు! వారందరూ ఆలోచనాత్మకంగా ఉంటారు మరియు మనకు స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాల తర్వాత మన ప్రధాని మోదీజీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలతో ఎంత మర్యాద, గౌరవం మరియు సత్సంబంధాలను ఏర్పరచుకున్నారో చెప్పడానికి ఇది గొప్ప ఉదాహరణ. భారతీయ వార్తా మాధ్యమాలు ఇలాంటి గొప్ప విషయాలను ప్రసారం చేయవు, మోడీకి వ్యతిరేకంగా వార్తలు కావాలి, అని వారు వెతుకుతున్నారు మరియు ప్రసారం చేస్తున్నారు.

అభ్యర్థన - మీ ఇతర స్నేహితులకు కూడా పంపండి.

జై హింద్-జై భారత్ మాతా!!!.

# నేరా నియంత్రణలో ప్రత్యక్ష సాక్షిగా "సీసీ కెమెరాలు"

## ఇలాంటి నాయకున్ని ఆదర్శంగా తీసుకోవాలి

## బోడుప్పల్ 23వ డివిజన్లో సీసీ కెమెరాల ప్రారంభోత్సవం

## సొంత నిధులతో 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన కార్పొరేటర్ రసాల వెంకటేష్ యాదవ్





**(అరుణ ప్రభ న్యూస్ )** : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 23వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ రాసాల వెంకటేశ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 200 సీసీ కెమెరాల ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి,టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,రాపోలు రాములు, బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్,మేడిపల్లి ఇన్స్పెక్టర్ గోవింద్ రెడ్డి,మేడిపల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బాలస్వామి పాల్గొని సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు ముఖ్య అతిథులు మాట్లాడుతూ మాట్లాడుతూ నేరా నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని,ఒక సీసీ కెమెరా పోలీస్ తో సమానమని, దోపిడీలు, దొంగతనాలు జరిగినప్పుడు నిందితులను త్వరగా పట్టుకోవడానికి సీసీ కెమెరాలు అత్యంత ప్రాధాన్యత వహిస్తాయని,సీసీటీవీ కెమెరాలతో మరింత భద్రత ఉంటుందని అందుకే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఇంటి ఆవరణంలో సీసీ టీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాలనీవాసులు స్వయంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే కాలనీలో పటిష్ట భద్రత ఉంటుందని అన్నారు. అదేవిధంగా తన సొంత నిధులతో డివిజన్ పరిధిలో సుమారు 200 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన కార్పొరేటర్ రసాల వెంకటేష్ యాదవ్ అందరికీ ఆదర్శప్రాయుడని అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బొమ్మలపల్లి నరసింహులు యాదవ్,కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు, డివిజన్ నాయకులు,పలు కాలనీలా అధ్యక్ష,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ మండలఅధ్యక్షుడిగా గనగాని వేణు



చిన్నగూడూరు **(అరుణ ప్రభ న్యూస్ )** : భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా ఘనగాని వేణు తన నియామకానికి సహకరించిన పార్టీ అధిష్టానానికి రాష్ట్ర కిషన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,పార్టీ విస్తరణలో తోడ్పాటును అందిస్తా.బీజేపీ అధిష్టానం, జిల్లా నాయకత్వం తన పై నమ్మకాన్ని ఉంచి మండల అధ్యక్షుడుగా నియమించి నందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు నూతన అధ్యక్షుడు గన గాని వేణు అన్నారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి..పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.మండలంలోని బీజేపీ కార్యకర్తలు తనకు సహకరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు..

# మల్లన్న దయతో ప్రజలు సుబిక్షంగా ఉండాలి. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



అరుణ ప్రభ న్యూస్ : సిద్దిపేట జిల్లా, తొగుట మండలం, జప్తి లింగారెడ్డిపల్లి గ్రామంలో సింగరాల మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా,దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. సింగరాల మల్లన్న దయతో ప్రజలందరు సుభిక్షంగా ఉండాలనికోరారు. మండలంలోని జాప్తిలింగారెడ్డి పల్లి లో జరిగిన సింగరాల మల్లన్న జాతరలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంక్రాంతి రెండు రోజుల ముందు ఏటా ఇక్కడ జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుందని, మల్లన్న జాతర కోసం వేలాది మంది భక్తులు తరలి రావడం జరుగుతుందన్నారు. ఆలయాన్ని గొప్ప గా అభివృద్ధి చేశారని ఆయన మెచ్చుకున్నారు. ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిలువేరి రాంరెడ్డి, భూపాల్,ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరు చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. జాతర కు చుట్టు పక్కన గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి,మాజీ సర్పంచ్ చెరుకు విజయ రెడ్డి, పాగాల కొండల్ రెడ్డి, టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి తిరుపతి నాయకులు మైపాల్ రెడ్డి,సోలిపేట ప్రసాద్ రెడ్డి,విజయపాల్ రెడ్డి, పంది రాజు ,అనిల్,రాములు, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ప్రవీణ్,పోచయ్య, షఫీ,సాజిద్ తోపాటు, తదితరులు, పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు



**(అరుణ ప్రభ న్యూస్ )** : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1వ డివిజన్ లో బజరంగ్ దళ్ యూత్ మరియు 13వ డివిజన్ లో జెన్న రాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలల్లో విజేతలుగా ఎన్నుకొన్న మహిళలకు బహుమతులు అందించిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ . ఈయొక్క కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ స్థానిక కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్ , దానగళ్ల అనిత యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలు నిర్వవహించిన చిన్న ముదిరాజ్ మరియు జెన్న రాజు గారిని మేయర్ అభినందించారు.

# రెండవ రోజున అలరించిన రాష్ట్ర మోడ్రన్ కబడ్డీ ఆటలు

## వేం చెన్న కృష్ణ రెడ్డి. పురషోత్తం రెడ్డి. మెమోరియల్ రాష్ట్ర మోడ్రన్ కబడ్డీ పోటీలు



కేసముద్రం **(అరుణ ప్రభ న్యూస్ )** : మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో శనివారం తెలంగాణ రాష్ట్ర సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి రంగ రంగ వైభవంగా క్రీడలను ప్రారంభం చేసియగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులు, విభాగంలో కబడ్డీ పోటీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం రెండవ రోజు క్రీడాకారుల ఆటలు చూడడానికి వచ్చిన అభిమానులను కేరింతలు కుట్టించాయి. వివిధ జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారుల కబడ్డీ పోటీలను చూడడానికి అభిమానులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. క్రీడాకారులను నైపుణ్యమైన ఆటలు చూస్తూ గ్రామ ప్రజలు విచ్చేసిన అభిమానులు వారి చిన్ననాటి స్మృతులు నెమరు వేసుకున్నారు.

గుర్తుకొస్తున్నాయి గుర్తుకొస్తున్నాయి

ఆటలను తిలకించడానికి వచ్చిన ప్రతి ఒక్కరు వారి వయసును మరిచి నాడు వాళ్ళు ఆడుకున్న ఆటపాటలు తోడు స్నేహితులతో సంబరంగా క్రీడ ప్రాంతంలో మాట్లాడుకోవడం ఆ ప్రాంతమంతా సంబరంగా మారింది. వచ్చిన పెద్దలు గ్రామ ప్రజలు ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని గంట సంజీవరెడ్డిని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసినందుకు, పాఠశాలలో ఆడుకున్న కబడ్డీ ఆటలను తిరిగి ఇక్కడ ఆడుతున్న కళాకారులు లో మమ్ములను మేము చూసుకున్నట్టు ఉందని వారిని ప్రేమ అభిమానులతో పొగిడారు. ఆటలు ఆడుతున్న తరుణంలో మంచు కురవడంతో ఫైనల్ కు సంబంధించిన గేమ్ విషయాలను రేపటికి వాయిదా వేసినారు. సాయంత్రం ఆటలు అయిపోయిన తర్వాత విద్య విద్యార్థిని విద్యార్థులు అందరూ సంక్రాంతి ఉత్సవాలను ప్లే గ్రౌండ్లో జరుపుకున్నారు.

# మంగళగిరిలో అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు



**(అరుణ ప్రభ న్యూస్ )** : విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్, సిజన్-3 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. నవులూరు అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో క్రికెట్ పోటీలను ఎంపీ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేశినేని శివనాథ్(చిన్ని) స్థానిక నాయకులతో కలిసి ఆదివారం ఉదయం ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకోని వారికి శుభాకాంక్షలు తెలిపారు. కాసేపు సరదాగా క్రికెట్ ఆడి వారిని ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ మంగళగిరి ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిని అయిన తర్వాత మొదటి లీగ్ ఇది. మంగళగిరిలో నారా లోకేష్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఈ ప్రీమియర్ లీగ్‌ను ఘనంగా నిర్వహిస్తున్నారు. మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా జనవరి 23వ తేదీన ఈ ప్రీమియర్ లీగ్ ముగిస్తుంది. ప్రీమియర్ లీగ్ కు వచ్చిన క్రీడాకారులను సత్కరించడం జరుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల టీమ్‌లు ఈ లీగ్ కు రావడం జరిగింది. విజేతలకు, రన్నర్ లకు 23వ తేదీన ప్రైజ్ మనీతో పాటు కప్ అందించడం జరుగుతుంది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ తరపున యువ క్రీడాకారులకు అవసరమైన గ్రౌండ్ లు, అకాడమీలు ప్రారంభించడం జరుగుతుంది. ఇప్పటికే విజయనగరం అకాడమీని జనవరి చివరలో ప్రారంభించడం జరుగుతుంది. అనంతపురంలో మహిళా అకాడమీని కూడా జనవరి చివరిలో ప్రారంభించడానికి కృషిచేస్తున్నాం. మంగళగిరిలోని స్టేడియంను అభివృద్ధి చేయడంతో పాటు అమరావతిలో కూడా నూతన స్టేడియం నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. త్వరలోనే అతి భారీ స్టేడియం నిర్మించ బోతున్నాం. ఈ ప్రాంతంలో రెండు స్టేడియాలు ఉండే విధంగా కృషిచేస్తున్నాం. విశాఖలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని రూ.50 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. మార్చి నాటికి పనులు పూర్తి చేసి ఐపీఎల్ మ్యాచ్ విశాఖలో జరిగే విధంగా కృషిచేస్తున్నాం. జీఎంఆర్ ఆధ్వర్యంలోని ఢిల్లీ డేర్ డెవిల్స్ రెండు మ్యాచ్ లు వైజాగ్ లో జరగబోతున్నాయి. యువ క్రీడాకారులు స్వీయ క్రమశిక్షణ అలవర్చుకోవాలి. సీఎం నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, పవన్ కల్యాణ్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలి. ఎంత ఎత్తుకు ఎదిగితే అంత ఒదిగి ఉండాలి. ఏదో ఒక మ్యాచ్ లో ఓడిపోయామని నిరుత్సాహ పడొద్దు. మంగళగిరిలో 2019 ఎన్నికల్లో ఓడిపోయిన నారా లోకేష్ మళ్లీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. ఎక్కడా అధైర్యపడొద్దు. క్రీడాకారులకు కావాల్సిన సౌకర్యాలను ఏసీఏ తరపున ఏర్పాటుచేస్తాం. అందరికీ ఆల్ ది బెస్ట్. తర్వాత టోర్నమెంట్ కు మంగళగిరి స్టేడియాన్ని పూర్తిగా సిద్ధం చేస్తాం. ఏపీని క్రీడాంధ్రప్రదేశ్ గా రూపుదిద్దుతాం. ఎంతోమంది క్రీడాకారులు రావాలి. రాబోయే కాలంలో ఐపీఎల్ కు ఏపీ నుంచి 25 మంది ఎంపికయ్యేలా కృషిచేస్తాం. ఇప్పటికే ఆరుగురు ఎంపికయ్యారు. ఆస్ట్రేలియాపై సెంచరీ చేసిన నితీష్ కుమార్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపీ మెడికల్ సర్వీసెస్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, రాష్ట్ర నాయి బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మున్నంగి శివశేషగిరి రావు, రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్లు కందుల నాగార్జున, పర్వత మధు సుధన్, జనసేన ఎంటీఎంసీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, పట్టణ ఉపాధ్యక్షులు గోవాడ దుర్గారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, తాడేపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగూర మహాలక్ష్మి, నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, గోసాల రాఘవ, కొత్త శ్రీనివాసరావు, రంగిశెట్టి పెద్దబ్బాయి, జోన్నాదుల బాలకృష్ణ, సంకా బాలాజీ గుప్తా, చావలి ఉల్లయ్య, తోట పవన్, దిండ్ల సంత్యానందం, దేవరపల్లి మహేష్(చంటి) మద్దిరాల రమేష్ బాబు, తురకా వీరశేఖర్, యలమంచిలి పద్మజ, కాటబత్తుని నిర్మల, చిట్టెం అవినాష్, తిరుమలశెట్టి కొండలరావు, తిరుమలశెట్టి మురళీ కృష్ణ, తోట సాంబయ్య, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఆంధ్ర ప్రదేశ్ న్యూస్

## సంక్రాంతి ఉత్సవాలు వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు:-మెట్రో కెమ్ అధినేత నందెపు



(జి ఎన్ రావు :కోనసీమ జిల్లా:అరుణ ప్రభ ) : సంక్రాంతి ఉత్సవాలను అమలాపురంలో కెనాల్ రోడ్ ఉన్న తన స్వగృహం వద్ద వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని మెట్రో కెమ్ సంస్థల అధినేత నందెపు వెంకటేశ్వరరావు (బాలాజీ )అన్నారు. ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభంభించే విధంగా అమలాపురంలో తన స్వగృహం వద్ద గత ఎనిమిది సంవత్సరాలుగా సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహిస్తున్నామని, అలాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈ సంక్రాంతి ఉత్సవాలలో భోగి పండుగ రోజు నుంచి మూడు రోజుల పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, దైవ సంకీర్తనలు, పలువురు స్వామీజీలు వచ్చి భక్తులకు తమ భక్తి సందేశం ఇస్తారని అన్నారు. ముగ్గుల పోటీలు, గంగిరెద్దుల ఆటలు లాంటి పలు సంప్రదాయ పోటీలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సంబరాలకు పలువురు రాజకీయ నాయకులు, పలువురు ఉన్నతాధికారులు, అధికారులు, ఆధ్యాత్మికవేత్తలు విచ్చేయనున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ సంక్రాంతి సంబరాలలో పాల్గొనవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గంధం పల్లం రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, అల్లాడ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక




గూడూరు (అరుణ ప్రభ న్యూస్ ) : గూడూరు పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు పట్టణ కార్యదర్శి సురేష్, , ఎస్డబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గౌరవ అధ్యక్షులుగా సురేష్, అధ్యక్షులుగా రమణయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, కార్యదర్శి అశోక్, సహాయ కార్యదర్శి రాము, కోశాధికారి సిద్దేశ్వర్లు, కమిటీ సభ్యులు కరుణాకర్, చందు, శ్రీనివాసులు ,చంగల్ రావు ,తదితరులు ఎన్నికైనారు. అనంతరం నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## తాళమ్మ కి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



గూడూరు (అరుణ ప్రభ న్యూస్ ) : గూడూరు పట్టణం పంబలేరు వాగు సమీపంలో వెలసియున్న గూడూరు గ్రామ దేవత శ్రీ తాళమ్మ అమ్మవారి దేవస్థానంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు . సంక్రాంతి పండుగలో భాగంగా శ్రీ తాళమ్మ అమ్మవారి గ్రామోత్సవం భోగి పండుగ ముందు రోజు సాయంత్రం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అమ్మవారి బ్రహ్మోత్సవం నిర్వహించనున్న సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆలయాన్ని సందర్శించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ అమ్మవారి గ్రామోత్సవం ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆయన సూచించారు . శ్రీ తాళమ్మ అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా జరిగే విధంగా పట్టణ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు .

## పొణకా దంపతులను కలిసిన ఎం.ఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు



గూడూరు (అరుణ ప్రభ న్యూస్ ) : గూడూరు పట్టణంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పొణక శివకుమార్ రెడ్డి, దేవసేనమ్మ దంపతులను ఆదివారం వారి స్వగృహం నందు మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మగ్దూమ్ మొహిద్దిన్, ట్రస్ట్ సభ్యులు షేక్ కాలేషా , సయ్యద్ అల్తాఫ్ లు మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మగ్దూమ్ మాట్లాడుతూ పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి అనేక సేవా కార్యక్రమాలను చేశారని అంతేకాకుండా కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరిని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటూ అందరి మన్ననలు పొందారని అంతటి మంచి మనసున్న దంపతులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో మగ్దూమ్ కాలేషా అల్తాఫ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ఘన స్వాగతం పలికిన కోలా ఆనంద్

కోలా ఆనంద్ ను ఆప్యాయతగా పలకరించిన ఏపీ సీఎం శ్రీ నారా చంద్రబాబునాయుడు



(అరుణ ప్రభ న్యూస్ ) : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారిని తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో కలంకారీ పట్టు వస్త్రంతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అదే విధంగా ముఖ్యమంత్రి గారు కోలా ఆనంద్ ను ఆప్యాయతగా పలకరించారు. అనంతరం ముఖ్యమంత్రి గారిని శ్రీకాళహస్తీశ్వరా స్వామివారి దేవస్థాన శేషవస్త్రం కప్పి, తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది. తదుపరి శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నేతలు, కార్యకర్తలు పుష్పగుచ్చాలుతో ముఖ్యమంత్రి గారిని సత్కరించారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు సంక్రాంతి పండుగ సందర్భంగా తన సొంత ఊరు నారావారిపల్లెలో వేడుకలు జరుపుకొనుటలో భాగంగా ఈ రోజు సాయంత్రం 4.00 గంటలకు ప్రత్యేక విమానంలో తిరుపతి విమానాశ్రమానికి చేరుకున్నారు. ఈ స్వాగత కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కుప్ప ప్రసాద్, పట్టణ అధ్యక్షులు రాఘవనాయుడు కుప్పం హరీష్ రెడ్డి, సజ్జల హరీష్ రాయల్, గిరిధర్ సాయి, సూర బిందు కుమార్, సిద్ధూ శ్రీనివాస్, గురజాల హరీష్, వెంగళత్తూరు నాని తదితరులు పాల్గొన్నారు.

## విడిది మండపాలు పూర్తి చేసినందుకు ధన్యవాదాలు అంజూరు తారక శ్రీనివాసులు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు



(అరుణ ప్రభ న్యూస్ ) : తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో గిరిప్రదక్షిణ సందర్భంగా స్వామి అమ్మవార్ల విడిది కోసం గత ప్రభుత్వంలో బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఉన్నప్పుడు ధర్మకర్తల మండలి తీర్మానం తో 9 విడిది మండపాలకు ఒక్కొక్క మండపానికి 16 లక్షల 50 వేల తో ఆమోదం తెలపడం జరిగింది టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి వర్క్ ఆర్డర్లు ఇవ్వడం వర్క్ పారభించడం జరిగింది. మూడు విడిది మండపాలు పూర్తిచేసి మిగతా మండపాలను పిల్లర్స్ స్థాయికి తీసుకుని రావడం జరిగింది. తర్వాత ఎన్నికలు రావడం ఎన్నికల ప్రక్రియ అయిపోవడం ఎన్నికల జరిగిన తర్వాత కూడా ప్రభుత్వం మారిన తర్వాత నాలుగు నెలల కాలం విడిది మండపాలు పనులు పునః ప్రారంభం కాకపోవడంతో అక్టోబర్ 10 వ తారీఖున ప్రతి విడిది మండపాన్ని వెళ్లి పరిశీలించి అక్కడినుంచి అధికారులకు అందరికీ కూడా దేవస్థానం ఈవో గారికి ఇంజనీరింగ్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసుకుంటే 90 రోజులు లోపు ఈ రోజు అన్ని విడిది మండపాలు పూర్తి చేసినందుకు దేవస్థానం ఈవో గారికి ఇంజనీరింగ్ శాఖ ఈఈ గారికి డిఈకి, ఏఈ మరియు వర్క్ ఇన్స్పెక్టర్ లకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ. ఇంజనీర్ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తిచేసిన కాంట్రాక్టర్లకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి గారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.సంక్రాంతి పర్వదినాన 15వ తేదీ గిరిప్రదక్షిణలో స్వామి అమ్మ వాళ్లని విడిది మండపాలలో పూజలు జరిపించినందుకు సహకరించినందుకు ప్రతి ఒక్కరు కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ తెలియజేశారు. అదేవిధంగా ప్రతి విడిది మంటపం దగ్గర త్రాగునీటి సౌకర్యం కోసం గత గత పాలకమండలి సమావేశంలో ప్రతి మంట పాలు దగ్గర చేతి బోరును వేసే విధంగా తీర్మానం చేయడం జరిగింది. దానికి సంబంధించిన ఎస్టిమేషన్ టెక్నికల్ శాంక్షన్ జరిగింది అని తెలియజేశారు. వాటిని పరిగణంలోకి తీసుకోవాల్సిందిగా తెలియజేస్తున్నాను అదేవిధంగా ప్రతి విడిది మండపాలు వద్ద సోలార్ లైట్లు ఏర్పాటు చేయాల్సిందిగా దేవస్థానం అధికారులకి కోరుకుంటున్నాను.

## మంత్రి లోకేష్ కు ఘన స్వాగతం పలికిన డాలర్స్ దివాకర్ రెడ్డి-రేణిగుంట ఎయిర్పోర్ట్



(అరుణ ప్రభ న్యూస్ ) : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి డాలర్స్ గ్రూప్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. సంక్రాంతి ఫెస్టివల్ సందర్భంగా నారా వారి పల్లె స్వస్థలానికి విచ్చేస్తున్న నేపథ్యంలో ఆదివారం రేణిగుంట ఎయిర్ పోర్ట్ లో మంత్రికి డాక్టర్ దివాకర్ రెడ్డి ఆత్మీయ ఆలింగణంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డితో మంత్రి లోకేష్ రాజకీయ, స్థానిక సమస్యలు, పార్టీకి సంబంధించిన పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. స్థానిక సమస్యలతో పాటు పార్టీ సభ్యత్వం కార్యకర్తల క్షేమ సమాచారాలపై లోకేష్ కు ఆయన వివరించారు . కార్యకర్తలకు అండగా ఉండాలని, యువతకు భరోసానిస్తూ ముందుకు సాగుతున్న దివాకర్ రెడ్డి అభినందనీయులని లోకేష్ కొనియాడారు

## సీఎం చంద్రబాబు కు ఆత్మీయ స్వాగతం పలికిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ గ్రూప్ అధినేత డా॥ఎం సి దివాకర్ రెడ్డి



(అరుణ ప్రభ న్యూస్ ) : సంక్రాంతి నేపథ్యంలో తిరుపతికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రేణిగుంట ఎయిర్పోర్టులో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్స్ గ్రూప్ అధినేత డాక్టర్ సి దివాకర్ రెడ్డి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి కి డాక్టర్ దివాకర్ రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు

## ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు





(స్వామి) గూడూరు (అరుణ ప్రభ న్యూస్) : చిల్లకూరు మండలంలోని చేడిమాల గ్రామంలో రాజినేని రామానాయుడు చారిటబుల్ ట్రస్టు అద్వర్యంలో పలు కా ం ్ య ( క ్ వ ా ల ు జ రి గా ం ు ు . వి వే కా న ం ద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో యువత,స్దానికులతో పాటు ట్రస్టు ప్రతినిధులు పాల్గొని రక్తదానం చేశారు. అలాగే సంక్రాంతి పండుగ సందర్భంగా పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు వ్యవస్దాపకులు రాజినేని శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ..ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. వివేకానందుడి జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. పేదలకు చేయూత అందించడమే తమ ట్రస్టు ముఖ్య ఉద్దేశ్యమని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సహ వ్యవస్దాపకులు శిరీష,ట్రస్టు ప్రతినిధులు పిచ్చయ్య నాయుడు,రామయ్య నాయుడు,శ్యాం ప్రసాద్ నాయుడు,వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



తిరుపతి(అరుణ ప్రభ న్యూస్ ) : సంక్రాంతి పండుగ తిరుపతి నియోజకవర్గ ప్రజల్లో కొత్త వెలుగులు నింపాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పేద, ధనిక తేడా లేకుండా ప్రతి హిందువు జరుపుకునే పెద్ద పండుగ సంక్రాంతి అని ఆయన చెప్పారు. దేవతలకు ఎంతో ప్రీతిపాత్రమైన ఉత్తరాయణ పుణ్యకాలం ప్రజలకు మేలు చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు. సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని ఆయన కోరారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

– బిజెపి అర్బన్ మండలాధ్యక్షుడికి సూచించిన దయాకర్ రెడ్డి



(స్వామి) గూడూరు (అరుణ ప్రభ న్యూస్) : గూడూరు అర్బన్ మండలపరిధిలో బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షులు, నాయకుల ను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్ రెడ్డి నూతనంగా ఎన్నికైన అర్బన్ మండల పార్టీ అధ్యక్షుడు కె.దయాకర్ కు సూచించారు..పార్టీ సంస్థా గత ఎన్నికల్లో భాగంగా ఆదివారం గూడూరు అర్బన్ మండల పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన కే.దయాకర్ ,మాజీ మండలాధ్యక్షుడు బాలకృష్ణ నాయుడు,పట్టణ ఓబీ సీ ప్రధాన కార్యదర్శి శివ తో కలిసి నాయుడుపేటలోని రాష్ట్ర ప్రధాకార్యదర్శి ఎస్.దయాకర్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బోగి,సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## తిరుపతి జిల్లా పర్యటనకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు





(అరుణ ప్రభ న్యూస్ ) : స్టేట్ బ్యూరో చీఫ్ : రేణిగుంట, జనవరి 12: తిరుపతి జిల్లా పర్యటన కు ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి సాదర స్వాగతం లభించింది. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు, డీఐజీ షిమోషిబాజ్పాయ్,చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల్ల ప్రసాద్ రావు,జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఇంచార్జి జిల్లా ఎస్పీ మణికంఠ ఛందోలు, రాష్ట్ర నాయీబ్రాహ్మణ చైర్మన్ సాదాశివం, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, చంద్రగిరి, శ్రీకాళహస్తి, సత్యవేడు, తిరుపతి, నగరి,గంగాధర్ నెల్లూరు, ఎమ్మెల్యేలు పులివర్తి వెంకట ముని ప్రసాద్(నాని) బొజ్జల సుధీర్ రెడ్డి, కోనేటి ఆదిమూలం, అరణి శ్రీనివాసులు, భాను ప్రకాష్, డాక్టర్ వి.యం థామస్,సులూరుపేట ఆర్డీఓ కిరణ్మయి, కోలా ఆనంద, బాలసుబ్రహ్మణ్యం, హరి ప్రసాద్, నరసింహా యాదవ్,సి ఆర్ రాజన్, తెలుగుదేశం, బిజెపి,జనసేన పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పట్టణ అబివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ ఉన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేణిగుంట విమానాశ్రయం నుండి తిరుపతి కి రోడ్డు మార్గాన బయలుదేరారు.

## తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడి). ఇన్‌ఛార్జ్ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపిఎస్.,



తిరుపతి జిల్లా..(అరుణ ప్రభ న్యూస్ ) : చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపిఎస్.,గారు ఈరోజు మధ్యాహ్నం తిరుపతి తిరుమల దేవస్థానం పరిపాలన భవనం నందు ఇన్ఛార్జి చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి శ్రీ ద్వారకా తిరుమల రావు, ఐపిఎస్., గారు చిత్తూరు జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపిఎస్., గారిని ఇన్‌ఛార్జ్ టిటిడి చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ గా నియమించారు.

## మార్కెట్లో విచ్చలవిడి యాంటీబయోటిక్స్ వినియోగం తగ్గించాలి:బీ జే పీ మెడికల్ సెల్ కన్వీనర్ కాళ్ళ కూరి



(జి ఎన్ రావు :కోనసీమ :(అరుణ ప్రభ న్యూస్ ) : ఆధునిక ప్రపంచంలో ప్రతి రోగానికి ప్రతి వ్యక్తి విచ్చలవిడిగా యాంటీబయోటిక్స్ ని వినియోగిస్తున్నారు. దీనిని ప్రభుత్వం వెంటనే అరికట్టకపోతే భావితరాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటారు. వైద్య ఆరోగ్యశాఖ దీనిపై దృష్టి పెట్టి క్వాలిఫై డాక్టర్ మాత్రమే యాంటీబయోటిక్స్ వినియోగించి లాగా చర్యలు తీసుకుని పటిష్టమైన పద్ధతులు అవలంబించాలి. ప్రస్తుతం ప్రతి మెడికల్ షాపుల్లో సింగిల్ యాంటీబయటిక్, డబల్ యాంటీబయటిక్ మందులను ప్రజలు అడిగిమరీ వేసేసుకుంటున్నారు. దీని దుష్ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. దీనిని వెంటనే అరికట్టి సక్రమమార్గంలో యాంటీబయాటిక్స్ వినియోగించేలా చర్యలు తీసుకోవాలని బిజెపి మెడికల్ సెల్ కన్వీనర్ కాళ్ళకూరి గోపికృష్ణ కోరుతున్నారు.

## సన్నపు రెడ్డి ని రాష్ట్ర అధ్యక్షులు గా నియమించాలి..

**బీజేపీ మైనారిటీ మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ తాజుద్దీన్ డిమాండ్..**



(స్వామి) గూడూరు (అరుణ ప్రభ న్యూస్) : భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గా సన్నపురెడ్డి సురేష్ రెడ్డి ని నియమించాలని బీజేపీ మాజీ మైనారిటీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ తాజుద్దీన్ ఒక ప్రకటనలో బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా గారికి పార్టీ పెద్దలకు డిమాండ్ చేసారు బీజేపీ లో సుదీర్ఘ కాలం నుండి నిస్వార్ధ సేవ ను అందిస్తూ అధిష్టానం ఏం ఆదేశించినా వాటిని శిరసా వహిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా వుంటూ నాలాంటి ఎందరో సామాన్య కార్యకర్తలకు మార్గ దర్శకులుగా వుండే మా నాయకుడు మంచి వారు ఆర్టీసీ రీజనల్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న సురేష్ రెడ్డి ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గా నియమిస్తే పార్టీ బలోపేతం అవుతుందని సామాన్య కార్యకర్తలకు ధైర్యం రెట్టింపు అవుతుందని ముఖ్యంగా మా మైనారిటీ లు అధిక సంఖ్యలో పార్టీ లోకి వస్తారని బీజేపీ హయాంలోనే ఒక ముస్లిం అయినటువంటి మిసైల్ మ్యాన్ డాక్టర్. ఏ. పి. జె. అబ్దుల్ కలాం ను రాష్ట్రపతి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసారు, పార్టీ పెద్దలు సురేష్ రెడ్డి ని రాష్ట్ర అధ్యక్షులు గా నియమించాలని కోరారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ తాళమ్మ గ్రామోత్సవం

**-అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే సునీల్ కుమార్**

**-గ్రామోత్సవం లో అల్లర్లు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**

**- ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్**



(స్వామి) గూడూరు (అరుణ ప్రభ న్యూస్) : గూడూరు పట్టణ శివారులో వెలసియున్న గూడూరు గ్రామ దేవత శ్రీ తాళమ్మ అమ్మవారి గ్రామోత్సవం శ్రీ తాళమ్మ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు గౌడ్,కమిటీ,గౌడ పురప్రముఖుల ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ ఉత్సవంలో భాగంగా శ్రీ తాళమ్మ అమ్మవారి దేవస్థానంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు.ఆలయ కమిటీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఘనంగా సత్కరించి పూజా కార్యక్రమాలను జరిపించారు.సంక్రాంతి పండుగలో భాగంగా శ్రీ తాళమ్మ అమ్మవారి గ్రామోత్సవం భోగి పండుగ ముందు రోజు సాయంత్రం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం అమ్మవారి బ్రహ్మోత్సవం నిర్వహించనున్న సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆలయాన్ని సందర్శించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ అమ్మవారి గ్రామోత్సవం ప్రశాంత వాతావరణంలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆయన సూచించారు.శ్రీ తాళమ్మ అమ్మవారి గ్రామోత్సవం వైభవంగా జరిగే విధంగా పట్టణ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## తిరుపతి జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ఎస్పీ సుబ్బారాయుడు కృషి అభినందనీయం

**ఎస్పీ ఎల్. సుబ్బరాయుడును బదలీ చేయడం చాలా బాధాకరం...**

**పార్టీలకు అతీతంగా జిల్లా వ్యాప్తంగా నిరసనలు**









తిరుపతి జిల్లా..(అరుణ ప్రభ న్యూస్ ) : స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి : ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిరుపతి తిరుమల దేవస్థానం శ్రీవారి పాదాల చెంతగల తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఐపిఎస్ గారు భాధ్యతలు చేపట్టన అనతికాలంలోనే తిరుపతి జిల్లా ప్రజల ఆదరణ పొందిన ఐపిఎస్ అధికారిగా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు గుర్తింపు తెచ్చుకొన్నారు. ఇటు భక్తులు అటు జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించే అవకాశం కల్పించిన ఘనత గొప్పదనం మన ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఐపిఎస్ అధికారికి దక్కింది. ప్రజలు ఏ సమస్య వచ్చినా నేరుగా ఎస్పీ సుబ్బారాయుడు కు చెప్పుకొంటే తీరుతాయని నమ్మకం కల్పించి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారికి సింహ స్వప్నంలా నిలిచారు. అనేక అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి యువతను చెడుమార్గాలకు లోనుకాకుండా చర్యలు తీసుకొన్నారు. పార్టీలకు అతీతంగా నాయకులు ప్రజల ఆదరణ పొందిన ఐపిఎస్ అధికారి సుబ్బారాయుడును బదలీ చేయడం పై జిల్లా వ్యాప్తంగా అన్ని పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు నిరసనలు వెల్లువెత్తాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లా ప్రజల కోసం సుబ్బారాయుడు ను తిరుపతి జిల్లా ఎస్పీ గా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు ఐపిఎస్ వారు మన తిరుపతికి ఎస్పీగా రావడం తర్వాత తిరుపతిలో పరిణామాలు గతంలోకి ఇప్పటికి పోల్చుకుంటే చాలావరకు సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారి గుండెల్లో నిద్రపోయారు,.. అదేవిధంగా యూత్ స్టూడెంట్స్ గంజాయి బారిన పడకుండా అనేకమైన అవేర్నెస్ ప్రోగ్రామ్స్ కండక్ట్ చేసి గంజాయి మాఫియాను పూర్తిగా సమూలంగా అరికట్టగలిగారు, అంతేకాకుండా ల్యాండ్ మాఫియా ను కూడా అరికట్టగలిగారు... ఒక్క మాటలో చెప్పాలంటే తిరుపతి జిల్లాకి సుబ్బరాయుడు గారి లాంటి ఎస్పి రావడం తిరుపతి ప్రజలు చేసుకున్న పూర్వజన్మ సుకృతం... బాధాకర విషయం ఏమిటంటే వైకుంఠ ఏకాదశికి అనుకొని ఘటన జరగడం బాధాకరమే దానికి ఎస్పీ గారిని బాధ్యులు చేయడం ఎంతవరకు సబబు... అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు... ఈ తప్పిదం మానవ తప్పిదం దీనికి బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది కనుక... ఈ ఘటనకు సంబంధించి ఎస్పీ గారిని బదిలీ చేయడం ఎంతవరకు సబబు ఒక్కసారి ఆలోచించండి.... అయ్యా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఒక్కసారి ఆలోచించండి.... తిరుపతి ప్రజల కోరిక మేరకు తిరిగి ఎస్పి సుబ్బరాయుడు గారిని యధావిధిగా తిరుపతి జిల్లాకు తిరిగి ఎస్పీ బాధ్యతలు అప్పగిస్తారని తిరుపతి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు..... చివరిగా ఒక మాట సుబ్బరాయుడు లాంటి ఎస్పీ గారు... తిరుపతికి వచ్చాక తిరుపతి ప్రజలు గుండెల మీద చేయి వేసుకొని హ్యాపీగా నిద్రపోతున్నారు...అయ్యా సీఎం గారు... ఒక్కసారి ఆలోచించండి... రాజకీయాలు పక్కన పెట్టి తిరిగి మాకు సుబ్బరాయుడు గారిని ఎస్పీ గా బాధ్యతలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తిరుపతి జిల్లా ప్రజలు కోరుతున్నారు. ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు గారికి మనమందరం పూర్తి సపోర్ట్ చేద్దాంలితప్పకుండా ఈ మెసేజ్ ను సీఎం గారికి చేరేవరకు ఫార్వర్డ్ చేయండిలిలి

## యువత చెడు వ్యసనాలను వీడి సన్మార్గంలో నడవాలి - డాక్టర్ సురేంద్రబాబు



చౌడేపల్లి జనవరి 12 (అరుణ ప్రభ న్యూస్ ) : నేటి తరం యువత చెడు వ్యసనాలకు వీడి సన్మార్గంలో నడవాలని నరేన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ చిన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ సురేంద్రబాబు అన్నారు ఆదివారం యువజన దినోత్సవం సందర్భంగా ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం నరేన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద స్వామి జయంతిని ఘనంగా నిర్వహిస్తు సమాజ సేవ కోసం తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు ఇందులో భాగంగా మండలంలోని పాఠశాలలకు విద్య ఉపయోగకర వస్తువులు అందిస్తున్నట్లు వివరించారు ముఖ్యంగా యువతి యువకులు చెడు అలవాట్లకు బానిసలై వారి కుటుంబ సభ్యులను మనోవేదనకు గురి చేస్తూ వారి విలువైన జీవితాలను కోల్పోతున్నారనిఇలాంటి సమయంలో యువత భవిష్యత్తుపై ఆశలు పెట్టుకొని కుటుంబాన్ని పోషించే దిశగా ఆలోచనలు చేయాలన్నారు అనంతరం నరేన్ ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు ఈ కార్యక్రమంలో నరేన్ ఫౌండేషన్ ప్రతినిధులు నరేష్ మనీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా దామోదర్ రాజు



చౌడేపల్లి జనవరి 12 (అరుణ ప్రభ న్యూస్ ) : వైకాపా చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడిగా చౌడేపల్లి జెడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు నియమితులయ్యారు ఈ మేరకు ఆయన తిరుపతిలోని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు తనపై ఉంచిన విశ్వాసాన్ని తాను నిరూపించుకుంటానని గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసి మరింత పటిష్టత చేకూరుస్తానని ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన జిల్లా వైకాపా ఉపాధ్యక్షుడు నడింపల్లి దామోదర్ రాజు అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కూరపర్తి అంజిబాబు వైకాపా నాయకులు కళ్యాణ్ భరత్ మండల ఉపాధ్యక్షుడు నరసింహ యాదవ్ మండలంలోని పలువురు వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయకొండపై తరగని భక్తుల రద్దీ



చౌడేపల్లి జనవరి 12 (అరుణ ప్రభ న్యూస్ ) : శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ పెరిగింది కొండ దినాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రధానార్చకులు వేద పండితులు అమ్మవారికి విశేష పూజలు అలంకరణ చేశారు ఉదయం నుంచి సాయంత్రం వరకు క్యూ లైన్ లన్నీ భక్తులతో కిట కిట లాడాయి రాష్ట్రము నుంచే కాకుండా తమిళనాడు కర్ణాటకలో నుంచి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో బోయకొండ భక్త సంద్రమైంది ఆలయానికి వచ్చిన భక్తులకు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం అధికార సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

## సంస్కృతి, సాంప్రదాయాలకు గౌరవించే ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**అన్ని తరాలకూ చెరగని జ్ఞాపకాలు మిగిల్చే పండుగ మన సంక్రాంతి**

**కులమతాలకు అతీతంగా జరుపుకొనే పండుగ సంక్రాంతి**

**ప్రజలందరికీ సంక్రాంతి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు**

**చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**




స్టేట్ బ్యూరో చీఫ్ అమరావతి (అరుణ ప్రభ న్యూస్ ) : మన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అని సంక్రాంతి పండుగ ప్రజలతో కలసి జరుపుకోవడం ఆనందం కలిగిస్తుందని భావించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర ప్రజలందరి తరఫున హృదయపూర్వక సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు. నారా మరియు నందమూరి కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరఫున మరియు చిత్తూరు జిల్లా ప్రజల తరుపున ప్రత్యేక సంక్రాంతి పండుగ శు బ ా క ా ం క ్ష ల ు తెలియజేస్తున్నట్లు చిత్తూరు ఎంఎల్ఏ గురజాల జగన్ మోహన్ తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి యువనేత రాష్ట్ర ప్రజల అభిమాన నాయకుడు పేదల పాలిట కొంగుబంగారమై వరాలనిచ్చే నిరంతర శ్రామికుడు నారా లోకేష్ గారికి మరియు రాష్ట్ర మంత్రులకు చిత్తూరు నియోజకవర్గం ప్రజలు తరఫున సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ అందరికి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్ర ప్రజలందరూ కలసి మెలసి సంతోసంగా సంక్రాంతి పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు మహిళలు యువత కార్మికులు కర్షకులు ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రజాసంఘాల నాయకులు విద్యార్ధినీ విద్యార్థులకు ప్రజలందరికీ సంక్రాంతి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ అందరికి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కృపా కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నట్లు ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రజా సేవకుడు విద్యా వేత్త ఆరోగ్య ప్రదాత, జిజెఎం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ తెలిపారు.







C O R P O R ATE OFFICE :- SNEHALA MEDIA PUBLICATIONS LLP.A R U N A P R A B H A DAILY N E W S PAPER.< Plot No. 135, 1st floor, Bhavani enclave Injapur to Saheb Nagar road, Hyderabad RR District, 501510. T G. Cell No. 9700127889, 7673917559.

Edited, Printed, Published & Owned By GURRAM PAPI REDDY,# H.No.4-57, Thorrur Village, Abdullapurmet Mandal, Turkayamal Municipality, Ranga reddy District.501511. Telangana. Printedat:GARUDA PRINT-ERS,# H.No.2-86/1, PlotNo.23-SP, SyNo.417, Sagar Highway, Rangannaguda Village, Abdullapurmet Mandal, Turkayamjal Municipality, Ranga reddy District.501510.Telangana.Published at: # H.No.4-57, Thorrur Village,Abdullapurmet Mandal, TurkayamalMunicipality, Ranga reddy District. 501511. Telangana...www.arunaprabha.com..email.arunaprabhadaily@gmail.com, RNI NO. TELTEL/2023/89778, Cell No. 9700127889